


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




శనివారం | 27 జూలై 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 238

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం బహుళ సప్తమి రా.1.01, రేవతి సా.5.26, వర్జ్యం ఉ.6.16 నుంచి 7.46 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.22 వరకు



## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

- మదుపర్ల సంపద రూ.7 లక్షల కోట్లు జంప్
- సెన్సెక్స్ 1292, నిఫ్టీ 428 పాయింట్లు చొప్పున లాభం

వివరాలు-5లో

## ఖర్జూరం సాగు అభివృద్ధి

- రాయలసీమ జిల్లాలకు అనుకూలం
- ఉపాధి హామీలో ఆర్థిక సాయం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

వివరాలు-3లో



## ఉగ్రవాదులను
# తరిమేద్దాం

ఆర్మీ అంటే 140 కోట్ల భారతీయుల విశ్వాసం : మోడీ



- కార్గిల్ 25వ విజయ్ దివస్
- పాకిస్తాన్ కుట్రలు తిప్పికొడతాం
- చరిత్ర నుంచి పాక్ గుణపాఠాలు నేర్చుకోలేదు
- పాకిస్తాన్‌కు మోడీ స్ట్రాంగ్ వార్నింగ్

గత చరిత్ర నుంచి పాకిస్థాన్ ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ దుయ్యబట్టారు. ఉగ్రవాదాన్ని అణచివేసి శత్రువులకు దీటైన బదులిస్తామని హెచ్చరించారు. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ. కార్గిల్ 25వ విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు.

## ఏపీ ఆర్థిక స్థితి
# అతలాకుతలం



- విభజన కంటే గత ఐదేళ్ల పాలనతో రాష్ట్రానికి తీవ్ర నష్టం
- రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి గత ప్రభుత్వమే కారణం
- అమరావతి అభివృద్ధిని నిలిపివేయడం వల్ల రాష్ట్రానికి భారీ నష్టం
- కేపిటల్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించడం వల్ల ఆదాయం తగ్గింది
- ఫండ్స్ డైవర్ట్ చేశారు, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారు
- జూన్ 2024 నాటికి రూ.9,74,556 కోట్ల అప్పులు.. ఇంకా పెరిగే అవకాశం
- రాష్ట్ర వ్యాప్తంగా 100 సెంటర్లలో ఆగస్టు 15న అన్నా క్యాంటీన్ల ప్రారంభం- అసెంబ్లీలో
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

*రాష్ట్ర విభజన కంటే గత ఐదు సంవత్సరాల్లో ఏపీకి అధిక నష్టం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2014న జరిగిన పరిణామాలపై ఒక అవగాహనకు వస్తే భవిష్యత్‌లో ఏం చేయాలనేది మనందరికి ఒక క్లారిటీ వస్తుందని ఈ సందర్భంగా తెలియ చేశారు. విభజన సమయంలో రాష్ట్రానికి వచ్చిన 46 శాతం ఆదాయంతో 58 శాతం జనాభాను పోషించాల్సి వచ్చిందని, గత ప్రభుత్వం కేపిటల్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించడం వల్ల ఆదాయం తగ్గిందని వివరించారు. ప్పుల భారం పెరిగి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందన్నారు.*

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ
# నిరవధిక వాయిదా

- ఐదు రోజుల పాటు శాసనసభ సమావేశాలు
- మొత్తం 27 గంటల 28 నిముషాల పాటు సభ కార్యక్రమాలు




2లో

*ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.. 16వ శాసన సభ మొదటి సమావేశాలను నిరవధికంగా వాయిదా వేశారు స్పీకర్ అయ్యన్న పాత్రుడు.. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. మొత్తం 27 గంటల 28 నిముషాల పాటు సభ కార్యక్రమాలు జరిగాయని వెల్లడించారు.*

## భారీ వర్షాలకు నష్టపోయిన
# రైతులను ఆదుకుంటాం

- ఇళ్లు నీట మునిగిన ప్రతి కుటుంబానికి రూ.3 వేల తక్షణ సాయం
- 1.06 లక్షల ఎకరాల్లో వరి పంట నీటి మునిగింది
- నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం
- శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన

వరదలకు దెబ్బతిన్న ప్రతి రైతునూ తమ ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు నష్టపోయిన ప్రజలను, రైతులను తమ ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. వరదబాధిత ప్రాంతాలకు వెళ్లి అక్కడ బాధితులను పరామర్శించి, నష్టం అంచనాలను పరిశీలించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనితలను ఆదేశించారు. ఆయా జిల్లాల మంత్రులు కూడా తమ ప్రాంతాల్లో జరిగిన నష్టం వివరాలను సేకరించి అందజేయాలని ముఖ్యమంత్రి సూచించారు.



2లో

## అంతా ఇంతే!




మనం ఇంకా ఆయన పాలన నుంచి బయటపడలేదేమో సార్

## చర్చకు సిద్ధమే : కమలా



6లో

- అప్పటి వరకు వద్దన్న ట్రంప్
- కమలాహారిస్‌కు ఒబామా దంపతుల మద్దతు
- మద్దతునిస్తున్నందుకు గర్వపడుతున్నామని ప్రకటన
- ఎన్నికల్లో మీ కోసం పనిచేస్తాం

## కోర్టుకు హాజరైన రాహుల్

- చెప్పులు కుట్టే వ్యక్తితో రాహుల్ ముచ్చట్లు
- సాధక బాధకాలు అడిగి తెలుసుకున్న రాహుల్
- సుల్తాన్‌పూర్‌లో రాహుల్ గాంధీ పర్యటన



6లో

## జగన్ రెడ్డి పాలనలో విద్యుత్ రంగం అస్తవ్యస్థం



వివరాలు-3లో

## మైనార్టీ విద్యార్థులకు
## టెట్‌లో ఉచిత శిక్షణ



వివరాలు-3లో

## చదువుల తల్లికి
# మంత్రి లోకేష్ సాయం

లోకేషన్నా కష్టాల్లో ఉన్నానని అంటే చాలు... క్షణం ఆలోచించ కుండా ఆపన్న హస్తం అందించే పెద్దమనసు యువ నేత నారా లోకేష్‌ను కోట్లాది మంది ప్రజలకు ఆత్మ బంధువుగా మార్చింది.

వివరాలు-2లో



## జగన్ పాలనలో రూ.850 కోట్ల యాడ్స్ స్కామ్



- అసెంబ్లీలో లెక్కలు బయటపెట్టిన కూటమి నేతలు
- యాడ్స్ స్కాంపై హౌస్ కమిటీ వేయాలని తెలుగుదేశం ఎమ్మెల్యేలు డిమాండ్

వివరాలు-3లో





## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నిరవధిక వాయిదా

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.. 16వ శాసన సభ మొదటి సమావేశాలను నిరవధికంగా వాయిదా వేశారు స్పీకర్ అయ్యన్న పాత్రుడు.. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. మొత్తం 27 గంటల 28 నిముషాల పాటు సభ కార్యక్రమాలు జరిగాయని వెల్లడించారు.. శాసన సభలో సభ్యులు 36 ప్రశ్నలు ప్రభుత్వానికి సంధించారని.. అందులో స్వల్ప వ్యవధి ప్రశ్న ఒకటిగా పేర్కొన్నారు.. ఇక, శాసనసభలో సభాధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడు ప్రకటనలు చేసినట్టు స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.. ప్రవేశపెట్టిన బిల్లులు 2 కాగా.. ఆమోదం పొందిన బిల్లులు కూడా 2గా వివరణ ఇచ్చారు.. మొత్తం శాసన సభలో 68 మంది సభ్యులు ప్రసంగించారని వెల్లడించారు.. 344 నిబంధన కింద ఒక చర్చ కూడా సాగిందన్నారు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు. కాగా, ఈనెల 22 నుంచి ప్రారంభమైన సమావేశాలు స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన ఐదు రోజుల పాటు కొనసాగాయి. తొలిరోజు గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కాగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు సమావేశాల్లో పాల్గొన్నారు.. ఇక, సభ ప్రారంభమైన రోజు మాజీ సీఎం వైఎస్ జగన్‌తో పాటు , వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల కండువాలు ధరించి సమావేశాలు హాజరుకాగా.. రాష్ట్రంలో ప్రభుత్వం అరాచక పాలనను కొనసాగిస్తుందని ఆరోపిస్తూ కేవలం 15 నిమిషాల వ్యవధిలోనూ అసెంబ్లీ సమావేశాలను వాకౌట్ చేసి వెళ్లిపోయిన విషయం విదితమే. గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమైన ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఐదు రోజుల పాటు కొనసాగాయి.. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసగించారు. రెండో రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చించారు.

# ఏపీ ఆర్థిక స్థితి అతలాకుతలం

● విభజన కంటే గత ఐదేళ్ల పాలనతో రాష్టానికి తీవ్ర నష్టం ● రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి గత ప్రభుత్వమే కారణం ● అమరావతి అభివృద్ధిని నిలిపివేయడం వల్ల రాష్టానికి భారీ నష్టం ● కేపిటల్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించడం వల్ల ఆదాయం తగ్గింది ● ఫండ్స్ డైవర్ట్ చేశారు, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారు ● జూన్ 2024 నాటికి రూ.9,74,556 కోట్ల అప్పులు.. ఇంకా పెరిగే అవకాశం ● రాష్ట్ర వ్యాప్తంగా 100 సెంటర్లలో ఆగస్టు 15న అన్నా క్యాంటీన్ల ప్రారంభం-అసెంబ్లీలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర విభజన కంటే గత ఐదు సంవత్సరాల్లో ఏపీకి అధిక నష్టం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2014న జరిగిన పరిణామాలపై ఒక అవగాహనకు వస్తే భవిష్యత్ లో ఏం చేయాలనేది మనందరికి ఒక క్లారిటీ వస్తుందని ఈ సందర్భంగా తెలియ చేశారు. విభజన సమయంలో రాష్ట్రానికి వచ్చిన 46 శాతం ఆదాయంతో 58 శాతం జనాభాను పోషించాల్సి వచ్చిందని, గత ప్రభుత్వం కేపిటల్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించడం వల్ల ఆదాయం తగ్గిందని వివరించారు. ప్పుల భారం పెరిగి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందన్నారు. అమరావతి అభివృఎద్ధిని నిలిపివేయడం వల్ల రాష్ట్రానికి భారీ నష్టం వాటిల్లుతుందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఆలస్యం కావడం, అనవసర ఖర్చులు పెరగడంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకుంటోందని చెప్పారు. రైతులకు అప్పుల భారం పెరిగింది.. వ్యవసాయ రంగం క్షీణించింది. 2014లో వ్యవసాయం పరంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణను కంపేర్ చేస్తే 33 శాతంతో ముందుంటే తెలంగాణ 19 శాతానికి వచ్చింది. ఇండస్ట్రీలో ఆంధ్రప్రదేశ్ 23 శాతం, తెలంగాణ 19 శాతంగా ఉందన్నారు. సర్వీస్ సెక్టార్లో చూస్తే ఆంధ్రప్రదేశ్ 44 శాతం, తెలంగాణ 61 శాతంగా ఉంది. 17 శాతం డిఫరెన్స్ ఒక్క సర్వీస్ సెక్టార్ లో వచ్చింది. దానికి కారణం హైదరాబాద్. దీని వల్ల ఒక స్ట్రక్చర్ లోనే ఈ రాష్ట్రానికి కొన్ని ఇన్ హరెంట్ సమస్యలు వచ్చాయి. అలాంటి సమస్యలతో విభజన జరిగింది. రాజధాని కట్టుకునే అవకాశం.. పోలవరం నేషనల్ ప్రాజెక్టుగా పెట్టారు.. పోలవరాన్ని పూర్తి చేస్తే ప్రతి ఎకరానికి నీళ్లు ఇచ్చుకోవచ్చు. రాష్ట్రానికి సుదీర్ఘమైన తీరప్రాంతం ఉంది.

**2014-19లో జలవనరులపై శ్రద్ధ.. సత్ఫలితాలు :**
ఎప్పుడూ పెట్టనంత ఇరిగేషన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కోసం ఖర్చు చేశాం. 64 వేల కోట్ల రూపాయలు 5 సంవత్సరాలలో పెట్టడం చరిత్రలో ఎప్పుడూ పెట్టని విధంగా పెట్టుబడులు పెట్టాం. దాని ఫలితాలు వచ్చాయి.

**పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ :** పోలవరం పూర్తయ్యే వరకు ఇమ్మీడియట్ బెనిఫిట్ రావడానికి పట్టిసీమ అని ఒక లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి నీళ్లు తీసుకొచ్చాం. రూ. 1667 కోట్లు పెడితే ఈరోజు దాని వల్ల వచ్చిన ఆదాయం చూస్తే దగ్గర దగ్గర 7, 8, 10 సంవత్సరాలలో చూస్తే రూ.44,000 కోట్ల ఆదాయం వచ్చే పరిస్థితి వచ్చింది.

**ఎయిర్ పోర్ట్స అభివృఎద్ధి :** విజయవాడ, రాజమండ్ర, తిరుపతి, కడప ఇవన్నీ ఎయిర్ పోర్ట్స అభివృఎద్ధి చేశాం. భోగాపురం న్యూ ఎయిర్ పోర్టు కన్సీవ్ చేశాం. ఎప్పుడో ఇది ఆపరేషన్ అయి ఉండాల్సింది. కావాలని మళ్లీ క్యాన్సిల్ చేయడం, ల్యాండ్ తగ్గించడం దాని వల్ల అది పూర్తి కావాలంటే మరో రెండు సంవత్సరాలు పడుతుంది. ఓర్వకల్లు కర్నూలులో ఎయిర్ పోర్ట్ కూడా తీసుకువచ్చాం. అదైతే ఒక సంవత్సరంలో ప్రారంభించాం. ఒక సంవత్సరంలో పూర్తి చేశాం.

**రోడ్ల అభివృఎద్ధి :** 4,386 కిలో మీటర్లు రోడ్ నెట్ వర్క్ డెవలప్ చేశాం.

**పోర్టుల అభివృఎద్ధి :** అప్పుడున్న పోర్టులు కాకుండా మచిలీపట్నం, భావనపాడు, రామాయపట్నం కొత్త పోర్టులను ప్రారంభిస్తే, అవి కూడా పీపీపీ మోడల్ లో వెళితే మళ్లీ వాటి పాలసీ మార్చి దాన్ని ఈపీసీ మోడల్ తీసుకువచ్చి తనకు కావలసిన వాళ్లకు అప్పజెప్పే పరిస్థితికి వచ్చి అవి కూడా బాగా డిలే అయ్యే పరిస్థితికి వచ్చాయి. కాకినాడ స్పెషల్ ఎకనమిక్ జోన్ క్రింద ఎక్కడా దేశంలో లేని విధంగా ఒక 8 వేల ఎకరాలు అక్కడ మనం అక్వైర్ చేస్తే అవి కూడా దౌర్జన్యాలు జరిగి అవి కూడా వ్యక్తులే మార్చుకునే పరిస్థితికి వచ్చారు.

**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ :** ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో 5 ఏళ్లలో ఒక్క సంవత్సరం మనం రెండో పరిస్థితికి వచ్చాం. 4 సార్లు మనం నంబర్ వన్ ప్లేస్ లో ఉన్నాం.స్కిల్ ట్రైనింగ్ 8 లక్షల మందికి ఇవ్వగలిగాం.

ఇండస్ట్రియల్ కారిడార్స్ : వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ), చెన్నై బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (సీబీఐసీ) ఈ రెండు ఇండస్ట్రియల్ కారిడార్స్ ని డెవలప్ చేశాం. 14,213 ఎకరాలు ఇండస్ట్రియల్ ల్యాండ్ ని 1945 యూనిట్లకి అలాట్ చేసే పరిస్థితికి వచ్చాం.

పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్ : కియా మోటార్స్, హీరో మోటార్స్, ఏషియన్ పెయింట్స్, ఇసూజు మోటార్స్, అపోలో టైర్స్, ఫాక్స్ కాన్, సెల్ కాన్ ఇలాంటి అనేక కంపెనీలు ఆరోజు పెట్టుబడులంటే దానికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ తయారయ్యే పరిస్థితి వచ్చింది. పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి.

విద్యుత్ రంగంలో సంక్షోభాలు - సవాళ్లు - మిగులు విద్యుత్ కు బాటలు 2014-15లో 22.5 మిలియన్ యూనిట్ల కరెంట్ కొరత ఉంటే 5,6 నెలల్లోనే కరెంట్ కొరత అధిగమించి 2019 కి మిగులు కరెంట్ కూడా ఇచ్చాం. ఇంకో పక్క పర్ కేపిటా కన్జప్షన్ ఆఫ్ కరెంట్ చూస్తే 1003 యూనిట్ల నుంచి 1234 యూనిట్లకు పెంచాం. పెద్ద ఎత్తున ఇన్వెస్ట్ మెంట్లతో ముందుకు పోయాం. 16 లక్షల కోట్ల ఎంవోయూలు చేశాం. 5 లక్షల పైన కంపెనీలన్నీ వర్క్ లు స్టార్ట్ చేశాయి. స్టార్టెడ్ ప్రొడక్షన్ కూడా 1 కోటి 1 లక్ష 10 వేలు చేసి 7 లక్షల 72వేల ఉద్యోగాలు కూడా ఇచ్చే పరిస్థితికి వచ్చాం.

**ఏనాడూ సంక్షేమం మరవలేదు :** ఎప్పుడు కూడా సంక్షేమాన్ని విస్మరించలేదు. రూ.200 పెన్షన్ ను రూ.1000 కి పెంచి, రూ.1000 నుండి రూ.2000కు పెంచి అంటే 200ను 2000 అంటే 10 సార్లు పెంచిన ప్రభుత్వం, సంక్షేమం కోసం పనిచేసిన ప్రభుత్వం ఈరోజు మళ్లీ రూ.3000 ఉంటే ఒకేసారి రూ.4000 చేశాం. మొట్టమొదటి నెలలో చెప్పిన మాట ప్రకారం 7వేల రూపాయలు పేదవాళ్లకి ఇచ్చాం.

**ఇతర అంశాలు :**
ఫామ్ లోన్ వెయివర్.. రూ.15,279 కోట్లు కష్టాల్లో ఉన్నా ఇచ్చాం. 43 శాతం పిట్ మెంట్ ఇచ్చి ఉద్యోగుల పక్షాన నిలబడ్డాం 20 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇచ్చాం.

**తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ లు తీసుకువచ్చాం.**
డ్వాక్రా సంఘాల (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ) ఆదాయం రూ. 36,000 ఉంటే రూ.84,670 లు తలసరి ఆదాయం ఇచ్చే పరిస్థితి తీసుకువచ్చాం. బడి పిలుస్తోంది, పేదరికంపై గెలువు, ఆరోగ్యం పరిశుభ్రత, నీరు- చెట్టు, పొలం పిలుస్తోంది.. ఇలాంటి అనేక కార్యక్రమాలు తీసుకువచ్చాం. సంక్షేమ కార్యక్రమాలకి ఎన్ని ఇబ్బందులున్నా 34 శాతం బడ్జెట్ లో సంక్షేమానికి ఖర్చు పెట్టాం. అదే ఎకో సిస్టమ్ కంటిన్యూ అయి ఉంటే మనకు ఇన్ని ఇబ్బందులు వచ్చి ఉండేవి కావు. 32 లక్షల ఆయకట్టు స్థిరీకరణ - కొత్త ఆయకట్టుకు నాంది రూ.48,000 కోట్లు ఇరిగేషన్ కు బడ్జెట్ లో ఖర్చు పెట్టాం. రూ. 20,000 కోట్లు నీరు -చెట్టు, నరేగాలో ఖర్చు పెట్టాం. 32 లక్షల 30వేల ఎకరాలు ఆయకట్టు స్థిరీకరించాం. 45 వేల 288 ట్యాంకులను అభివృఎద్ధి చేశాం. 11 లక్షల 30వేల ఎకరాల కొత్త ఆయకట్టును తీసుకువచ్చాం. పట్టిసీమ ద్వారా గోదావరి నుండి కృఎష్ణమ్మకు నీళ్లు తీసుకొచ్చాం. మొట్టమొదట 2 నదుల అనుసంధానం ఈ రాష్ట్రంలో జరిగింది. కానీ ఐదేళ్లు ఆగిపోయింది. పట్టిసీమను కూడా ఆపరేట్ చేయలేదు. పట్టిసీమ ఆపరేట్ చేస్తే నాకెక్కడ మంచి పేరు వస్తుందో, నేనెక్కడ గుర్తొస్తానో అని దాన్ని కూడా ఆపేసిన దుర్మార్గమైన ప్రభుత్వం ఐదేళ్లులో చూశాం. కడాన నీళ్లు కూడా ఇవ్వలేకుండా చేశారు. వులిచింతలలో ఉండే నీళ్లు అయిపోతే నీళ్లు లేని పరిస్థితిని కృఎష్ణా డెల్టాకు తీసుకువచ్చారు. గోదావరి ఉన్నంత వరకు, కృఎష్ణా నది ఉన్నంత వరకు .. రెండు నదుల సాక్షిగా చెబుతున్నాను ఈ ప్రాంతానికి నీటి ఎద్దడి రాకూడదు కానీ అలాంటి నీటి ఎద్దడిని క్రియేట్ చేసిన మహానాయకుడు గడిచిన ముఖ్యమంత్రి..అదే ఆయన చూపించినటువంటి పరిపాలన

**ఆంధ్రుల జీవనాడి పోలవరం:**
పోలవరానికి 15,364 కోట్లు ఖర్చు పెట్టాం. అందులో రూ.11,762 కోట్లు 2014-19లో ఖర్చు పెట్టాం. అదే తెలుగు దేశం ప్రభుత్వం కానీ ఆరోజు అధికారంలో ఉండి ఉంటే 2021కి ఆ ప్రాజెక్టు పూర్తి అయిపోయి ఉండేది. 2027కి వస్తుందా , 2028కి వస్తుందా ? అని ఈరోజు ఇంకో మూడేళ్లు అంటున్నాం.

నిన్ననే అత్యవసరమైన పరిస్థితిలో పోలవరం దయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అమెరికా, కెనడా, వేరే దేశాల్లో ఉండే ఎక్స్ పర్ట్స ను పిలిపించి ఒక ఎక్స్పర్ట్ కమిటీ వేశారు. ఒపీనియన్ తీసుకున్నారు. వారు చాలా స్పష్టంగా చెప్పారు .. మళ్లీ పోలవరానికి ఏ మాత్రం ఇబ్బంది లేకుండా ఉండాలంటే ప్యార్ లల్ గా మళ్లీ న్యూ దయాఫ్రమ్ వాల్ కట్టాలని..

ఒరిజినల్ గా దయాఫ్రమ్ వాల్ కట్టింది రూ.446 కోట్లు. అదే రిపేర్లు మూడు దిక్కున జరిగాయని ఒక రిపోర్ట్ వచ్చింది. ఆ మూడు రిపోర్ట్స చేస్తే రూ.447 కోట్లు అవుతుంది. అయితే అది గ్యారంటీ లేదు .. అందుకనే వాళ్లు రెకమండ్ చేసింది గోదావరి ఒకేసారి 55 లక్షల క్యూసెక్స్ ఆఫ్ వాటర్ వచ్చే అవకాశం ఉంది. పెద్దగా వస్తే పీక్ పీరియడ్ లో దీనికి డిజైన్ చేసింది 55 లక్షల క్యూసెక్స్ ఆఫ్ వాటర్.. మనమందరం మాట్లాడుకుంటున్నాం త్రీ గేజెస్.. చైనాలో.. ప్రపంచంలోనే పెద్ద ప్రాజెక్టు అని. . దాని కంటే ఎక్కువ వాటర్ వచ్చే పెద్ద ప్రాజెక్టు గోదావరి.. అలాంటి గోదావరిలో కానీ ప్రమాదం వస్తే మళ్లీ చాలా ఇబ్బందులు వస్తాయనే ఉద్దేశంతోనే ఏ మాత్రం రిస్క్ తీసుకోవద్దనే ఉద్దేశంతో రూ. 990 కోట్లతో న్యూ దయాఫ్రమ్ వాల్ కన్ స్ట్రక్ట్ చేసే పరిస్థితికి వచ్చాం. అదే నిన్న రెకమండ్ చేశాం కేబినెట్ లో.

ఒక దుర్మార్గమైన పాలనను చెప్తే.. కూర్చుంటే ఇవన్నీ విని ఉంటే బాగుండేది కానీ వినే ఓపిక లేదు ఉండే ఆ 10 మందికి కూడా.

ఒక దుర్మార్గమైన పాలన వల్ల రూ.466 కోట్లతో అయిపోయిన ప్రాజెక్టును ఈరోజు 990 కోట్లు ఖర్చు పెట్టే పరిస్థితికి వచ్చింది. కాలయాపన చేయడం వల్ల 2021కి అయ్యే ప్రాజెక్టును 2027,2028కి పోస్ట్ పోన్ అయ్యే పరిస్థితి వచ్చింది.

పోలవరం పూర్తి అయి ఉంటే రూ.45,000 కోట్లు ఆదాయం వచ్చేది. డ్యామేజీలు, అదనపు ఖర్చు రూపేణా రరూ. 4,900 కోట్లు అవుతుంది. హైడల్ పవర్ వచ్చి ఉంటే రూ.3000 కోట్లు ఆదాయం వచ్చేది. ఒక్క పోలవరంపై వచ్చిన నష్టం రూ.55,000 కోట్లు.

**ఇతర ప్రాజెక్టులు:**
వురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ 2,15,000 ఎకరాలు
బొడ్డేపల్లి రాజగోపాల రావు వంశధార 2,10,520 ఎకరాలు
హంద్రీనీవా సుజల స్రవంతి 1,93,000 ఎకరాలు
సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి 1,64,000 ఎకరాలు
శ్రీ కృఎష్ణదేవరాయ గాలేరు నగరి సుజల స్రవంతి 65,000 ఎకరాలు
కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ 60,000 ఎకరాలు ..
ఇవన్నీ కూడా కొత్త ఆయకట్టు క్రియేట్ చేసింది ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం.

**న్యూఎపిక్ సెంటర్ ఆఫ్ గ్రోత్ -అమరావతి:**
అమరావతి రాజధాని వరల్డ్ బెస్ట్ సిటీగా తయారయ్యేది.

ఈరోజు దేశంలో ఒక ఆస్పిరేషన్ ఉంది కొత్త నగరాలు రావాలని.. ఇప్పుడు వచ్చిన నగరాలన్నీ చాలా పూర్వం వచ్చినవి. రోజు హైదరాబాద్ లో హైదరాబాద్, సికింద్రాబాద్ అని రెండు నగరాలు ఉంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యత ఇవ్వాలని నేను సైబరాబాద్ నగరాన్ని యాడ్ చేశాను. ఆ పేరు నేనే పెట్టాను. బిల్ క్వింటన్ వచ్చారు ఆరోజు ఇనాగరేషన్ చేసే పరిస్థితికి వచ్చాం.

ఆరోజు కానీ అమరావతి ఇదే స్పీడ్ లో జరిగి ఉంటే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీగా తయారయ్యేది. అమరావతి ఫస్ట్ లెటర్ ఏ, లాస్ట్ లెటర్ ఐ..

అక్కడ హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ..ఇక్కడ అమరావతి దేవతల రాజధాని.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా తయారై ఉండేది.. దాన్ని దుర్మార్గులు దెబ్బతీసే పరిస్థితికి వచ్చారు. రాజధాని విషయంలో స్ఫూర్తి కూడా ఇంపార్టెంట్. 34,400 ఎకరాలు, 29,966 మంది రైతులు ఒక్క డిస్ప్యూట్ లేకుండా పూర్తిగా వాలంటీర్ గా, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ల్యాండ్ ఇచ్చే పరిస్థితికి వచ్చారు.

రూ.41,171 కోట్లకు టెండర్లు పిలిచాం. రూ. 4,318 కోట్ల పనులు అయ్యాయి. రూ. 1268 కోట్లు ఇంకా పెండింగ్ బిల్స్ ఉన్నాయి.

అమరావతి పూర్తి అయి ప్రపంచం చర్చించుకునే విధంగా ఉండేది..

ఒకప్పుడు నేను ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా అక్కడి వారి చెప్పేవాడిని మీరు హైదరాబాద్ రమ్మని.. వాళ్లు అడిగేవాళ్లు హైదరాబాద్ అంటే మీది పాకిస్థాన్ హైదరాబాదా ? లేక ఇండియా హైదరాబాదా అని.. నేను గర్వంగా చెప్పేవాడిని ఇండియా హైదరాబాద్ అని..

ఇప్పుడు ప్రపంచంలో హైదరాబాద్ గురించి చెప్పక్కర్లేదు.. పాకిస్థాన్ హైదరాబాద్ ఎక్కడో ఉంది.. ఇండియా హైదరాబాద్ ను ప్రపంచ పటంలో పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కూడా మీకు తెలియజేస్తున్నాను.

అమరావతి కూడా ప్రపంచంలో ఒక మేలైన నగరంగా ఉండేది. 50వేల నుండి లక్ష మంది అక్కడ నివాసం ఉన్నారు. ఇది మనం మరింతగా ముందుకు తీసుకువెళ్లేవాళ్లం. 7 లక్షల ఉద్యోగాలు వచ్చేవి.. ఈరోజు ఇది డెవలప్ అయి ఉంటే కనీస సంపద రూ.2 లక్షల నుండి 3, 4 లక్షల కోట్ల రూపాయల ఆస్తి ప్రభుత్వానికి వచ్చేది.. ఇది కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. మళ్లీ అమరావతికి పూర్వ వైభవం వస్తుంది.. ప్రపంచం మొత్తం చర్చించే రోజు తప్పకుండా తీసుకువస్తాం

**ఎకనమిక్ గ్రోత్ లో టాప్ ప్లేస్ లో ఆంధ్రప్రదేశ్:**
5 సంవత్సరాలలో ఎకనమిక్ గ్రోత్ 13.5 శాతం..టాప్ -3లో మనది ఒకటి. దాదావుగా నెంబర్ 1 గా చేయగలిగాం.

మాన్యుఫ్యాక్చరింగ్ 10 శాతం.. ఆల్ ఇండియా లో చూస్తే 8.4 శాతం.

ప్రైమరీ సెక్టార్ అంటే వ్యవసాయం అనుబంధం 16 శాతం .. అందులో కూడా ఆక్వా కల్చర్ 29.6 శాతం గ్రోత్ వచ్చింది. 7 లక్షల 72 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. స్టేట్ ఓన్ రెవెన్యూ గ్రోత్ అంటే మన ఆదాయం 13.2 శాతం పెరిగింది. దేశంలో సెకండ్ ఫాస్టెస్ట్ అమాంగ్ మేజర్ స్టేట్స్ అన్నింటిలో మనది రెండో రాష్ట్రంగా ముందుకు పోయాం.

పర్ కేపిటా ఇన్ కమ్ గ్రోత్ .. ప్రతి ఒక్కరికి తలసరి ఆదాయం పెరిగినప్పుడే మనం చేసే పనుల యొక్క ఫలితాలు తెలుస్తాయి. ఆరోజు మనం 13.2 శాతంకు పెంచాం. ఆలిండియా లెవల్లో 9.7 శాతం .. అంటే ఆలిండియా కన్నా 3.5 పర్సెంట్ తలసరి ఆదాయం పెంచిన రాష్ట్రం మన రాష్ట్రం.

ఆరోజు తెలంగాణ కంటే కూడా ఆల్ పెరా మీటర్స్ లో మనం ముందుకు పోతున్నాం. తెలంగాణలో బెస్ట్ ఎకో సిస్టం ఉంది. ఆటో ఫైరట్ లో ఉంది. వాళ్లు ఎవరూ డిస్టర్బ్ చేయలేదు. మనం దాంతో సమానంగా పోవాలని ఉద్దేశంతో వెళ్లాం. స్ట్రాంగ్ ఫౌండేషన్ వేశాం.

అక్కడినుండి గత చరిత్ర 2019 ప్రారంభమైంది. ఫిగర్స్ అన్నీ చూస్తే చాలా అధ్వాన్నమైన పరిస్థితికి వచ్చాం.

డిక్లైన్ ఇన్ గ్రోత్ ఆఫ్ అగ్రికల్చర్ మరియు సర్వీస్ సెక్టార్.. వ్యవసాయం లో 2014-19లో 16 శాతం సీఏజీఆర్ పెరిగితే ఇక్కడకు (2019-24) వచ్చేసరికి 10.3 శాతం. అంటే 5.7 శాతం వ్యవసాయం గ్రోత్ ఐదేళ్లలో తగ్గిపోయింది. అంటే రైతులకు ఎంత ఆదాయం తగ్గింది, రైతులకు ఏ విధంగా అప్పులు పెరిగాయి దీన్ని బట్టే మనకు అర్థమవుతుంది.


అదే సమయంలో సర్వీస్ సెక్టార్ 11.9 శాతం పెరిగితే 2019-24లో 9.9 శాతం అంటే 2.2 శాతం తగ్గింది.. ఓవరాల్ గా గ్రోత్ రేట్ చూస్తే 13.5 శాతం ఆరోజు పెరిగితే 10.5 శాతం కు వచ్చాం. అంటే 3 శాతం తగ్గాం.

## చదువుల తల్లికి మంత్రి లోకేష్ సాయం



అమరావతి: లోకేషన్నా కష్టాల్లో ఉన్నానని అంటే చాలు... క్షణం ఆలోచించ కుండా ఆపన్న హస్తం అందించే పెద్దమనసు యువ నేత నారా లోకేష్‌ను కోట్లాది మంది ప్రజలకు ఆత్మ బంధువుగా మార్చింది. అధికార పరిధిలో ఉన్నా, లేకపోయినా తమవంతు సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు రాష్ట్ర విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్. ప్రజాదర్బార్ ద్వారా తమ వద్దకు వస్తున్న వారికి అవకాశమున్న మేర చేయూతనిస్తూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చినకాకానికి చెందిన గండికోట కార్తీక ఉజ్బెకిస్థాన్ లోని తాష్కెంట్ మెడికల్ అకాడమీలో మెడిసిన్ జనరల్ ప్రాక్టీషనర్ (ఫిజీషియన్) 4వ సంవత్సరం చదువుతోంది. గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనల కారణంగా కార్తీకకు విదేశీ విద్య ద్వారా ఎటువంటి సాయం అందలేదు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన తమబిడ్డ చదువుకు సాయం అందించాల్సిందిగా ఇటీవల కార్తీక తండ్రి శ్రీనివాసరావు ప్రజాదర్బార్లో వినతిపత్రం అందించారు. వెంటనే సంబంధిత విద్యార్థిని వివరాలు తెలుసుకోవాల్సిందిగా లోకేష్ వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఈ ఏడాది ఆగస్టు 14వతేదీ కల్లా కార్తీక 4వసంవత్సరం ఫీజు చెల్లించి కళాశాలకు వెళ్లాల్సిఉంది. విదేశీ విద్య పథకానికి ఇంకా కొత్తగైడ్ లైన్స్ తయారు కాకపోవడంతో ప్రభుత్వం ద్వారా ఆ విద్యార్థినికి నేరుగా సాయం అందించే అవకాశం లేదు. దీంతో మంత్రి లోకేష్ స్పందిస్తూ కార్తీక ట్యూషన్ ఫీజుకు అవసరమైన రూ.1.43 లక్షలను సొంత నిధులనుంచి సమకూర్చాల్సిందిగా వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన చెక్కును మంత్రి లోకేష్ శుక్రవారం సాయంత్రం ఉండవల్లి నివాసంలో కార్తీకకు అందజేశారు. తొలుత ట్యూషన్ పీజు చెల్లించి కళాశాలకు వెళ్లాలని, విదేశీవిద్య పథకానికి నూతన గైడ్ లైన్స్ రూపొందించాక ప్రభుత్వం ద్వారా సాయం అందించే అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. దీంతో మెడిసిన్ విద్యార్థిని కార్తీక ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నిబంధనలు అంగీకరించకపోయినా మనసుంటే మార్గం లేకపోదని నిరూపించారు మంత్రి నారా లోకేష్.

## మళ్లీ ఢిల్లీకి ఏపీ సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ .. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి కాసేపటి క్రితమే చేరుకున్నారు విమానాశ్రయం నుంచి నేరుగా సీఎం అధికారిక నివాసం 1 జనపథ్ కు వెళ్లనున్నారు. ఢిల్లీ: ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఢిల్లీ వేళ్లారు గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి చేరుకున్న ఆయన నేరుగా సీఎం అధికారిక నివాసం 1 జనపథ్ కు వెళ్లారు. శనివారం నాడు ఉదయం 9 గంటలకు నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొంటారు. ప్రధాని అధ్యక్షతన జరగనున్న నీతి అయోగ్ సమావేశంలో పాల్గొన్ననున్నారు. శనివారం నాడు నీతి ఆయోగ్ 9వ పాలకమండలి సమావేశం జరగనున్నది. ప్రధాని మోదీ అధ్యక్షన జరుగుతున్న సమావేశంలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొననున్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిష్కరించారు. 2047లో వికసిత్ భారత్ ఎజెండాగా నీతి ఆయోగ్ 9వ పాలకమండలి సమావేశం జరగనుంది. వికసిత్ భారత్ 2047 విజన్ డాక్యుమెంట్‌పై నీతి ఆయోగ్ పాలకమండలి చర్చించనుంది. వికసిత్ భారత్ 2047 కి రోడ్ మ్యాప్‌ను రూపొందించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామం, సహకారం, గ్రామీణ, పట్టణ జనాభా జీవన ప్రమాణాల పెంపు తదితర అంశాలపైనా పాలకమండలి సమావేశంలో చర్చించనున్నారు. సులభతర జీవనం, భవిష్యత్తు అభివృఎద్ధి, భారత్‌ను అభివృఎద్ధి చెందిన దేశంగా మార్చడం లాంటి అంశాలపైనా నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రులు సలహాలు, సూచనలు చేయనున్నారు.గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన మూడో జాతీయ ప్రధాన కార్యదర్శుల సమావేశం సిఫార్సులపైనా పాలకమండలి సమావేశంలో చర్చించనుంది.తాగునీరు, విద్యుత్, ఆరోగ్యం, పాఠశాల విద్య, భూమి, ఆస్థి అనే ఐదు అంశాలపైన కీలకమైన సిఫార్సులు చేసిన ప్రధాన కార్యదర్శుల సమావేశంలో చర్చించనున్నారు. సైబర్ సెక్యూరిటీ, ఆకాంక్షాత్మక జిల్లాలు, బ్లాక్‌ల కార్యక్రమం, రాష్ట్రాల పాత్ర , పరిపాలనలో కృఎత్రిమ మేథ లాంటి అంశాలపైనా మూడో జాతీయ ప్రధాన కార్యదర్శుల సదస్సులో కూడా చర్చించనున్నారు.మూడో జాతీయ ప్రధాన కార్యదర్శుల సమావేశం సిఫార్సులను నీతిఆయోగ్ 9వ పాలకమండలి సమావేశంలో ఆమోదించనున్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్..?



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో బిగ్ షాక్ తప్పదా? అంటే అవుననే ప్రచారం సాగుతోంది.. ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు.. వైసీపీకి గుడ్‌బై చెప్పి.. తెలుగుదేశం కండువా కప్పుకుంటుండగా.. శాసనమండలి లాబీలో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు వైసీపీ ఎమ్మెల్సీ, మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానమ్.. ఇప్పటికే ఆమె మంత్రి ఫరూఖ్ తో సమావేశమై.. పలు కీలక అంశాలపై చర్చించినట్టుగా తెలుస్తోంది.. మరోవైపు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహా వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చట్టసభలను బహిష్కరించినా.. రెగ్యులర్‌గా మండలి సమావేశాలకు హాజరవుతూనే ఉన్నారు జాకియా ఖానమ్.. ఇక, ఈ రోజు మంత్రి నారా లోకేష్ తో ఆమె కుటుంబసభ్యులతో కలిసి సమావేశం కావడం చర్చగా మారింది.. ఈ భేటీలో ఆమె.. పార్టీలో చేరడంపై క్లారిటీ వచ్చిందని.. త్వరలో తెలుగుదేశం పార్టీలో జాకియా ఖానమ్ చేరుతున్నారంటూ పార్టీ వర్గాల్లో విస్తృఎత చర్చ సాగుతోంది.

## దేవాదాయ శాఖ శాంతిపై విజిలెన్స్ విచారణ

విశాఖపట్నం: వివాదాస్పద దేవాదాయ శాఖ అధికారిణి కె. శాంతి వ్యవహారాలపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు అదేశించింది. ఇప్పటికే పలు ఆరోపణలతో సస్పెండ్ అయిన ఆమె వైసీపీ ప్రభుత్వ హాయాంలో పెద్ద ఎత్తున అన్యాయాలు, అక్రమాలు, అవినీతికి పాల్పడిందంటూ వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం విచారణకు అదేశిస్తూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నిర్ణయం తీసుకొన్నారు. తన భార్య శాంతి కన్న బిడ్డకు తండ్రి ఎవరో తేల్చేందుకు వైసీపీ రాజ్యసభ సభ్యుడు పి.విజయసాయి రెడ్డి, హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాది సుభాష్ రెడ్డిలకు డీఎన్ఏ పరీక్షలు చేయాలంటూ ఆమె భర్త ఆరోపణలు, ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే. రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అండతో శాంతి విశాఖ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్‌గా పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగంతో అక్రమాలు, అన్యాయాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

● ఇళ్లు నీట మునిగిన ప్రతి కుటుంబానికి రూ.3 వేల తక్షణ సాయం ● 1.06 లక్షల ఎకరాల్లో వరి పంట నీటి మునిగింది ● నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం ● శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వరదలకు దెబ్బతిన్న ప్రతి రైతునూ తమ ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు నష్టపోయిన ప్రజలను, రైతులను తమ ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. వరదబాధిత ప్రాంతాలకు వెళ్లి అక్కడ బాధితులను పరామర్శించి, నష్టం అంచనాలను పరిశీలించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనితలను ఆదేశించారు. ఆయా జిల్లాల మంత్రులు కూడా తమ ప్రాంతాల్లో జరిగిన నష్టం వివరాలను సేకరించి అందజేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వర్షాలు, వరదలపై శాసన సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, ఈ వరదల్లో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా మెట్ట ప్రాంతమైనప్పటికీ అక్కడ కూడా వరదల వల్ల కొంత నష్టం ఏర్పడింది. ప్రాథమిక అంచనాల మేరకు ఈ వరదల్లో 4,317 ఎకరాల్లో ఆకుమడులు పూర్తిగా దెబ్బతిన్నాయి. 1.06 లక్షల ఎకరాల్లో వరినాట్లు వేశారు. అదంతా కూడా వరద నీటి ముంపునకు గురైంది. 3,160 ఎకరాల్లో మొక్కజొన్న, 960 ఎకరాల్లో పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. ఈ నష్టం అంచనాలన్నీ కేవలం ప్రాథమిక అంచనాలే. క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు ఈ నష్టం ఇంకా పెరిగే సూచనలున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో 273 ఎకరాల్లో పంటలు ఇప్పుడు కూడా నీళ్లలోనే మునిగిపోయి ఉన్నాయి. ప్రకృఎతి విపత్తు వచ్చినప్పుడు ప్రజలను పూర్తిగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంటుంది. గతంలో హుదుద్, తిత్లీ తుపాన్లు వచ్చినప్పుడు కూడా ప్రజలకు సాయం చేశాం. ఇప్పుడు ఈ ఐదారు జిల్లాల్లో వచ్చిన విపత్తుల వల్ల నష్ట పోయిన వారందరికీ కూడా సాయం అందిస్తాం. వరద బాధితులందరికీ హామీ ఇస్తున్నా, ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్తున్నా. వరదల్లో ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ పప్పు, లీటరు పామాయిల్, కేజీ బంగాళ దుంపలు , కేజీ ఉల్లిపాయలు ఇస్తున్నాం. అవి ఒకవైపు ఇస్తూనే, గతంలో ఎన్నడూ ఇవ్వని విధంగా ఎక్కడైతే ఇళ్లలోకి వరద నీరు పూర్తిగా వచ్చి చేరిందో, ఎవరైతే వునరావాస కేంద్రాల్లో ఉంటున్నారో వాళ్లందరికీ ఒక్కో కుటుంబానికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తాం. నేనే స్వయంగా వెళ్లి వరద బాధితులను పరామర్శించాలని అనుకున్నా. కానీ నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీకి వెళ్లాల్సి ఉండటంతో కుదరడం లేదు. బాధితులను పరామర్శించడానికి తక్షణం వరదబాధిత ప్రాంతాలకు వెళ్లాలని మంత్రులు అనిత, అచ్చెన్నాయిడలను ఆదేశిస్తున్నాఅని చంద్రబాబు అన్నారు.

వారి వెంట ఆయా జిల్లా మంత్రులు కూడా పర్యటనల్లో పాల్గొనాలి. బాధితులను పరామర్శించాలి, అక్కడ జరిగిన నష్టం అంచనాలు మంత్రులకు అందజేయాలి. ఏఏ పంటలు ఎంతమేర నీట మునిగాయి, ఇన్పుట్ సబ్సిడీ ఎంత వరకు ఇవ్వొచ్చు, మళ్లీ రైతులు కోలుకోవాలంటే ఏం చేయాలి, ఏమివ్వాలనేది నాకు ఒకసారి వివరిస్తే ఆ ప్రకారం వాళ్లను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది.

ఇక్కడ వచ్చిన వరదలకంటే, ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల ఎక్కువ నీళ్లు రావడంతో గోదావరి జిల్లాల్లో ఎక్కువ ప్రాంతం ముంపునకు గురైంది. బాధితులను ఆదుకునే విషయంలో ఇప్పుడుండే నిబంధనావళి కంటే కూడా ఎక్కువ సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాం. ఇలాంటి సమయంలోనే ప్రభుత్వం సమర్థత ఏంటో, ప్రభుత్వం ఉదారత ఏంటనేది తెలుస్తుంది అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## రేపు బోనాల పండుగ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆషాడ మాసంలో భాగంగా బోనాల పండుగ ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయలకు రంగులు వేసి, రంగురంగుల వీధి దీపాలతో ముస్తాబు చేశారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని జేఎన్టీయు రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఆషాడ మాసంలో భాగంగా నిర్వహించే బోనాల పండగ ఉత్సవాల కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీశ్రీశ్రీ పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు రాంబాబు నాయుడు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు మహా నైవేద్యం, ఐదున్నర గంటలకు అభిషేకం, అర్చన, 6 గంటలకు బోనాల సమర్పణ, భక్తుల మొక్కులు దర్శనం, 10 గంటలకు అమ్మవారి శక్తి వేషాలు, ఘటాలు ,ఆటలు మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకున్న సమారాధన, మధ్యాహ్నం 3 గంటలకు ఉత్సవ విగ్ర పూజ ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఉంటాయి. ఆలయ కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ బి.సత్యరాయణ వాసు నాయుడు వి రాంబాబు, బుట్టో సీతారాం రెడ్డి, రాంబాబు నాయుడు సారాధ్యంలో బోనాల కార్యక్రమాలు నిర్వహించబడును.



## శ్వేతపత్రాల విడుదలపై
# జగన్ వివరణ రాష్ట్రం రివర్స్‌లో వెళ్తోంది

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఎన్నికల ఫలితాలు వచ్చి 52 రోజులు పూర్తయినా రాష్ట్రంలో ఎటువంటి ప్రగతి జరగలేదని, ఇక రకంగా చూస్తే రివర్స్ లో పాలన సాగుతుందని ఆయన చెప్పారు. శుక్రవారం తాడేపల్లిలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం 7 నెలల కోసం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేక పోయిందన్నారు. టీడీపీ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రాల్లో వాస్తవాలు లేవని వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజలు బయటకు రాకుండా, ప్రశ్నించకుండా, హత్యా రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. తనకు అనుకూల ఛానళ్లలో చర్చలు, వాటిలో నిశిత విమర్శలు చేయిస్తున్నారని ఆరోపించారు.

ఎన్నికల ముందు రాష్ట్ర అప్పు 14 లక్షల కోట్లు అని విపరీతంగా దుష్ప్రచారం చేశారని, అయితే గవర్నర్ ప్రసంగంలో 10 లక్షల కోట్లు అప్పుగా గవర్నర్ ప్రసంగంలో చెప్పించారన్నారు. కోవిడ్ సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం చాలా తగ్గిందని, అప్పుడు అవసరమైన అప్పు చేసుకోవడానికి వెసులుబాటు కల్పించినా, ప్రభుత్వం శక్తికి మించి అప్పు చేయలేదన్నారు. చంద్రబాబు విడుదల చేస్తుంది వైట్ పేపర్లు కాదని, అందులో వాస్తవాలు లేవన్నారు. మాపై నిందలు, విమర్శలు చేయడానికి వాటిని వాడుకుంటున్నారని చెప్పారు.

పెద్దిరెడ్డి కుటుంబాన్ని అప్రతిష్టపాల్జేయడం కోసం నానా నిందలు. విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల్లో ఆలోచన మొదలైందని, జగన్ కనుక ఉండి ఉంటే అమ్మ ఒడి అమలు అయి ఉండేదని. జూన్‌లో 43 లక్షల మంది తల్లులకు పథకంలో నిధులు జమ అయి ఉండేవనే భావనక వస్తున్నారని చెప్పారు. రైతులకు ఉచిత పంటల బీమా అమలు కావడం లేదు. సూపర్ సిక్స్ ఏమైంది? అందులో ప్రకటించిన పథకాలు ఏమయ్యాయని జగన్ ప్రశ్నించారు.



## జగన్ రెడ్డి పాలనలో
# విద్యుత్ రంగం అస్తవ్యస్థం

- నాడు చెత్తపై పన్ను వేస్తే... నేడు చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి ● చంద్రబాబు దూరదృష్టితోనే మిగులు
- విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ● జగన్ అనాలోచిత నిర్ణయాలు, పీపీఏల రద్దుతోనే విద్యుత్ లోటు
- 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంపు, సామాన్యులపై అధిక భారం
- శాసన మండలిలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సభ్యుల ప్రశ్నలకు సమాధానం

సూర్యప్రతినిధి, ఒంగోలు : నాడు జగన్మోహన్‌రెడ్డి చెత్తపై పన్ను వేస్తే, నేడు చెత్త నుండి ఉత్పిత్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. 2014లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. 2014-2019 మధ్య కాలంలో తీసుకున్న నిర్ణయాలతోనే ఏపీ మిగులు విద్యుత్ రాష్ట్రంగా అవతరించిందని గుర్తు చేశారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో విద్యుత్ రంగాన్నిఅస్తవ్యస్థంగా మార్చిందని పేర్కొన్నారు.

**అనాలోచిత నిర్ణయాలతో ప్రజలపై భారం...**

'2013-2014 సమయాల్లో తీవ్రమైన కరెంట్ కోతలు ఉండేవి. రాత్రిపూట విద్యుత్ వినియోగిస్తే జరిమానాలు విధించే వారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు, పాలసీలను రద్దు చేయడం వల్ల విద్యుత్ లోటు ఏర్పడింది. రోజు రోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతున్నా కానీ ప్రజావసరాలకు కావాల్సినంత విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలం అయ్యింది. ఫలితంగా వినియోగదారులపైన భారం పడింది. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచింది. ఈ నిర్ణయంతో నష్టపోయింది ఎక్కువగా పేద, మధ్య తరగతి కుటుంబాలే. 2014-19 లో 50 యూనిట్లు కాల్చే వారికి రూ.100 కరెంట్ బిల్లు వస్తే 2019-24 మధ్య కాలంలో రూ.199 పెరిగి 98 శాతం భారం వారి మీద పడింది. 100 యూనిట్లు వినియోగించే వారిపై 86 శాతం, 200 యూనిట్లు వినియోగించే వారిపై 78 శాతం భారం పడిందని" మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

**బాబు ముందు చూపుతూనే మిగులు విద్యుత్...**


2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు ముందు చూపుతో విటీపీఎస్, కృష్ణపట్నంలో 800 మెగావాట్ల ఉత్పత్తికి పవర్ ప్లాంట్లు పెట్టినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండలిలో తెలిపారు. వాటిని సరిగా వినియోగించుకోలేకపోవడం కారణంగా రూ. 4000 కోట్లు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ను సకాలంలో అందుబాటులోకి తీసుకుని వచ్చి ఉంటే అదనంగా 960 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వచ్చేదని అన్నారు. రివర్స్ టెండరింగ్ పేరుతో గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్లే 960 మెగావాట్ల విద్యుత్ ను ఏపీ ప్రజలు కోల్పోవాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.

**సమర్థునికి, అసమర్థునికి అదే తేడా...**

టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు రెన్యువబుల్ ఎనర్జీని ప్రోత్సహించారు. సోలార్, విండ్ ఎనర్జీల ద్వారా 6500 నుంచి 7500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకుని వచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న పీపీఏల రద్దు నిర్ణయం కారణంగా ఒక్క మెగావాట్ విద్యుత్ కూడా ఉత్పత్తి కాలేదు. జగన్ ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ విదేశీ సంస్థలు కేంద్రానికి పలుమార్లు లేఖలు రాశాయి. తక్కువ రేటుకు లభించే విద్యుత్ ను వదులుకుని, రెట్టింపు రేటుకు విద్యుత్ ను కొనుగోలు చేసింది జగన్ ప్రభుత్వం. ఒక అసమర్థుడు ఐదేళ్లు పరిపాలిస్తే విద్యుత్ వ్యవస్థ ఎంత అథోపాతాళానికి చేరుతుందో జగన్ మోహన్ రెడ్డి నిరూపిస్తే ఒక సమర్థవంతుడు ఐదేళ్లు పరిపాలిస్తే మిగులు విద్యుత్ రాష్ట్రంగా మలచవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరూపించారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వివరించారు.

# ఖర్జూరం సాగు అభివృద్ధి చేస్తాం

- రాయలసీమ జిల్లాలకు అనుకూలం
- ఉపాధి హామీలో ఆర్థిక సాయం - కింజరాపు అచ్చెన్నాయుడు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో ఖర్జూరం సాగు అభివృాఎద్ధి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృాఎద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరావు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం రాయలసీమకు చెందిన ఖర్జూరం సాగు రైతులు సచివాలయంలో మంత్రి గారికి తమ సమస్యలు తెలియచేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు గారు ఖర్జూరం సాగు ప్రోత్సహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాయలసీమ జిల్లాల్లో ఇప్పటికే 700 ఎకరాల మేర ఖర్జూరం పంట సాగు అవుతోందని, మొక్కల ఖర్చు భారం తగ్గించడంతో పాటు, రాయితీపై బిందు సేద్యం రైతులకు అమలు చేయాలని రైతులు మంత్రి గారిని కోరారు.

సానుకూలంగా స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు గారు ఉపాధి హామీ పథకంలో ఖర్జూరం సాగు ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని, త్వరలో బిందు సేద్యం రాయితీలో అందిస్తామని తెలిపారు. మొక్కల నాణ్యత పరిశీలన అంశంలో ఉద్యాన శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు.

## రూ. 21 లక్షల14 వేల
# విలువైన 151 సెల్ ఫోన్లు రికవరీ

- ఇప్పటివరకు 12 విడతల్లో రూ. 3 కోట్ల11లక్షల 83వేల 684 విలువైన 1606 సెల్ ఫోన్స్ స్వాధీనం జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ వెల్లడి



ఏలూరు, సూర్య బ్యూరో : ఏలూరు జిల్లా వ్యాప్తంగా 2024 ఫిబ్రవరి నుండి ఏప్రిల్ నెలల లో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి కొరకు ప్రత్యేకముగా టోల్ ఫ్రీ నెంబర్ 9550351100 ను ప్రజలకు అందుబాటులో ఉంచిన నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై సి.సి.యస్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళీకృాఎష్ణ ఆధ్వర్యంలో పోలీస్, సైబర్ క్రైమ్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా 12 వ ధపా లో భాగంగ ఇప్పటి వరకు 151 మొబైల్ ఫోన్ల రికవరీ చేశా రు. వాటి విలువ రూ.21 లక్షల,14 వేలు అని వివరిం చారు.ఏలూరు జిల్లా లో వివిధ ఫిర్యాదుదారుల మొబైల్ హ్యాండ్ సెట్లు దొంగిలించబడిన, మిస్సింగ్ మొబైల్ హ్యాండ్ సెట్లను ఐఎంఈఐ నంబర్ల ద్వారా స్వీకరించి, ప్రస్తుత వినియోగదారులను కనుగొని, వారి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్ జిల్లా, అంబేద్కర్ కోనసీమ, కృాఎష్ణా, విశాఖపట్నం, తూర్పుగోదావరి, విజయనగరం, విశాఖ, తెలంగాణ తదితర ప్రదేశాల నుండి స్వాధీనం చేసుకున్న 151 మొబైల్ ఫోన్ల విలువ సుమారు రూ.21లక్షల 14వేలు అని వివరించారు.

**ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల వివరాలు :** మొదటి ధపా నుండి 11 వ ధపా వరకు పోయిన సెల్ ఫోన్లు 1455 రికవరీ చేసినట్లు వాటి విలువ సుమారు రూ. 2,90,69,684 అని ఎస్ పి వెల్లడించారు.జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్: 9550351100 ను ప్రజలకు అందుబాటు లోనికి తెచ్చి నప్పటినుండి ఇప్పటి వరకు మొత్తం 3,358 పోయిన సెల్ ఫోన్ కంప్లయింట్ లుకు గాను 1606 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వాటి విలువ రూ. 3,11,83,684 రికవరీ శాతం 48.

**నివారణ చర్యలు :** సెల్ఫోన్ నేరస్థులు అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్ల ప్రతి రోజు నేరలు బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లు బ్యాంకులు, ఎటిఎం లు, రైతు బజార్లు రద్దీ ప్రదేశాలలో ప్రజల అప్రమత్తత లేకపోవడం వలన మొబైల్ హ్యాండ్సెట్లను దొంగిలించడం జరుగుతుందనిపేర్కొన్నారు. ప్రజలలో సెల్ ఫోను పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, సెల్ఫోన్లో గోప్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు బ్యాకప్ చేసుకోవాలని, యాప్లకు బలమైన పాస్వర్డ్ రక్షణ, ఫోన్ ప్రత్యేక ఐడి నంబర్ను జాగ్రత్త పెట్టడం, ఫైండ్ మై డివైస్ ఆప్షన్ పెట్టడం, మీ ఫోటోలు, వీడియోలను బ్యాకప్ చేయడం, వంటివి అలవాటు చేసుకోవాలన్నారు. ఐఎంయిఐ ఆధారిత సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు, ఐప్యాడ్, టాబ్లెట్లు మొదలైనవాటిని సరైన బిల్లు, డాక్యు మెంట్స్,ఐడి రుజువు మొదలైనవి లేకుండా అనుమతించకూడదని అన్ని మొబైల్ దుకాణాలు, మరమ్మతు దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేయబడ్డాయని ఎస్ పి శివ కిషోర్ తెలిపారు.

# మైనార్టీ విద్యార్థులకు టెట్‌లో ఉచిత శిక్షణ

- రాష్ట్ర వ్యాప్తంగా 19 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు ● జగన్ ప్రభుత్వంలో మైనార్టీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం
- వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాలు అధోగతి ● రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థులకు టెట్ పరీక్ష కోసం మైనార్టీ సంక్షేమ శాఖ, ఏపీ ప్రభుత్వ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ ఎం డి ఫరూక్ శుక్రవారం అమరావతి నుంచి ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలోని ముస్లిం, క్రిస్టియన్(బీసీ-సీ), సిక్కులు, బుద్ధులు,జైనులు తదితర మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ఏపీ- టెట్ 2024 కు ఈ అవకాశాన్ని కల్పిస్తూ ఉర్దూ, తెలుగు మీడియం లో శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు.ఈ శిక్షణ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సి ఈ డి ఎం ) మైనార్టీ సంక్షేమ శాఖ పర్యవేక్షణలో ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు ఉచిత శిక్షణ ఇవ్వడం కోసం రాష్ట్రవ్యాప్తంగా 19 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని జిల్లాల వారీగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉచిత శిక్షణ కోసం మైనారిటీ విద్యార్థులు రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ఆయా కేంద్రాల ద్వారా శిక్షణ పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీ విద్యార్థుల సంక్షేమాన్ని, విద్యా అవకాశాలలో జగన్ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించి మైనార్టీలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రగతి జగన్ ప్రభుత్వం లో పూర్తిగా కుంటుపడిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ ధోరణితో విసిగిన రాష్ట్ర ప్రజలు రాష్ట్ర అభివృాఎద్ధి కోసం కూటమి ప్రభుత్వానికి తిరుగులేని మెజార్టీతో పట్టం కట్టారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలును కార్యాచరణ బద్ధంగా ముందుకు తీసుకెళుతుందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

మైనారిటీ విద్యార్థులకు టెట్ లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు జిల్లాల వారీగా 19 కేంద్రాల వివరాలు సిఈడిఎం ప్రధాన కార్యాలయం(విజయవాడ),ఆర్ సిఈడిఎం ఏఎం కాలేజ్ (గుంటూరు),ఉస్మానియా కాలేజ్ (కర్నూల్),ఆర్ సిఈడిఎం ఆంధ్ర యూనివర్సిటీ పీజీ సెంటర్ (విశాఖపట్నం), ఆర్కే బ్రిలియంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ(గుంటూరు), జోయా కోచింగ్ సెంటర్(నంద్యాల), ఎఈడీఎం స్టడీ సెంటర్ (కదిరి), గవర్నమెంట్ యుహెచ్ స్కూల్(రాయదుర్గం), కుట్టి ఎడ్యుకేషనల్ సొసైటీ(అనంతవురం), ఎంయుహెచ్ స్కూల్ (మదనపల్లె), శ్రీ వెంకటేశ్వర కోచింగ్ సెంటర్ (తిరుపతి), శ్రీ విద్యా కోచింగ్ సెంటర్ (తిరుపతి), డజలింగ్ టాలెంట్ అకాడమీ,మున్సిపల్ ఉర్దూ హై స్కూల్ (పొద్దుటూరు), ఆజాద్ కోచింగ్ సెంటర్ (రాయచోటి),గవర్నమెంట్ హై స్కూల్ (కంభం), భావపురి విద్యాసంస్థలు (బాపట్ల),నోబుల్ కాలేజ్ (మచిలీపట్నం), వెంకట సాయి అకాడమీ (కడప) లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో విద్యార్థులు పోటీ పరీక్షలకు ఎటువంటి ఉచిత శిక్షణకు నోచుకోలేదని, కూటమి ప్రభుత్వం ఇకనుండి ప్రతి పేద విద్యార్థికి,ప్రతి పోటీ పరీక్షకు ఉచిత శిక్షణ కల్పించి కార్పొరేట్ కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందే విధంగా చేసి, ధనిక విద్యార్థులతో ధీటుగా పోటీపడి విజయం సాధించే విధంగా మైనారిటీ విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందిస్తామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

రాష్ట్రంలోని టెట్ కు హాజరయ్యే మైనారిటీ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రివర్యులు ఫరూక్ కోరారు.

# మద్యం కేసులో జగన్‌ను వదిలిపెట్టేది లేదు



ఏపీ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి: జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన రాష్ట్రంలోని మద్యం కుంభకోణంలోని ప్రతి కోణాన్నీ బయటపెడతామని గనులు, భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ గత ఐదేళ్ల పాలనలో మద్యం డిస్టిలరీల కేటాయింపు నుండి అమ్మకాల వరకు అనేక చోట్ల అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. మద్యం అమ్మకాల్లో జరిగిన అక్రమాలపై ఇప్పటికే శ్వేత పత్రం ద్వారా బయటపెట్టామన్నారు. మద్యం ప్రియుల బలహీనతను ఆసరాగా చేసుకుని కల్తీ మద్యాన్ని వారి నెత్తిన రుద్దారన్నారు. అప్పట వరకు అందుబాటులో ఉన్న బ్రాండ్లను తొలగించి పిచ్చి బ్రాండ్లుతెచ్చారు. వాటిని తాగి వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కిడ్నీ, లివర్ సమస్యలతో వేలాది మంది ఆస్పత్రుల్లో చేరారు. బీరు అమ్మకాలు తగ్గించి గంజాయి అమ్మకాలు పెంచారు. మరోవైపు బీర్ అమ్మకాలను సైతం దెబ్బతీశారన్నారు. యునైటెడ్ బేవరేజెస్, హరిక్లోస్ బేవరీస్, ఎస్ఆర్జె బేవరేజెస్ లాంటి సమస్థల్ని పూర్తిగా మూయించేశారు. బీర్ ధరల్ని పెంచి, అమ్మకాలను తగ్గించారు. అదే సమయంలో గంజాయిని రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చి యువత జీవితాలను ఛిద్రం చేశారు. ప్రతి కిల్లీ కొట్టులో కూడా గంజాయి సరఫరా చేసి యువత జీవితాలను నాశనం చేసి, వారి కుటుంబాలను రోడ్డున పడేసి, నేరాల పెరుగుదలకు కారణమయ్యారని వివరించారు.



# జగన్ పాలనలో రూ.850 కోట్ల యాడ్స్ స్కామ్

- అసెంబ్లీలో లెక్కలు బయటపెట్టిన కూటమి నేతలు
- యాడ్స్ స్కాంపై హౌస్ కమిటీ వేయాలని తెలుగుదేశం ఎమ్మెల్యేలు డిమాండ్

ఏపీ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి: స్పీకర్తో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్న సమాచార ప్రసార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అమరావతి ... వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రకటనల పేరుతో భారీగా నిధుల దుర్వినియోగం జరిగిందని అసెంబ్లీ వేదికగా కూటమి మంత్రులు ఆరోపణలు చేశారు. అసెంబ్లీ సమావేశాల ముగింపు రోజైన శుక్రవారం ఏపీ అసెంబ్లీలో పత్రికలకు యాడ్స్ ఇవ్వడంలో అవకతవకలు జరిగాయని, వాటిపై విచారణ జరపాలని టీడీపీ సభ్యులు డిమాండ్ చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, తెనాలి శ్రవణ్కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, బెందాళం అశోక్ మాట్లాడారు. 2019-24 మధ్య రూ.850 కోట్ల మేర పత్రికల్లో ప్రకటనలకు ఖర్చు చేశారని తెలిపారు. దీనిపై హౌస్ కమిటీ వేయాలని వారు డిమాండ్ చేశారు. డిజిటల్ మీడియా ద్వారా వందల కోట్లు దోచి పెట్టారని, మీడియాను అడ్డుపెట్టుకుని జగన్ అడ్డగోలుగా వ్యవహరించారని పలువురు మంత్రులు ఆరోపించారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారన్నారు. వారికి కావాల్సిన మీడియాకే నిబంధనలకు విరుద్ధంగా యాడ్స్ ఇచ్చి లబ్ది చేకూర్చారని ఆరోపించారు. ప్రతి 15 రోజులకు తమకు కావాల్సిన పత్రికలు, మీడియాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రకటనలు ఇచ్చి అనుచిత లబ్ది కలిగించారన్నారు. నాటి సీఎం జగన్ సతీమణి ఆధ్వర్యంలో నడిచిన సాక్షి పత్రికకు పెద్ద ఎత్తున ప్రకటనల డబ్బు చెల్లించారని ఆరోపించారు. ఈ సమావేశంలో కూటమి మంత్రులు అసెంబ్లీ వేదికగా గత వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఐదేళ్లలో సాక్షి పత్రికకు రూ.403 కోట్లు, . ఈనాడుకు 190 కోట్లు, ఆంధ్రజ్యోతికి కేవలం రూ.21 లక్షలు మాత్రమే ఇచ్చారని శ్రావణ్ కుమార్ అన్నారు. మిగతా పత్రికలన్నింటికీ రూ.488 కోట్ల మేర ప్రకటనలు ఇచ్చారని అని మంత్రి పార్థసారథి తెలిపారు. ఇది పెద్ద కుంభకోణం..వెంటనే విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దీనిపై వివరణ ఇచ్చారు. సభ్యుల డిమాండ్ మేరకు హౌస్ కమిటీ వేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ అంశంపై స్పీకర్తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 2019-24 మధ్య ప్రకటనల్లో పక్షపాత ధోరణి వాస్తవమేనని.. దీనిపై విచారణ జరిపిస్తామని వెల్లడించారు.

# పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయండి

ఏపీ బ్యూరో, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృాఎద్ధి శాఖ నూతన కమీషనర్ కృాఎష్ణ తేజని కలిసి పంచాయతీ రాజ్ సమస్యలను వివరించిన రాష్ట్ర ఉపాధి హామీ మాజీ కౌన్సిల్ సభ్యులు ముప్పా లక్ష్మి సుభాషిణి, వీరంకి వెంకట గురుమూర్తి, పోతుగంటి పీరయ్య. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పంచాయతీలో చేసిన పనులకు, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను జగన్ రెడ్డి ప్రభుత్వం కక్ష పూరితంగా నిలిపివేయడంతో 50 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి మొవ్వ లక్ష్మి సుభాషిని పోతుగంటి పేరయ్య అన్నారు. ఈ మేరకు జగన్ పాలనలో గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టాలని కోరుతూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృాఎద్ధి శాఖ నూతన కమిషనర్ కృాఎష్ణ తేజను కలిసి వినతి పత్రం అందించారు. ఆనాడు అప్పులు చేసి పనులు పనులు చేసిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, చిన్నచిన్న కాంట్రాక్టులకు, గత వైసిపి ప్రభుత్వం కక్షతో బిల్లులు చెల్లించకపోవడంతో, కోర్టును ఆశ్రయించగా కోర్టు తక్షణమే పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలని చీఫ్ జస్టిస్ ఉత్తర్వులు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇప్పటికే దాదాపు రూ.530 కోట్లు పెండింగ్ లో ఉంచారని, కమీషనర్ కృాఎష్ణ తేజకు తెలియజేశారు. ఉపాధి హామీ పనులు చేసిన వారు ఎదుర్కొంటున్న సమస్యలను దృాఎష్టిలో ఉంచుకుని గుత్తేదారులకు త్వరగా నిధులు విడుదల చేసి వారికీ న్యాయం చేయవలసినదిగా కోరారు. గౌరవ ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి దృాఎష్టికి తీసుకెళ్లి తప్పక న్యాయము చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చినట్లు వీరంకి వెంకట గురుమూర్తి ముప్పా లక్ష్మి సుభాషిని పోతుగంటి పేరయ్య తెలియజేశారు.

# ట్రాఫిక్ జరిమానా వసూలులో భారీ కుంభకోణం?

- త్వరలో వెలుగులోకి రానున్న వాస్తవాలు ● దారి మళ్లిన ప్రజలు చెల్లించిన ధనం ● సొంత ఖాతాకు మళ్లించారన్న ఆరోపణలు



కర్నూలు, సూర్య ప్రతినిధి: రాష్ట్రంలో పోలీసులు విధించిన ట్రాఫిక్ జరిమానా సొమ్ము అక్రమ మార్గంలో ఓ పోలీసు ఉన్నతాధికారి సమీప బంధువు ఖాతాల్లోకి చేరిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ అంశంపై ప్రభుతర్వం లోతైన విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో సుమారు రూ.300కోట్ల మేర నిధులు రాష్ట్ర ఖజానాకు చేరకుండా ఓ ప్రైవేటు ఖాతాకు చేరిందన్న ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. దీనిపై మొదట అంతర్గత విచారణ నిర్వహించి ప్రాథమిక సాక్ష్యాధారాలు లభిస్తే పూర్తి స్థాయి విచారణ జరుపుతారని భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రంలో 2019 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపి కొద్దిరోజుల్లోనే కరోనా వైరస్ దెబ్బకు ఇబ్బందులు పడింది. సుమారు 6నెలలపాటు ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అటుపోటులను ఎదుర్కొంది. ఆ తర్వాత క్రమేనా ప్రజా సమస్యలపై దృష్టి సారించి దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక పోలీసు సేవా యాప్‌ను తయారు చేసి ప్రజల సౌకర్యం కోసం విడుదల చేసింది. ఈ యాప్ ద్వారా పోలీసు శాఖకు సంబంధించి ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో చేయడం, ఎఫ్ఐఆర్ డౌన్‌లోడ్ చేసుకోవడం, తక్షణ సాయం పోలీసులను కోరడం వంటి సుమారు 87సేవలను యాప్ ద్వారా ప్రజలు తమ చేతుల్లోనే పోలీసు శాఖకు సంబంధించిన అన్ని సేవలను పొందే అవకాశం కల్పించింది. ఇదే యాప్ ద్వారా ట్రాఫిక్ పోలీసులు విధించే జరిమానాలు సైతం చెల్లించే ఏర్పాట్లను చేశారు. ప్రతిష్టాత్మకమైన ఈ యాప్‌ను 2020 సెప్టెంబర్‌లో ప్రభుత్వం విడుదల చేయకగా దేశవ్యాప్తంగా ఈ యాప్‌కు ప్రశంసలు లభించాయి. అయితే రెండేళ్లపాటు ఈ యాప్ ప్రజల మన్ననలు పొంది ఘనకీర్తిని పొందగా ఆ తర్వాత యాప్‌ను హ్యాక్ చేసి కొందరు దుండగులు ప్రజలు చెల్లించే జరిమానాలను తమ ఖాతాల్లో మళ్లించుకుంటున్నారన్న ఆరోపణలు వచ్చాయి.

అయితే దీనిపై అప్పటి ప్రభుత్వం ఎలాంటి విచారణ నిర్వహించలేదని ప్రభుత్వానికి అందిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా ఘనకీర్తిని పొందిన ఈ యాప్‌ను 2024 మార్చి, ఏప్రిల్ మధ్య కాలంలో ప్రభుత్వం యాప్ అభివృద్ధి పేరుతో నిలుపుదల చేసింది. ఈ యాప్ ద్వారా ప్రజలు మంచి సేవలు పొందుతున్న తరుణంలో ఎందుకు ఉపసంహరించుకుందన్న ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం దొరకలేదు. యడంతో ప్రస్తుతం పోలీసు సేవలకు సంబంధించిన ఆన్‌లైన్ సేవలు కంప్యూటర్ వెబ్‌సైట్ ద్వారా పొందాల్సి వస్తుంది. కాగా ఈ యాప్ ద్వారా సుమారు 1.5సంవత్సరం పాటు ప్రజలు చెల్లించిన ట్రాఫిక్ జరిమానా సొమ్ము ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లోకి వెళ్లిందని గ్రహించిన పోలీసు అధికారులు ఈ విషయం బయటకు రానివ్వకుండా యాప్‌ను గట్టుచప్పుడు కాకుండా ఉపసంహరించుకున్నారని తెలుస్తోంది. ట్రాఫిక్ జరిమానాల కుంభకోణానికి సంబంధించి కొందరు ఎమ్మెల్యేలు, పోలీసు అధికారుల మధ్య శాసనసభ లాబీల్లో చర్చ జరుగుతున్నట్లు సమాచారం. పోలీసు యాప్‌పై వస్తున్న ఆరోపణలు నిజమా కాదా అన్నది నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వారి మధ్య జరిగిన సంభాషణల ద్వారా తెలుస్తోంది. త్వరలోనే ఈ అంశానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందే అవకాశం ఉందని, ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం నిర్ణయానికి వస్తుందని చర్చ జరుగుతోంది.

# సీఎం చంద్రబాబును కలిసి సీపీఎం నేతలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సీపీఎం నేతలు కలిశారు. సచివాలయంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు యం.ఏ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్. బాబురావు, కె ప్రభాకర్ రెడ్డి కలిసి ఎన్నికల్లో ఘన విజయం సాధించడంపై సీఎంకు అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన మేరకు మెగా డీఎస్సీ ప్రకటించి 16,347 పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు నిర్ణయం, పెన్షన్లు రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంపు, త్వరలో అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణనపై సంతకాలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుండి రాష్ట్రానికి విభజన చట్టం ప్రకారం రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధించాలని సీఎంను కోరారు. సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యం ఇవ్వాలని, పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరారు. టిడ్కో ఇళ్లు పూర్తి చేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందించాలన్నారు.

# డీజీపిని కలిసిన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నత అధికారి డీజీపీ ద్వారకా తిరుమలరావును మర్యాద పూర్వకంగా కలిశారు. అవనిగడ్డలో నాలుగేళ్ళ క్రితం జరిగిన డాక్టర్ కోట శ్రీహరిరావు హత్య కేసును డీజీపీ దృాఎష్టికి తీసుకెళ్లారు. డాక్టర్ శ్రీహరిరావు హత్య కేసును సీబీసీఐడీ ద్వారా విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశించిన నేపథ్యంలో విచారణ వేగవంతం చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.

# వికసిత ఏపీకి అనుగుణంగా అంచనాలు

**వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కేంద్ర బడ్జెట్ కు అనుగుణంగా అంచనాలు తయారు చేయాలని వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఆదేశించారు. మంగళగిరిలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవ సాయ, అనుబంధ రంగాలైన ఉద్యాన, మార్కెటింగ్, పట్టు పరిశ్రమశాఖ, విత్తనాభివృాఎద్ధి సంస్థ, ప్రణాళిక మరియు విత్తనదృాఎవీకరణ సంస్థ శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024- 25 మరియు 100 రోజుల వికసిత ఆంధ్రప్రదేశ్ కు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 29న వ్యవసాయ మరియు అనుబంధ రంగాల బడ్జెట్ పై సమీక్ష చేయనున్న దృాఎష్ట్యా ప్రతి అనుబంధ శాఖ వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ () కు కొనసాగింపు గా బడ్జెట్ అంచనాలు 2024- 25 మరియు 100 రోజుల వికసిత ఆంధ్రప్రదేశ్ కు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, తెలియచేసారు. వరికి ప్రత్యామ్నాయంగా లాభసాటి పంటల సాగు, ప్రజాపంపిణీ వ్యవస్థకు అనువైన వంగడాల సాగు, బీడు భూములలో తొలకరికి ముందు తృాఎణధాన్యాల నవధాన్యాల సాగు చేపట్టాలన్నారు. ఉ త్తమ యాజమాన్య పద్ధతులు మరియు దిగుబడుల సంస్కరణల దిశగా ఆలోచనలు మరల్చి వినూత్నంగా ప్రతిపాదనలు పంపాలని తెలియచేసారు. సమావేశం వ్యవసాయ శాఖ సంచాలకులు, ఢిల్లీరావు, ఇతర ఉన్నతాధికారులు ఎస్ ఎస్ .,ఎం. విజయసునీత, డా. మనజిర్ జిలాని సమూన్, గెడ్డం శేఖర్ బాబు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

ఈ మధ్య కాలంలో ఎలక్షన్ల ఫలితాలు వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రాంతాలలో జరిగిన అల్లర్లు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు,దౌర్జన్యం,విగ్రహాల విధ్వంసం, ప్రతిపక్ష పార్టీ కుటుంబసభ్యులపై, కార్యకర్తలపై జరిగిన దాడులు ఈ ప్రజాస్వామ్యానికి ఓ మాయని మచ్చను తెచ్చేలా వున్నాయి. ఒక విధంగా ఇలాంటి ఫ్యాక్షన్ సంబందిత అల్లర్లు, ఆరాచకాలు ఈ రాష్ట్ర ప్రజలను ఎనలేని భయ భ్రాంతులకు గురిచేయడంతో పాటు ఒక్కసారిగా ఎంతో ప్రశాంతంగా వున్న ఈ సమాజంలోని ప్రజలకు ఓ అశాంతి పూరరితమైన వాతావరణం ఏర్పడేలా చేశాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు.తప్పు ఎవరిదైనా కావొచ్చు తప్పు తప్పే వారు అధికార పార్టీ అయిన ప్రతిపక్ష పార్టీ

## రాజకీయ కక్ష్యలు ప్రజాస్వామ్యనికి మాయని మచ్చ

వారు అయిన ఈ విధంగా చట్టాన్ని దిక్కరిస్తూ, చట్టం తో చెలగాటం ఆడుతూ తమకున్న అధికారాన్ని అడ్డం పెట్టుకొని తమ ఇష్టానుసరంగా వ్యవహరిస్తూ దాడులకు ఉసిగోల్పడం, తెగబడటం, యదేచ్ఛగా ప్రతిపక్షపార్టీ కార్యకర్తలపై దౌర్జన్యకరమైన ఘటనలకు పాల్పడటం అనేది ఒక విధంగా పోలీసు వ్యవస్థను,న్యాయ వ్యవస్థను అవమానించినట్లే. మా ప్రభుత్వ హయాంలో జరిగాయి కాబట్టి ఇప్పుడు మా వంతు వచ్చింది అంటూ పోలీస్ వ్యవస్థను, ఏ మాత్రం లెక్క చేయకుండా తాము ఆడింది ఆట పాడింది పాటగా ప్రతిపక్ష పార్టీ వారిని నానా హింసలకు గురిచేస్తూ వారిపై లేనిపోని కేసులు బనాయించేలా చేస్తూ పైశాచిక ఆనందం పొందడం అనేది ఏ మేరకు సబబో, భావ్యమో వారి విచక్షణకే వదిలేద్దాం. ఇంత జరుగుతున్న పోలీసు డిపార్ట్మెంట్ వారికి అధికార దర్పంతో పెట్రేగిపోతున్న ఆ అరాచక శక్తులపై చర్యలు తీసుకొనే చట్టపంమైన హక్కులు ఉన్నప్పటికీ అధికార పార్టీ ఒత్తిడులకు వారు తలొగ్గి కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితం అవ్వడం నిజంగా ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఓ దురదృష్టకరమైన ఘట్టం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇలాంటి విధ్వంసకర,అప్రజాస్వామిక, అనాగరిక దాడులను,క్రూరమైన, పైశాచికమైన హింసాత్మకమైన, జుగుస్సకరమైన,నీతి బాహ్యామైన చర్యలను ప్రతి ఒక్క మానవతావాదులు,పౌర,మానవ హక్కుల సంఘాల వారు,మేధావి,జర్నలిస్ట్ వర్గాలు,ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించడంతో పాటు వాటి నివారణకు యుద్ధ ప్రాతిపదికన తక్షణమే వారంతా ఓ తీవ్ర పోరుబాటకు సమయాత్తం కాక తప్పదు కాక తప్పదు.

ఏదిఏమైన రాష్ట్ర వ్యాప్తంగా ఓ కారు చిచ్చు లాగా పెట్రేగిపోతున్న ఈ దమనకాండ,రక్తపుటేరులు పారుతున్న ఈ దారుణ పరిస్థితులుఓ రావణకాష్టను తలపిస్తున్న నేపథ్యంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వారు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరించకుండా ఎంతో గురుతర బాధ్యత తో వ్యవహరించి ఈ అత్యంత దయనీయమైన మారణహోమానికి,కక్ష్య సాధింపు హత్యలకు తక్షణమే చరమ గీతం పాడేలా గట్టి చర్యలు తీసుకోవాల్సిన కర్తవ్యం, కళ్లెం వేయాల్సిన బాధ్యత వారి భుజ స్కందాలపై ఎంతైనా వుంది. ఏమైనా అడుగడుగునా పగ,ద్వేషం,అహంకారం, అధిపత్య ధోరణితో అట్టుడికిపోతున్న నేటి రాజకీయాలు ఈ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల శాంతియుత వాతావరణానికి ఓ గొడ్డలి పెట్టు వంటివి అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. దౌర్జన్య,అధిపత్య, హింసాత్మక రాజకీయాలు వద్దు – ఈ రాష్ట్రంలోని ప్రజలకు శాంతియుతమైన, జనరంజకపాలన అందించే రాజకీయాలు ముద్దు! జైహింద్! జయహో భారత్

# కేంద్ర బడ్జెట్ వికసిత భారతానికి దిక్సూచి

- ఫార్మా రంగం నూతన ఆవిష్కరణలు
- ఎంఎస్ ఎం ఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకం
- బడ్జెట్లో నదుల అనుసంధానం
- రాష్ట్రాల ప్రగతికి వడ్డీ లేని రుణం
- విద్య వైద్య రంగాలకు పెద్దపీట
- అంతరిక్ష రంగానికి నిధుల పెంపు
- డిజిటల్ యూనివర్సిటీ సాకారం

నేదునూరి కనకయ్య
9440245771

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-2025 వార్షిక సం" రానికి కేంద్ర బడ్జెట్ వరుసగా 7వ సారి లోకసభకు సమర్పించారు. ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదలు' రైతులు యువత 'మహిళల అభివృద్ధి వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ"48.20 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టారు.ఆర్థిక వ్యవస్థలో సమీకృత సమ్మిళిత సమగ్రాభివృద్ధి దిశగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ భారత ఆర్థిక వ్యవస్థ ను ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించే దిశగా ఈ బడ్జెట్ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని ఆశించవచ్చు. యువత 'వెనుకబడిన వర్గాలు మహిళలు 'మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనకరంగా వ్యవసాయ 'పారిశ్రామిక' సేవా రంగాలలో ఉత్పాదకత ఉపాధి 'మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడం అభినందనీయం. ఆర్థిక వ్యవస్థలో అపార అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా 9 ప్రాధాన్యత అంశాలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.

1వ్యవసాయరంగములో ఉత్పాదకత 2)ఉద్యోగ కల్పన 3 నైపుణ్యాభివృది' 4 )సామాజిక న్యాయం 5)పట్టణాభివృద్ధి 6)ఇంధన భద్రత 7)మౌలిక రంగం8)పరిశోధనలు' ఆవిష్కరణలు 9)తయారి సేవలు 'సంస్కరణలుపారిశ్రామిక ' సేవా రంగాల్లో వృధి' అభివృధి వ్యూహాలతో స్థూల ఆర్థిక వ్యవస్థ మెరుగుపరిచే దిశగా ఆర్థిక క్రమశిక్షణ 'వృదికి లెంకపెట్టిన బడ్జెట్ గా పర్కోవచ్చు. గ్రామీణాభివృద్ధికి 'మౌలిక వసతులు కల్పనకు కేంద్ర బడ్జెట్లో 2.66 లక్షల కోట్లు కేటాయించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పీ'ఎం' ఆవాస్ యోజన పథకం కింద అదనంగా మూడు కోట్ల ఇల్లు నిర్మించనున్నట్లు గ్రామాల్లో రహదారుల నిర్మాణం కోసం పీ'ఎం గ్రామ సడక్ యోజన నాలుగో దశలో పథకం ద్వారా 25 వేల ఆవాసాలు లబ్ధి పొందుతాయి.

రాష్ట్రాల్లో వరద నివారణ నీటిపారుదల ప్రాజెక్టు కొరకు కేంద్ర బడ్జెట్ లో రూ" 11 500 కోట్లు ప్రకటించారు. మరో20 నిర్మాణంలో ఉన్న బ్యారేజీ నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తిచేయనున్నట్లు. భారీ వర్షాలతో సతమతమవుతున్న హిమాచల్ ప్రదేశ్' ఉత్తరాఖండ్ సిక్కిం 'రాష్ట్రాల్లో పునర్నిర్మాణ పునరావాస కార్యక్రమాలకు సహాయం చేయనున్నట్లు వెల్లడించారు.

పునరుత్పాదక' ఇంధన వనరులను ప్రోత్సహించడం మీద కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా ఒక కోటి ఇళ్ల పై రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేవారికి ప్రభుత్వం రాయితీలుఇస్తుంది .అణువిద్యుత్తులో తొలిసారి ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానం పలికింది.చిన్నపాటి అణువిద్యుత్ యాక్టర్ల ఏర్పాటు అభివృద్ధికి ప్రైవేట్ సంస్థలకు భాగస్వామ్యం కల్పించింది. ఫార్మా రంగములో నూతన ఆవిష్కరణల ప్రోత్సాహం అధ్యాపకులకు శిక్షణ డిజిటల్ విద్యావిధానం జాతీయ లైబ్రరీ ఏర్పాటు మానవ వనరుల అభివృద్ధి కి దోహదపడే చర్యలుగా పేర్కోవచ్చు .

**వ్యవసాయ రంగం సహకార రంగానికి ప్రాధాన్యత**

వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కొరకు ప్రవేశ పెట్టిన వ్యవసాయాభివృద్ధి నిధి వ్యవసాయ రంగంలో స్టార్టప్ ల ప్రోత్సాహం.గ్రామీణ ప్రాంతాలలో ఔత్సాహిక యువతను వ్యవసాయ స్టార్టప్ ల ఏర్పాటుకు సహకార వ్యవసాయాభివృద్ధి నిధి ఏర్పాటు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. భూసంస్కరణలో భాగంగా గ్రామీణ ప్రాంతాలను భూములకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య భూ ఆధార్ కేటాయించాలని .పట్టణ ప్రాంతాల్లో భూముల రికార్డులు డిజిటీకరణ చేయాలనిపేర్కొన్నారు .మూడేళ్లలో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయడానికి రాష్ట్రాలకు ఆర్థిక తోడ్పాటు ఇస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో భూ పరిపాలన ' ప్రణాళిక నిర్మాణం పట్టణ ప్రాంతాల అర్బన్ ప్లానింగ్ ఉపచట్టాల రూపకల్ప బాధ్యతరాష్ట్ర ప్రభుత్వాలదే . భూసంస్కరణలు వేగవంతం చేయడానికి రాష్ట్రాలకు 50 ఏళ్ళ పాటు వడ్డీ రహిత రుణాల్లో గణనీయమైన మొత్తాన్ని కేటాయించాలని ప్రతిపాదించారు.

సాంకేతిక నైపుణ్యంతో కూడిన సేంద్రియ వ్యవసాయం విధానాన్ని అమలు చేయడం. వ్యవసాయాధారిత పరిశ్రమలు ఆహారశుద్ధి పరిశ్రమల స్థాపన కిసాన్ డ్రోన్స్ ఏర్పాటు రైతులకు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో డిజిటల్ హైటెక్ సేవలను అందించడం సస్యరక్షణ పిచికారి 'సేవలు' భూదస్త్రాల డిజిటీకరణ 'గ్రామీణ వ్యవసాయ ఆర్థికవ్యవస్థ అభివృధికి దిక్సూచిగా ఆక్సిలరేటర్ ఇరిగేషన్ ప్రోగ్రాం ఇతర పథకాల కింద రూ"11500 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టిన నీటి పారుదల ప్రాజెక్టులకు ఆర్థిక తోడ్పాటు అందిస్తారు.మహిళ పేరిట ఆస్తులకు స్టాంప్ డ్యూటీ తగ్గింపు మహిళా సాధికారితను ప్రోత్సహించేందుకు వీలుగా వారి పేర్ల మీధ రిజిస్టర్ అయ్యే ఆస్తుల మీద స్టాంప్ డ్యూటీ తగ్గించారు. ప్రధానమంత్రి గ్రామీణ యోజన నాలుగో దశ కింద 25వేల గ్రామీణ ఆవాస ప్రాంతాలకు రహదారి అనుసంధానం కల్పించడం.' వచ్చే ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు నైపుణ్యాల శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పించే పథకాల అమలు. మహిళా సాధికారితకు ప్రాధాన్యతనిస్తూ మహిళలు బాలికలను ప్రోత్సహించేందుకు 2024బి25 బడ్జెట్లో వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా మూడు లక్షల రూపాయల కోట్లకు పైగా కేటాయించింది. మహిళా శిశుఅభివృద్ధి మంత్రిత్వ శాఖకు రూ"26,092 కోట్లు కేటాయించారు.

మహిళా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వర్కింగ్ మెన్స్ కోసం ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయడం. మహిళా సంక్షేమం సాధికారికత పథకాల కొనసాగింపు . "బేటీ బచావో బేటి పడావో "మహిళల 'భద్రత కు సంబంధించి ఈ బడ్జెట్లో రూ"3145 కొట్లు కేటాయించారు. శిశు మహిళా భివృద్ధికి సంబంధించిన పరిశోధన శిక్షణ కార్యక్రమాలు చేపట్టే ఎన్ 'ఐ 'పి 'సి 'డి కి రూ"88.87 కోట్లు కేటాయించారు. నిర్భయ నిధికి రూ' 500 కోట్లు కేటాయించారు.మహిళా సాధికారత యువత సాధికారిత సాంఘిక సంక్షేమం అన్ని రంగాలలో పౌరులకు అవకాశాల కల్పన ఉద్యోగాల కల్పన మరియు నైపుణ్యం మెరుగుపరిచే దిశగా అడుగులు వేసిన బడ్జెట్ అని చెప్పవచ్చు. యువతలో ఉన్న సామర్థ్యాన్ని వెలికితీయడం, ప్రపంచ స్థాయిలో ప్రతిభా పాటవాల వికాసానికి బడ్జెట్ చేయూతనిస్తుంది . బడ్జెట్లో కేంద్ర ఆర్థిక మంత్రి మహిళలకు వృద్ధులకు మేలు చేసే పథకాలు ప్రకటించారు. సమ్మన్ సేవింగ్స్ సర్టిఫికేట్ కొత్త పథకం మహిళల కొరకు ప్రవేశ పెట్టారు ఈ పథకంలో డిపాజిట్ పై 7.5 శాతం స్థిర వడ్డీ ఇస్తారు. సీనియర్ సిటిజన్స్ సవింగ్ స్కీం కింద ప్రస్తుతం వున్న 15 లక్షల రూపాయల పరిమితిని 30 లక్షల వరకు పెంచారు

కొత్త పన్నులో నూతన విధానానికి బడ్జెట్లో పెద్దపీట వేశారు. ప్రస్తుత నిబంధన ప్రకారం రూ"7 లక్షల ఆదాయం ఉన్న వారికి ఎలాంటి పని ఉండదు. ఉద్యోగులకు 50 వేల వరకు ప్రామాణిక తగ్గింపు వర్తిస్తుంది. బడ్జెట్లోకొన్నిమార్పులుచేశారు. ఉద్యోగులకు వర్తించే స్టాండర్డ్ డిటెక్షన్ రూ "50,000 నుంచి రూ"75000 పెంచారు. కుటుంబ పెన్షన్ పొందే వారికి ఈ తగ్గింపు రూ "15,000 నుంచి రూ"25000 చేశారు .కొత్త విధానం ద్వారా ఉద్యోగులకు రూ"17,500 వరకు పన్ను భారం తగ్గుతుంది.పన్ను వివాదాల పరిష్కారం కోసం లివివాద్ సే విశ్వాస్‌లి పథకం తీసుకురానున్నట్లు ప్రకటించారు.ప్రస్తుతం వున్న 6ఆదాయపు పన్ను స్లాబులను 5 స్లాబుల కు తగ్గించారు ఆదాయ.పన్ను పరిమితి 7లక్షల నుండి 10 లక్షల వరకు పెంచారు గతములో 10 శాతం పన్ను చెల్లించేది దాన్ని బడ్జెట్లో ఎత్తివేశారు. ప్రభుత్వం 2024బి25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్లో రూ"11' 11' 111 కోట్ల మూలధన వ్యయంగా నిర్ణయించారు. మౌలిక వసతుల్లో ప్రైవేట్ పెట్టుబడులను పెంచే ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు .రాబోయే ఐదు సంవత్సరాలు కాలంలో మౌలిక వసతులకు బలమైన ఆర్థిక మద్దతుఅభివృద్ధికి మార్కెట్ ఆధారిత సహాయ విధానాన్ని రూపొందించ నున్నట్లు వెల్లడించారు. రైల్వేల అభివృద్ధికి ' కొత్త రైల్వేల నిర్మాణానికి మౌలిక వసతుల అభివృధ్ధి కి అధికంగా నిధుల కేటాయింపు ఏర్ కనెక్టివిటీ కొత్త ఏర్ పోర్టులు ఏర్పాటు రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలు పథకం 13 పి'ఎం ఆవాస యోజనకు అనేకవేల కోట్లు కెటాయించడం వల్ల ఆర్థిక వ్యవస్థలో ఉత్పాదక ఆస్తుల కల్పనలు ఊతం ఇస్తుంది. బడ్జెట్సుస్థిర సమ్మిళిత అభివృద్ధి కై స్థిరమైన స్థూల ఆర్థిక వాతావరణం సృష్టించి శీఘ్రతర ఆర్థికాభివృదితో ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత ఉపాధి ఆదాయ సృష్టికి దోహద పడుతుంది. పి ఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ ప్యాకేజీలో భాగంగా సాంప్రదాయ చేతి వృత్తుల వారు తమ ఉత్పత్తుల నాణ్యత పెంచుకునే విధంగా చర్యలు చేపట్టడంసూక్ష్మ చిన్న మధ్య సాయి సంస్థల కోసం క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని ప్రవేశపెట్టారు .ఈ బడ్జెట్లో ప్రభుత్వం ప్రకటించింది. ఈ స్కీం ద్వారా ఎం 'ఎస్' ఎం' సంస్థలు యంత్రాలు' పరికరాలు 'కొనుగోలు కోసం ఎలాంటి తనఖా లేదా థర్డ్ పార్టీ గ్యారెంటీ అవసరం లేకుండా టర్మ్ లోన్ తీసుకునే అవకాశం కల్పించారు. సూక్ష్మ 'చిన్న మధ్య' స్థాయి సంస్థల వ్యాపార అభివృద్ధి అంతర్జాతీయంగా పోటీపడేట్లు చర్యలు చేపట్టనున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెల్ ఫైనాన్స్ ఫండ్ ప్రతి దరఖాస్తుదారుకు తీసుకునే రుణ విలువలో రూ" 100 కోట్ల వరకు ప్రభుత్వం గ్యారంటీ కల్పిస్తుంది . ఈ చర్య సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల ప్రగతికి బాధపడుతుంది.మేకిన్ ఇండియా దేశంలో 14 రంగాలకు ఉత్పాదకత తో ముడివడిన ఆర్థిక ప్రోత్సాహకాల ద్వార 60 లక్షల శాశ్వత ఉద్యోగాల కల్పన స్వదేశీ ఉత్పతులకు ఊతంగా నిలిచింది బడ్జెట్.

**స్థానిక సంస్థలకు నష్టం కలుగకుండా కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణ.**

14 పెద్ద నగరాలకు పట్టణాలకు ప్రతేక రవాణా అభివృద్ధి కి అభివృద్ధిని నూతన పట్టణ ప్రణాళిక నిర్మాణ రంగంలో వికసిత్ భారత్ లో భాగంగా 2024 -25 బడ్జెట్లో పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత దక్కింది. గృహ నిర్మాణం పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వ శాఖకు 82' 576.57 కోట్లు కేటాయించారు. అది 2023బి 24 నాటి సవరించిన అంచనాల కన్న ఎక్కువ. అల్పాదాయ వెనుకబడిన వర్గాల కోసంరూ" 3000 కోట్లు కేటాయించారు. దీని వల్ల సొంతింటి కల నిజమవుతుంది. మురికివాడల పునరావాసం అభివృద్ధి కార్యక్రమానికి తగినప్రాధాన్యందక్కలేదు .అక్కడ నివసించే ప్రజలకు తన భూమికి సంబంధించిన హక్కు పత్రాలు ఉండవు. అందువల్ల వారందరూ పీ'ఎం ఏ'వైకు (యూ) దూరమవుతున్నారు. ఫలితంగా పట్టణ పేదలతో పోలిస్తే ఈ పథకం మధ్య అధికాదాయ వర్గాలకే ప్రయోజనం కలుగుతుంది. ఈ క్రమంలో జిఐఎస్ మ్యాపింగ్ ద్వారా భూమి రికార్డులను డిజిటలీకరణ ప్రక్రియ సరిగ్గా అమలు చేయాలి.

బడ్జెట్లో పారిశ్రామిక కార్మికుల వసతి కోసం అద్దె ఇల్లుకు సంబంధించి ప్రభుత్వ 'ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో చేసిన ప్రతిపాదన స్వాగతించదగ్గ చర్య .

స్మార్ట్ సిటీస్ మిషన్ కు 2023-24 సవరించిన అంచనాల్లో రూ"8000 కోట్లు కేటాయించగా 2024 బి25 బడ్జెట్లో అవి రూ "2400 కోట్లకు పరిమితమైనాయి. అమృత్ పథకం కింద 500 నగరాల కోసం రూ"8వేల కోట్లు ప్రతిపాదించారు. ఇది గతం కన్నా 54శాతం ఎక్కువ. స్వచ్ఛభారత్ మిషన్ పథకానికి రూ"5వేల కోట్లు కేటాయించారు. నీటి సరఫరా పారిశుధ్యం 'మురుగు శుద్ధి పచ్చదనము 'రవాణా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధించేందుకు అమృత్ పథకంలో బడ్జెట్లో ఉపయోగపడతాయి.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లింగ వివక్ష కనీస వేతనాలు ప్రస్తావన లేదు.పట్టణ పేదల జీవనోపాధికి తగిన కేటాయింపులు లేవు. జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ కార్యక్రమానికి కేటాయింపులు తగ్గాయి. ప్రధానమంత్రి వీధి వ్యాపారులు ఆత్మ నిర్భర నిధి పథకం కేటాయింపుల్లో కోతబడింది. ఎంపిక చేసిన నగరాల్లో 100 వార సంతలు ద్వారా పెద్ద సంఖ్యలో ఉన్న వీధి వ్యాపారులపట్టణ సంఘటిత కార్మికుల జీవనోపాధి సమస్యను తీర్చడం కష్టమే .30 లక్షల జనాభా దాటిన 14 పెద్ద నగరాల్లో ప్రయాణ ఆధారిత అభివృద్ధి ప్రణాళికలపై బడ్జెట్ పెట్టింది. ఇందుకోసం పి 'ఎం ఈ బిబస్సు సేవాస్కీం కోసం తాజా పద్దులో రూ"1300 కోట్లు కేటాయించడంతో సిటీ బస్సు సేవలు విస్తరిస్తాయి. ప్రజల ప్రయాణ సౌకర్యాలు మెరుగు పడతాయి.రాష్ట్రాలకు చేయూత నిచ్చే విధంగా రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధికి కేంద్రం ఎలాంటి వడ్డీ లేకుండా రూ" 1.5 లక్షల కోట్ల దీర్ఘకాలిక రుణ సదుపాయం కల్పిస్తుంది రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు అభివృధి పరుస్తామని బడ్జెట్లో పేర్కోవడం గమనారం. రహదారి ప్రాజెక్టులకు మరో 26వేల కోట్లతో అభివృద్ధి చేయడం . మొత్తం పెట్టుబడి వ్యయం జి'డి'పిలో 3.4% అనగా 11 '11'11 1 కోట్లు ఉంటుందని అంచనా

బిందు సేద్యం ఆపరేషన్ గ్రీన్ పథకం కోసం నిధులు నిరాశబడ్జెట్ లో విద్యా రంగానికి గత బడ్జెట్తో పోలిస్తే రూ 9 వేల కోట్లు తగ్గించారు.ప్రపంచ స్థాయి విద్యాసంస్థలకు బడ్జెట్లో రూ 1300 కోట్ల నుండి రూ "1800 కోట్లకు పెంచారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు 28శాతం పెంచారు. గత సంవత్సరం 12,000.08 కోట్లు ఇవ్వగా ఈసారి 15,472 కొట్లు కు పెరిగింది. కేంద్రీయ విద్యాలయాలు నవోదయ విద్యాలయాలు ఎన్సీఈఆర్టీ పీఎం శ్రీ పాఠశాలకుబడ్జెట్ పెరిగింది.

స్వదేశీ విద్యాసంస్థల్లో ఉన్నత విద్యకు రూపాయలు 10 లక్షల రుణం ఏటా లక్ష మంది విద్యార్థులకు వడ్డీలో3 శాతం రాయితీఇస్తారు. పేద వర్గాల విద్యాభివృద్ధికి దోహదపడే చర్య.గిరిజనుల సామాజిక ఆర్థిక అభివృద్ధికి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ ప్రతేక పథకాన్ని ప్రవేశపెట్టి63 వేల గిరిజన గ్రామాల్లో 5 కోట్ల మంది గిరిజనులకు లబ్ధి చేకూరుతుందిఏక లవ్య గురుకులాల ఏర్పాటుఏ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి మార్మూల ప్రాంతాలలో ఏకలవ్య




ఆదర్శ గురుకుల విద్యాలయాల ఏర్పాటుకు రూ" 6339 కోట్లు కేటాయించారు. ఉన్నత విద్యను అభ్యసించే ఎస్టీ విద్యార్థులకు నేషనల్ ఫెలోషిప్ స్కాలర్షిప్ కు రూ" 165 కోట్లు' ఎస్సి, ఎస్టీ 'ఓ'బీసీ మైనార్టీ సంక్షేమానికి రూ" 6611. 69 కోట్లు కేటాయించారు.

ఆరోగ్య రంగానికి 90.958 కోట్లు కేటాయించారు. గత ఏడాది కంటే 12.96% నిధులు ఎక్కువ కేటాయించారు. మూడు రకాల క్యాన్సర్ మందులపై కస్టమ్స్ డ్యూటీ ప్రకటించారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖకు రూ "3712.49 కోట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖకు 3.301 . రూ " 73 కోట్లు ఆరోగ్య పరిశోధన శాఖకు కేటాయించారు. జాతీయ్ ఆరోగ్య మిషన్ కు 36 కోట్లు
పీ 'ఎం 'జే'ఏ'వై'కి రూ" 7300 కొట్లు కటాయించారు.

యూనివర్సిటీలలో' కాలేజీల్లో లాబరేటరీల్లో 'ప్రాథమిక పరిశోధనల అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు "అనుసంధాన్ జాతీయ పరిశోధన నిధిని" ఏర్పాటు చేయడం అభినందనీయం.

అంతరిక్ష రోదసి పరిజ్ఞానాభివృద్ధికి ఊతం ఇవ్వడానికి రూ"1000 కోట్లతో ఒక వెంచర్ క్యాపిటల్ ఫండ్ ను ఏర్పాటు చేయనున్నట్లు నిర్మల సీతారామన్ ప్రకటించారు. వచ్చే ఐదేళ్లలో అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను ఐదు రెట్లు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించి బడ్జెట్లో 18% నిధులు పెంచారు.

ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్య అందించడంకోసం ఏర్పా టైన డిజిటల్ విశ్వవిద్యాలయం తాజా బడ్జెట్లో కేంద్రం రూ" 100 కోట్లు కేటాయించింది ఈ విద్యా సంవత్సరంలో ఎస్డియూ అందుబాటులోకి రానుందని స్పష్టం చేసింది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు. పంచాయతీలు మరియు వార్డ్ స్థాయిలో లైబ్రరీలు ఏర్పాటు చేసేలా రాష్ట్రాలను ప్రోత్సహించడం.వలన మానవ వనరుల వికాసానికి విజ్ఞాన వికాసానికి దోహదం పడుతుంది

వ్యవసాయంలో ఉత్పాదకత పెంచే లక్ష్యంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్లో రూపాయిలు 1.52 లక్షల కోట్లు కేటాయించి రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు.

వాతావరణ ప్రతికూల పరిస్థితులను తట్టుకొని అధిక దిగుబడులు ఇచ్చే వంగడాల అభివృద్ధికి వ్యవసాయ పరిశోధనలు ప్రోత్సహించడం.

కూరగాయల సాగుకు భారీక్లస్టర్స్ఏర్పాటు చేయడం కూరగాయల సేకరణ 'నిల్వ 'మార్కెటింగ్ సరఫరా 'వ్యవస్థల ఏర్పాటుకు చేసేందుకు స్టార్టప్స్ లు ' సహకార సంఘాలు' రైతు సంఘాలను ప్రోత్సహించడం. వాతావరణ మార్పులను తట్టుకునేలా 32 వ్యవసాయ ఉద్యాన కేటగిరిలకు 109 రకాల నూతన అధిక దిగుబడి వంగడాలను ప్రోత్సహించడం. దేశములో పప్పు ధాన్యాల ఉత్పత్తి 'నిల్వ'మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడంఆవాలు' వేరుశనగ 'నువ్వులు 'సోయబీన్ పొద్దుతిరుగుడులాంటి నూనె ఉత్పత్తి చేయడ. కూరగాయల సేకరణ నిలువ మార్కెటింగ్ కొరకు రైతు ఉత్పత్తిదారులు సంఘాలు సహకార సంఘాలు అంకురసంస్థలను ప్రోత్సహించడం. రొయ్యల సాగు ప్రాసెసింగ్ ఎగుమతుల చేసే సంస్థలకు ఆర్థిక సాయం అందించడం 10500 కేంద్రాలు ఏర్పాటు చేయడం. దేశవ్యాప్తంగా 400 జిలాల్లో డిజిటల్ పంటల సర్వేలు నిర్వహించడం.

బడ్జెట్లో తెలంగాణకు నిర్లక్ష్యం బిందు సేద్యం ఆపరేషన్ గ్రీన్ పథకం కోసం నిధులు నిరాశబడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలకు తగిన కేటాయింపు లేకపోవడం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడం. వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వకపోవడం. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ 'స్టీల్ ప్లాంట్ గిరిజన యూనివర్సిటీ' ఐఐఎం ప్రస్తావన లేకపోవడం శోచనీయం.

సంకీర్ణ ధర్మాన్ని పాటిస్తూ బడ్జెట్ బీహార్ ' పశ్చిమబెంగాల్' ఒడిశా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించింది .బడ్జెట్లో 15 కోట్ల ఆర్థిక సహాయం ఆంధ్ర ప్రదేశ్ కి అందించింది. 8 మంది బి 'జె'పి ఎం'పీలను ఇచ్చిన తెలంగాణకు ఈ బడ్జెట్ లో మాత్రం చోటు దక్కకపోవడం శోచనీయం. సంకీర్ణ ధర్మాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో తెలంగాణ హామీలను విస్మరించింది. బడ్జెట్ లో తెలంగాణ ఊసే లేదు. కేంద్రం నుండి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు రావాలని పదేళ్లుగా అడుగుతున్నా విడుదల చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త పరిశ్రమలకు ఐదేళ్ల వరకు యంత్రాల కొనుగోలు పై పన్ను మినహాయింపు వర్తిస్తాయని విభజన చట్టంలో చెప్పింది. ఈ ప్రస్తావన లేదు. తెలంగాణలో ఉద్యాన విశ్వవిద్యాలయం పై కేంద్రం హామీ ఇచ్చిన అందుకు చొరవ చూపలేదు. నిధులు కేటాయించలేదు. విభజన చట్టం కింద 4000 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలి. జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలలు ఇవ్వలేదు .ఐఐఎం' ఐఐటిహెచ్ వంటి ఉన్నత విద్యా సంస్థలనుఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయలేదు .కేంద్ర బడ్జెట్లో విభజన హామీలకు ప్రాధాన్యత దక్కక పోవడం రాష్ట్ర ప్రజలను నిరాశ పరిచింది.

బడ్జెట్లోపంటలకు సాగునీటి పొదుపుసూక్ష్మ సేద్యం పథకానికి బిందు తుంపర్ల పరికరాలపై రైతులకు రాయితీలు లేవు..జాతీయ ఎలక్ట్రానిక్ వ్యవసాయ మార్కెట్(ఈనామ్)1000కొత్త మార్కెట్లను ఆన్లైన్ వేదిక లోకి తీసుకు వచ్చే దిశగాచర్యలు లేకపోవడం గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ దారుల ఉత్పత్తులకు మద్దతు ధరలు లభించని స్థితి రైతాంగాన్ని నిరాశకు గురిచేయడం గమనార్హం. దీర్ఘకాలిక దృష్టి తో రూపొందించినబడ్జెట్ వికసిత భారతానికి బాట వేస్తూ భారత్ ను 2047 నాటికి అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించి దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దడానికి కావలసిన ఉపాధి ఉద్యోగ మౌలిక వసతులు నైపుణ్యం పారిశ్రామికీకరణ లాంటి ప్రధాన అంశాలు బడ్జెట్లో ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం వల్ల వికసిత భారత్2047 లక్ష్యాన్ని సాధించి భారత్ ను విశ్వ గురు స్థాయికి చేర్చుతుందని ఆశిద్దాం.

# కోవిడ్ సేవలకు గుర్తింపు లేదా?

రెండేళ్ల క్రితం రెండేళ్ల పాటు ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి గురించి ఎవరమూ తేలిగ్గా మర్చిపోలేం. మన దేశంలో కూడా అత్యధిక మరణాలు, ఆర్థిక ఇబ్బందులు దశలవారిగా నమోదవుతున్నా, నిలిచి పోరాడి గెలిచాం. ఆ ఆపత్కాలంలో ముఖ్యంగా వైద్య సిబ్బంది, పోలీసు, శానిటేషన్ సిబ్బంది ముందు వరసలో ప్రాణాలకు తెగించి సేవలందించారు. నాడు ముఖ్యంగా ప్రభుత్వం, సమాజం' మీ మేలు మరిచిపోమంటూ' పళ్లాలు మోగించి, చప్పట్లు కొట్టి, కొవ్వొత్తులు వెలిగించి కృతజ్ఞతలు తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్ సేవల్ని అందించిన వారిని వీరులుగా కీర్తించి తగు ప్రతిఫలం ఇస్తామని హామీ ఇచ్చాయి. వృత్తి ధర్మంలో ఉండి,మరణించిన వారి కుటుంబాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం, సేవలందించిన వారికి భవిష్యత్ లో ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇస్తామని చెప్పాయి. అయితే ఆ మాటలెంత వరకూ కార్యరూపం దాల్చాయో తెలియదు. ప్రభుత్వాలు ఆ లెక్కల్ని ప్రజల ముందు ఉంచాలి. ఎవరికి ఎంత సాయం అందిందీ, ఎవరికి మొండి చెయ్యి దక్కిందన్న విషయాలు బహిర్గతం కావాలి. విజయనగరం జిల్లా కేంద్రం లో నేషనల్ హెల్త్ మిషన్ లో పని చేస్తున్న 18 మంది నర్సులు కోవిడ్ వెయిటేజీ మార్కుల కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం లేదు. కోవిడ్ విపత్కర కాలంలో వాళ్లు ప్రాణాలకు తెగించి విధి నిర్వహణ చేసినట్లు రికార్డులున్నాయి. అయినా వెయిటేజి మార్కులకు ఎందుకు నోచుకోవడం లేదో అర్థం కాదు. ఆ సమయంలో విధుల్లో ఉన్న కొంత మంది వైద్యులదీ అదే పరిస్థి తి. సంబంధిత అధికారులు రికార్డు పరిశీలించి ఇవ్వాల్సిన వెయిటేజి సమయానికి ఇవ్వకపోవడం వల్ల వారి అవకాశాలకు తీరని నష్టం జరుగుతోంది. కాంట్రాక్ట్ పోస్టుల్లో ఉన్న వారు ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసే సమయానికి వారికి న్యాయంగా ఇవ్వాల్సిన కోవిడ్ వెయిటేజి ఇస్తే వారికి న్యాయం జరుగుతుంది. ఎన్నో ఏళ్ల నుండి సేవలు చేస్తున్న వారిని వీలైతే శాశ్వత ఉద్యోగాల్లోకి తీసుకున్నా న్యాయంగా ఉంటుంది. ఇది ఒక్క పట్టణంలో దృష్టికి వచ్చిన అన్యాయం. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఏస్థాయి లో ఉందో లెక్కలు లేవు. సమయం మించి పోయి, ఉద్యో గార్హత వయసు దాటిపోక ముందే కోవిడ్ వీరులకు ప్రభుత్వం న్యాయం చెయ్యాలి. వారికి ఆపత్కాలంలో ఇచ్చిన హామీకి విలువ ఉండాలి. ప్రభుత్వాలకు ఇది నైతిక బాధ్యత.

డా. డి వి. జి. శంకర రావు,
944083691.

# విశ్వ క్రీడల్లో మన త్రివర్ణ పతాకపు "స్ఫూర్తి"

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

డెభై ఐదు సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో అణు పరీక్షలు, చంద్రయాన్,మంగళయాన్ వంటి ప్రయోగాల ఫలితాలతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రదేశాలకు దీటుగా మనమంతా ఎదిగాం.త్వరలోనే గగనయాన్ ప్రయోగంతో నూతన చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నాం.క్రికెట్ ఆటతో, విన్నూతనమైన సినిమాలతో విశ్వ వేదికలపై మన సత్తాను చాటాం.కానీ మనమంతా ఆందోళన చెందుతూ ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే 145 కోట్ల జనాభా కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో మనం సాధించిన నోబెల్ బహుమతులు, ఒలింపిక్ పతకాల సంఖ్య గురించి.దీనికై విద్యావేత్తలు,మేధావులు,ప్రభుత్వాలు,నేటి యువతరం, తదితరులు లోతుగా అధ్యయనం చేస్తూ సమగ్రమైన చర్చలతో మన సమస్యలకు పరిష్కారం వెతకాల్సిందే.ఆచరణకై అడుగులు వేయాల్సిందే.

జూలై 26 నుంచి ఆగస్టు 11 వరకు త్వరలో పారిస్ లో జరగనున్న విశ్వ క్రీడా సంగ్రామం ఒలింపిక్స్ పోటీలకు ఈ సారి మన దేశం నుంచి 117 మంది అథ్లెట్లు మనదేశ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి మనందరి ఆశలు, బాధ్యతను మోస్తున్నారు.టోక్యో ఒలింపిక్స్ లో ఏడు పతకాలు సాధించిన మనం ఈసారి డబుల్ డిజిట్ పతకాలపైనే ఆశలు పెట్టుకున్నాం.ఈ ఒలింపిక్స్ పతాక దారులుగా పి.వి సింధు మరియు శరత్ కమల్,చెఫ్ ది మిషన్ గా గగన్ నారంగ్ ముందు నడవనున్నారు.మన దేశ ప్రభుత్వం కూడా ఈ సారి ఈ ఒలింపిక్స్ కోసం "టార్గెట్ ఒలింపిక్ పోడియం" పేరుతో ప్రత్యేక పథకం ప్రారంభించి నైపుణ్యం ,ప్రతిభ గల యువక్రీడాకారులను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మన ఆటగాళ్ళకు శిక్షణ ఇప్పించారు.విశ్వసమరానికి సిద్ధం చేశారు.

ఒకసారి మన ఒలింపిక్స్ పోటీలకు సంబంధించిన చరిత్రను గమనిస్తే అరకొర వసతులతో,ఆకలి బాధలతో వున్న బ్రిటిష్ వారి పరిపాలన కాలంలోనే మన జాతీయ క్రీడ హాకీ లో స్వర్ణయుగం చూశాం.ప్రముఖ దిగ్గజ ఆటగాడు ధ్యాన్ చంద్ హయాంలో వరుసగా 1928,1932,1936 ఒలింపిక్స్ లో మన హాకీ టీం మూడు స్వర్ణాలు గెలిచింది.తర్వాత రాను రాను హాకీ లో మనస్థాయి తగ్గింది. చివరి సారి మళ్ళీ టోక్యో ఒలింపిక్స్ లో హాకీలో కాంస్య పతకం సాధించాం.2008 బీజింగ్ ఒలింపిక్స్ లో షూటింగ్ విభాగంలో అభినవ్ బింద్రా స్వర్ణ పతకపు మెరుపులతో



స్ఫూర్తిగా నిలిచాడు.టోక్యో ఒలింపిక్స్ లో జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా అథ్లెటిక్స్ చరిత్రలో తొలి పసిడి పతకాన్ని సాధించి నేటి ఆధునిక భారతయువతరానికి ఆదర్శమయ్యాడు.మన తెలుగు అమ్మాయి పి.వి.సింధు బ్యాడ్మింటన్ లో రెండు పతకాలు గెలిచి నేడు స్వర్ణ పతకమే లక్ష్యంగా పారిస్ లో అడుగుపెట్టనుంది.కేవలం లక్షల సంఖ్యలో జనాభా కలిగి,సరైన వసతులు లేకున్నా,ఆకలి,నిరుద్యోగం, నిరక్షరాస్యత వంటి మహమ్మారులతో పోరాడుతున్న ప్రపంచ పటంలో చిన్న చిన్న దేశాల ఆటగాళ్ళు స్వర్ణాలు గెలుస్తున్నారు.జమైకా దేశం తరపున ఉస్సేన్ బోల్డ్ పరుగుపందెంలో పసిడి కాంతులతో చూపిన ప్రతిభ యావత్ ప్రపంచాన్నే ఆశ్చర్యపరిచింది.మన విద్యా వ్యవస్థలో ఆటలు అంతర్భాగం అయినప్పటికీ సరైన మైదానాలు,వసతులు లేక ,సరైన ప్రోత్సాహం అందక కాగితాలకే పరిమితం అయ్యాయి.యువతరం కూడా "ఆటలు మనకు అన్నం పెట్టవు కదా..!"అనే ధోరణిలో బ్రతుకాటలో ఉద్యోగవేటలో జీవితాలను నెట్టుకొస్తున్నారు.ఇక ప్రతిభ, నైపుణ్యాలను కలిగి వున్న యువతను ప్రోత్సాహించాల్సిన ప్రభుత్వాలు రాజకీయంతో ఆటలు ఆడిస్తున్నారు.రెజ్లింగ్ సంఘంలో తలెత్తిన వివాదాలు మనం చూశాం.ఏదేమైనా ఆటల్లో మనదేశం రాణించాలంటే మన ఆలోచనలు,విద్యా సంస్థల దృక్పథాలు,ప్రభుత్వాల విధానాలు ఇలాంటివి చాలా మారాల్సిందే.మనమంతా మార్చుకోవాల్సిందే.ప్రతిభానైపుణ్యాలు కలిగిన ఆటగాళ్ళకు అవార్డులతో పాటు, ఆర్థికసాయం అందించి జీవన భరోసా కలుగజేస్తే అప్పుడే మళ్ళీ మనం ఒలింపిక్స్ లాంటి పోటీల్లో అగ్రదేశాలకు దీటుగా ఎదగగలం.ఎన్ని సమస్యలు, సవాళ్లు మన ముందు వున్న ఇప్పుడు మన దేశం నుంచి పారిస్ కు వెళ్తున్న క్రీడాకారుల కు మనమంతా నైతిక మద్దతు, ప్రోత్సాహం అందిద్దాం.రెజ్లింగ్,హాకీ, షూటింగ్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్, గుర్రపుస్వారీ,గోల్ఫ్ విభాగాల్లో ఈసారి మనం పతకాల రేసులో వున్నాం.పి.వి.సింధు, మీరాబాయి చాను,నీరజ్ చోప్రా తదితరులు మళ్ళీ మన ఆశలకు సజీవ ప్రాణం పోస్తారు.ఈ ఒలింపిక్స్ లో మన తెలుగు రాష్ట్రాల నుంచి 8 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు.నిఖిత్ జరీన్,ఆకుల శ్రీజ,ఇషా సింగ్ , పి.వి సింధు,సాత్విక్, జ్యోతియ ర్రాజు,దండిజ్యోతికశ్రీ, బొమ్మ దేవర ధీరజ్ లు ఒత్తిడి అధిగమిస్తూ చివరివరకు పోరాడి తమ పతకాల వెలుగుతో మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని మనమంతా ఆశిద్దాం.విఖ్యాత భారతీయ తత్వవేత్త స్వామి వివేకానంద అన్నట్లు ,"శారీరక మానసిక ధృడత్వం గల భారతాన్ని విద్యాలయాల్లో,మైదానాల్లో నిర్మించగలం"పుట్ బాల్ వంటి ఆటల్లో త్వరలోనే మనం పురోగతి సాదిద్దాం.రంగం ఏదైనా ఈ ప్రపంచానికి భారతదేశం దిక్సూచి కావాలి. ఆల్ ది బెస్ట్ ఇండియా.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## భారీ లాభాల్లో సూచీలు.. మదుపర్ల సంపద 7 లక్షల కోట్లు జంప్

### సెన్సెక్స్ 1292, నిఫ్టీ 428 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ) బడ్జెట్ షాక్ నుంచి తేరుకున్నాయి. ఐదు రోజుల వరుస నష్టాల అనంతరం దలాల్ స్ట్రీట్ మళ్లీ కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. ఐటీ స్టాక్స్ సూచీలను ముందుకునడిపించాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి స్టాక్స్ రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 24,800 ఎగువన ముగిసింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6.92 లక్షల కోట్లు పెరిగి రూ.456.74 లక్షల కోట్లకు చేరింది.సెన్సెక్స్ ఉదయం 80,158.50 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,039.80) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కొనుగోళ్ల ఉత్సాహంతో ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,427.18 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1292.92 పాయింట్ల లాభంతో 81,332 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 428.85 పాయింట్ల లాభంతో 24,834.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.64గా ఉంది. సెన్సెక్స్లో నెస్లే ఇండియా మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 81.95 డాలర్లు, ఔన్సు బంగారం ధర 2,372 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా ఆర్థికవ్యవస్థ రెండో త్రైమాసికంలో అంచనాలను మించి రాణించడం ఐటీ స్టాక్స్ కొనుగోళ్ల ఉత్సాహానికి కారణమైంది.






ప్రియాంక చోప్రా జోనాస్‌తో

## హెచ్‌ఎస్‌బిసి కొత్త ప్రచారం

భారతీయ ప్రవాసులలో తమది అనే భావాన్ని పెంపొందించడానికి గ్లోబల్ సూపర్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్‌తో కొత్త ప్రచారాన్ని హెచ్ఎస్బిసి ప్రారంభించింది. 'సినీ స్టార్‌తో భోజనం' అనే ప్రచారం, మదుపరుల స్వదేశీ రుచుల ద్వారా భారతీయ ప్రవాసులకు తమ మూలాల నుండి వేరు చేయబడిన భౌగోళిక అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. హెచ్ఎస్బిసి కొత్త ప్రచారంపై హెచ్ఎస్బిసి ఇండియా, వెల్త్ అండ్ పర్సనల్ బ్యాంకింగ్ హెడ్ సందీప్ బాత్రా మాట్లాడుతూ: మా ప్రచారం భారతీయులు మరొక దేశానికి వెళ్లే ప్రత్యేకమైన ప్రయాణాన్ని వేడుక జరుపుకుంటుంది. సుపరిచితమైన రుచులు ప్రపంచంలో ఎక్కడైనా ఇంటి వద్ద ఉన్న అనుభూతిని సృష్టిస్తాయనే దానికి ప్రతిరూపం. హెచ్ఎస్బిసి యొక్క అసమానమైన అంతర్జాతీయ ప్రతిపాదన - డిజిటల్ ఆన్బోర్డింగ్, విదేశీ విద్య, గ్లోబల్ వెల్త్ సొల్యూషన్స్ యాక్సెస్ మరియు మా బియాండ్ బ్యాంకింగ్ భాగస్వాములు మరియు నెట్వర్క్తో సహా – ప్రపంచ అవకాశాలను పొందడంలో వారికి పరివర్తనను సులభతరం చేయడానికి రూపొందించబడింది. విదేశాలకు వెళ్లడం అనేది చిరునామా మార్పు మాత్రమే కాదని, అంతకు మించినదని మేము అర్థం చేసుకున్నాము–ఇది జీవితాన్ని మార్చే పరివర్తన. ఈ కారణంగానే మేము కేవలం ఒక బ్యాంకు కంటే ఎక్కువగా, మా కస్టమర్ల ప్రపంచ ప్రయాణాలలో విశ్వసనీయ భాగస్వామిగా మేము ఉండటానికి కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

## హిందీతో సహా ఏడు కొత్త భాషల్లో మెటా ఏఐ




మేము, మా యాప్ల మరియు పరికరాలలో సహాయకుడు మెటా ఏఐకి యాక్సెస్ను విస్తరిస్తున్నాము. సమాధానాలు, ఆలోచనలు మరియు ప్రేరణతో మీకు సహాయం చేయడానికి కొత్త ఫీచర్లను పరిచయం చేస్తున్నాము. మెటా ఏఐ ఇప్పుడు 22 దేశాలలో అందుబాటులో ఉంది, అర్జెంటీనా, చిలీ, కొలంబియా, ఈక్వెడార్, మెక్సికో, పెరూ మరియు కామెరూన్లలో ఈరోజు సరికొత్తగా అందుబాటులోకి వచ్చింది . మీరు వాట్సాప్ , ఇన్స్టాగ్రామ్ , మెసెంజర్ మరియు ఫేస్ బుక్ అంతటా మెటా ఏఐతో కొత్త భాషలలో పరస్పర సంభాషణలను చేయవచ్చు: హిందీ హిందీ-రోమనైజ్డ్ స్క్రిప్ట్, ఫ్రెంచ్, జర్మన్, ఇటాలియన్, పోర్చుగీస్ మరియు స్పానిష్ మరియు మరిన్ని రాబోతున్నాయి. వాట్సాప్ , ఇన్స్టాగ్రామ్ , మెసెంజర్ , ఫేస్ బుక్ మరియు మెటా. ఏఐ అంతటా మెటా ఏఐ తో, ప్రజలు తక్కువ సమయంలో ఎక్కువ పూర్తి చేయడానికి, సృజనాత్మక ఆలోచనలకు జీవం పోయడానికి మరియు వారి జ్ఞానాన్ని విస్తరించడానికి ఏఐ యొక్క శక్తిని పొందుతున్నారు. టాస్క్లను ఎలా ఎదుర్కోవాలి మరియు ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం నుండి ప్రేరణ , మార్గదర్శకత్వం అందించడం వరకు, మెటా ఏఐ ప్రజల రోజువారీ దినచర్యలను మెరుగుపరిచింది మరియు దానిపై ఆధారపడే సృజనాత్మక భాగస్వామిగా ఉంది. ఇది ప్రారంభం మాత్రమే మేము మీ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటున్నాము, మీ అనుభవాలను మెరుగుపరచడానికి ప్రతి రెండు వారాలకు మెటా ఏఐ ని అప్డేట్ చేస్తున్నాము మరియు మీరు సృష్టించడానికి, ప్రేరణ పొందేందుకు మరియు మరిన్ని చేయడంలో సహాయపడటానికి కొత్త ఫీచర్లను తీసుకురావడానికి వేగవంతంగా ఆవిష్కరణలను చేస్తున్నాము.

## ఛార్జ్ జోన్‌తో హ్యుందాయ్ మోటార్ ఇండియా భాగస్వామ్యం




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ భారత ప్రభుత్వం ఈవీ స్వీకరణ వ్యూహాలకు అనుగుణంగా భారతదేశం కోసం హెచ్ఎంఐఎల్ ఈవీ రోడ్మ్యాప్ను బలోపేతం చేయడానికి చార్జ్ జోన్‌తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. అవగాహన ఒప్పం దం ప్రకారం, చార్జ్‌జోన్ భారతదేశంలోని 100 హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్డీలర్షిప్లలో డిసి 60 కిలోవాట్ ఫాస్ట్ ఛార్జర్లను ఇన్స్టాల్ చేస్తుంది. హర్యానాలోని గురుగ్రామ్లోని హెచ్ఎంఐఎల్ ప్రధాన కార్యాలయంలో హెచ్ఎంఐఎల్ ఫంక్షన్ హెడ్ – కార్పొరేట్ ప్లానింగ్ మిస్టర్ జే వాన్ ర్యూ మరియు ఫౌండర్ సిఇఒ – చార్జ్ జోన్ శ్రీ కార్తికే హరియాని ఎంఓయుపై సంతకం చేశారు. వ్యూహాత్మక భాగస్వామ్యం భారతదేశంలో పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ అవస్థాపన విస్తరణకు సహాయపడటం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు నగరాలు మరియు హైవేలలోని డీలర్షిప్ల స్థానాలను పరిగణనలోకి తీసుకుని, ఈవీతో ఇంటర్సిటీ మరియు ఇంట్రాసిటీ ప్రయాణం కోసం ఈవీ వినియోగదారులందరికీ సౌకర్యాన్ని అందిస్తాయి.

## వ్యవసాయం మద్దతు ఘ్న కాస్పియన్ డెట్ క్రెడిట్ సౌకర్య





హైదరాబాద్, : కాస్పియన్ డెట్ (కాస్పియన్ ఇంపాక్ట్ ఇన్వెస్ట్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్) వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావాలకు వ్యతిరేకంగా స్థితిస్థాపకతను పెంచడానికి రూపొందించిన వినూత్న రుణ ఉత్పత్తిని ప్రారంభించింది. వ్యవసాయ రంగంలో వాతావరణ అనుకూల ఉత్పత్తులకు నిధులు సమకూర్చేందుకు మైక్రోఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్లను ఎనేబుల్ చేయడానికి ఈ రకమైన మొట్టమొదటి క్రెడిట్ సౌకర్యం ప్రత్యేకంగా రూపొందించబడింది. కాస్పియన్ డెట్ ఎండి సిఈఓ అవిషేక్ గుప్తా మాట్లాడుతూ, వ్యవసాయంలో వాతావరణ అనుకూలతకు తోడ్పడే రుణ సదుపాయాన్ని ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ కార్యక్రమం ద్వారా, వ్యవసాయాన్ని మరింత శీతోష్ణస్థితికి తట్టుకునేలా చేసే సాంకేతికతలను వేగవంతం చేయాలని మేము ఆశిస్తున్నాము. మైక్రోఫైనాన్స్ సంస్థలు మరియు టెక్నాలజీ ప్రొవైడర్లతో భాగస్వామ్యమై వెటెడ్ ఉత్పత్తులతో క్లైమేట్ స్మార్ట్ టెక్నాలజీలను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ ప్రోగ్రామ్ అటువంటి ఫైనాన్సింగ్ను అట్టడుగు స్థాయిలో అందుబాటులో ఉంచడం ద్వారా క్లైమేట్ స్మార్ట్ ఫైనాన్సింగ్లో మా ట్రాక్ రికార్డ్ అన్నారు.

## మొదటి త్రైమాసిక ఫలితాలను నివేదించిన సింజీన్

బెంగళూరు: సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఈరోజు తన మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. కార్యకలాపాల ద్వారా నివేదించబడిన ఆదాయం సంవత్సరానికి 2% క్షీణించి రూ. 790 కోట్లు. పన్ను తర్వాతి లాభం సంవత్సరానికి 19% క్షీణించి రూ. 76 కోట్లకు చేరుకుంది. సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జోనాథన్ హంట్ మాట్లాడుతూ, మొదటి త్రైమాసిక పనితీరు మా అంచనాలకు అనుగుణంగా విస్తృతంగా ఫ్లాట్గా ఉంది, ఇది మా రంగంపై ప్రభావం చూపిన యుఎస్ బయోటెక్లకు నిధుల క్షీణతను ప్రతిబింబిస్తుంది.

గత రెండు సంవత్సరాలు. అయితే, యుఎస్ బయోటెక్ నిధుల విలువ 2024 ప్రథమార్ధంలో గణనీయమైన మెరుగుదలని కనబరిచింది. సింజీన్ వృద్ధిలో గణనీయమైన వాటాను సంగ్రహించడానికి బలమైన స్థితిలో ఉంది రాబోయే నెలల్లో బయోటెక్ ఖర్చు. ఈ నిధులు ఔట్సోర్సింగ్ కార్యకలాపాల్లోకి రావడానికి కొంత సమయం పడుతుంది.

# 26 నుండి వన్‌ప్లస్ పాప్-అప్ ఈవెంట్లు




బెంగళూరు : గ్లోబల్ టెక్నాలజీ బ్రాండ్ అయిన వన్ప్లస్ ఇటీవలి సమ్మర్ లాంచ్ ఈవెంట్కు అనుగుణంగా అద్భుతమైన పాప్-అప్ ఈవెంట్లను హోస్ట్ చేయడానికి సిద్ధంగా ఉంది. వన్ ప్లస్ మెటాలెవర్స్ పేరుతో పాప్-అప్ ఈవెంట్లు బెంగళూరు మరియు హైదరాబాద్లో జరుగుతాయి. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఈవెంట్ వన్ప్లస్ ఇండియా కమ్యూనిటీకి కొత్తగా ప్రారంభించిన వన్ ప్లస్ నోర్డ్ 4 పరికరంలో ప్రత్యేకమైన ఫస్టుక్ని పొందడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. వన్ ప్లస్ మెటాలెవర్స్ జూలై 26 నుండి 28వ తేదీ వరకు ఉదయం 11 గంటలకు ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు బెంగళూరులోని ప్రముఖ వన్ ప్లస్ బైలెవార్డ్ హైదరాబాద్లోని వన్ప్లస్ నిజాం ప్యాలెస్లో జరుగుతుంది. వన్ ప్లస్ మెటాలెవర్స్ భారతదేశవ్యాప్త కమ్యూనిటీ మరియు టెక్ ఔత్సాహికులను లీనమయ్యే మరియు ఇంటరాక్టివ్ వాతావరణంలో ఒకచోట చేర్చడానికి రూపొందించబడింది. హాజరైనవారు వన్ ప్లస్ నుండి సరికొత్త ఆవిష్కరణలను అన్వేషించే అవకాశం ఉంటుంది, ఆ పాప్-అప్ ఈవెంట్లో పాల్గొనే ప్రఖ్యాత స్టాండ్అప్ కమెడియన్ కన్నన్ గిల్ వంటి ప్రఖ్యాత ప్రముఖుల ఉనికిని కూడా చూస్తుంది, ఆ తర్వాత శ్రీనిధి శెట్టి, జూలై 27న జరగనున్న ఈ వేడుకకు ప్రముఖ కెజిఎఫ్ సినీ నటి, అలాగే ప్రముఖ తెలుగు సినీ ప్రముఖురాలు శ్రీలీల జూలై 27నవన్ ప్లస్ నిజాం ప్యాలెస్ హైదరాబాద్లో హాజరుకానున్నారు. ఈవెంట్లో పరికరాలను కొనుగోలు చేసే ఎంపిక చేసిన కస్టమర్ల కోసం ఈ ప్రముఖ సెలబ్లువన్ ప్లస్ నోర్డ్ 4ని అన్బాక్స్ చేయడంలో కూడా సహాయపడతారు. ఈ పాప్-అప్ ఈవెంట్ను ఉద్దేశించి వన్ ప్లస్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ ఇషితా గ్రోవర్ ఇలా పంచుకున్నారు, వన్ ప్లస్ మెటాలెవర్స్ పాప్-అప్ ఈవెంట్ను బెంగళూరు మరియు హైదరాబాద్లో నిర్వహించడం పట్ల మేము సంతోషిస్తున్నాము, ఈ బ్రాండ్ను అనుభవించే ప్రత్యేక అవకాశాన్ని మా భారతీయ సమాజానికి అందిస్తోంది. కొత్త నోర్డ్ 4 పరికరం. ఈ ఈవెంట్ ఆవిష్కరణ పట్ల మా నిబద్ధత మరియు మా నమ్మకమైన సంఘం పట్ల మా అంకితభావానికి సంబంధించిన వేడుక. భారతదేశంలోని వన్ప్లస్ కమ్యూనిటీకి ఇది ఒక ఉత్తేజకరమైన క్షణం, మేము వన్ ప్లస్ అత్యాధునిక సాంకేతికతను అన్వేషించడానికి మరియు తాజా సాంకేతిక పరిణామాల పట్ల మా అభిరుచిని పంచుకోవడానికి కలిసి వచ్చామన్నారు.

# పిట్టి ఇంజనీరింగ్ - దక్షిణ్ ఫౌండ్రీల మధ్య ఒప్పందం



హైదరాబాద్ : పిట్టి ఇంజనీరింగ్ లిమిటెడ్ దక్షిణ్ ఫౌండ్రీ ప్రైవేట్ లిమిటెడ్మ రియు దాని వాటాదారులతో డిఎఫ్పిఎల్ 100% ఈక్విటీ షేర్ క్యాపిటల్ను ఛ 153.12 ఈక్విటీ విలువతో కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. కోట్లు. సముపార్జన ఖర్చులో వ్యాపార విలువ మరియు కొనుగోలు తేదీలో డిఎఫ్పిఎల్ వర్కింగ్ క్యాపిటల్ ఉంటాయి. 30 జూన్ 2024 నాటికి డిఎఫ్పిఎల్ సానుకూల నగదు మరియు బ్యాంక్ బ్యాలెన్స్ ఛ 42.71 కోట్లు మరియు నిల్ రుణాన్ని కలిగి ఉంది. ఖచ్చితమైన ఒప్పందంపై సంతకం చేసిన 15 రోజుల లోపు కొనుగోలును పూర్తి చేయాలని కంపెనీ ప్రతిపాదిస్తోంది. డిఎఫ్పిఎల్ డక్టైల్ ఐరన్, గ్రే ఐరన్, తక్కువ కార్బన్, అల్లాయ్ స్టీల్ గ్రేడ్లు మరియు సిమో ఐరన్ కాస్టింగ్లతో పాటు ప్యాటర్న్ మేకింగ్ వంటి వాల్యూ యాడెడ్ సర్వీస్లలో అధిక-నాణ్యత కాస్టింగ్ తయారీలో నిమగ్నమై ఉంది.

డిఎఫ్పిఎల్ బెంగళూరులోని హోస కోట్లో రెండు తయారీ కేంద్రాలను కలిగి ఉంది. డిఎఫ్పి ఎల్ సంవత్సరానికి 4200 టన్నుల స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉంది. పిట్టి ఇంజినీరింగ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అక్షయ్ ఎస్ పిట్టి మాట్లాడుతూ, డిఎఫ్పిఎల్ కొనుగోలు లిస్టెడ్ ఎంటిటీ మరియు దాని అనుబంధ కంపెనీల వ్యాపారంతో కలిసి ఉంటుంది. డిఎఫ్పిఎల్ మా ఉత్పత్తి సామర్థ్యాన్ని మరియు కార్యాచరణ శక్తిని పెంచుతుంది. ఈ సముపార్జన మా అకర్బన వృద్ధి వ్యూహంతో కూడా సమలేఖనం అవుతుంది.




టయోటా కిర్లోస్కర్ మోటార్‌కు ప్రతిష్టాత్మక

# ఈఈపిసి ఎక్స్‌పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు

బెంగళూరు : టయోటా కిర్లోస్కర్ మోటార్ ఇటీవల జరిగిన ఈఈపిసి ఇండియా (ఇంజినీరింగ్ ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) సదరన్ రీజియన్ ఎగుమతి అవార్డు వేడుకలో రెండు ప్రతిష్టాత్మక అవార్డులతో అత్యుత్తమ ఎగుమతి పనితీరుకు గుర్తింపు పొందింది. 2020-21లో ఇంజినీరింగ్ ఉత్పత్తుల్లో ఎగుమతి శ్రేష్ఠతను సాధించినందుకు మర్చంట్ ఎక్స్పోర్టర్ విభాగంలో 2019-20కి ఇంజిన్లు మరియు టర్బైన్లు వాటి భాగాలు - లార్జ్ ఎంటర్ప్రైజ్ అవార్డు మరియు గోల్డ్ ట్రోఫీని టికెఎంకి అందించారు. ఈ అవార్డులు భారతదేశం యొక్క ఇంజనీరింగ్ ఎగుమతులను అభివృద్ధి చేయడంలో సంస్థ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి.

ఈ అవార్డులను భారత ప్రభుత్వ వాణిజ్య శాఖ సంయుక్త కార్యదర్శి విమల్ ఆనంద్ అందించారు; అరుణ్ కుమార్ గరోడియా, ఛైర్మన్, ఈఈపిసి; శశి కిరణ్ లూయిస్, డిప్యూటీ రీజినల్ ఛైర్మన్, ఈఈపిసి; మరియు రామన్ రఘు, రీజనల్ ఛైర్మన్, ఈఈపిసి, పుదుచ్చేరిలో జరిగిన ఒక వేడుకలో. ఈఈపిసి ఇండియా అనేది భారత ప్రభుత్వ వాణిజ్యం పరిశ్రమల మంత్రిత్వ శాఖచే స్పాన్సర్ చేయబడిన ప్రధాన వాణిజ్యం మరియు పెట్టుబడి ప్రోత్సాహక సంస్థ. ఇది భారతీయ ఇంజనీరింగ్ రంగాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది

మరియు ప్రభుత్వం మరియు ఇంజినీరింగ్ కమ్యూనిటీ మధ్య కీలకమైన లింక్గా పనిచేస్తుంది. ఈఈపిసి ఎగుమతి ఎక్సలెన్స్ అవార్డులు వివిధ ఇంజినీరింగ్ ఎగుమతి కేటగిరీలలో వారి శ్రేష్టమైన పనితీరు కోసం సభ్యుల ఎగుమతిదారులను గుర్తించి వారికి రివార్డ్ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

# మాన్యుఫ్యాక్చరింగ్ ఫండ్‌ను ఆవిష్కరించిన ఇన్వెస్కో మ్యూచువల్

ముంబై: ఇన్వెస్కో మ్యుచువల్ ఫండ్ కొత్తగా ఇన్వెస్కో ఇండియా మ్యాన్యుఫాక్చరింగ్ ఫండ్ను ఆవిష్కరించింది. ఇది జూలై 25న ప్రారంభమై ఆగస్టు 8న ముగుస్తుంది. ఈ ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకమనేది తయారీ రంగ థీమ్పై ఆధారపడి ఉంటుంది. తయారీ రంగంలో వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకునేలా సంబంధిత రంగ సంస్థల ఈక్విటీ మరియు ఈక్విటీ ఆధారిత సాధనాల్లో 80-100 శాతం నిధులను ఇన్వెస్ట్ చేయడం ద్వారా పెట్టుబడుల వృద్ధికి ఈ ఫండ్ కృషి చేయనుంది. వివిధ మార్కెట్ క్యాపిటలైజేషన్లవ్యాప్తంగా పోర్ట్ఫోలియోలో సుమారు 50-60 షేర్ల ఉంటాయి. దీనికి నిఫ్టీ ఇండియా మాన్యుఫాక్చరింగ్ టీఆర్ఐ ప్రామాణికంగా ఉంటుంది. శ్రీ అమిత్ గణాత్రా, శ్రీ ధీమంత్ కొఠారీ దీనికి ఫండ్ మేనేజర్లుగా ఉంటారు. ఈ న్యూ ఫండ్ ఆఫర్లో (ఎన్ఎఫ్వో) కనీస పెట్టుబడి మొత్తం రూ. 1,000గా, అటుపై రూ. 1 గుణిజాల్లో ఉంటుంది. సిప్ రూపంలో కనీసం రూ. 500, అటుపైన రూ. 1 గుణిజాల్లో ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. యూనిట్ల కేటాయింపు తేదీ నుంచి 3 నెలల్లోగా వైదొలిగితే 0.50 శాతం ఎగ్జిట్ లోడ్ వర్తిస్తుంది. 3 నెలల తర్వాత నుంచి ఎటువంటి ఎగ్జిట్ లోడ్ విధించబడదు.

తయారీ రంగం కీలక పరివర్తన ముంగిట్లో ఉంది. దేశీయంగా పటిష్టమైన డిమాండ్, అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థలు సర్దుబాట్లకు లోనవుతుండటం, ద్రవ్యోల్బణం మరియు వడ్డీ రేట్లు స్థిరంగా ఉండటం, సానుకూల ప్రభుత్వ విధానాలు మొదలైనవి పరిశ్రమకు తోడ్పడుతున్నాయి. ఇలాంటి అంశాలన్నీ తయారీ పెట్టుబడులకు సంబంధించి భారత్‌ను ఒక ఆకర్షణీయమైన గమ్యస్థానంగా నిలుపుతున్నాయి అని ఈక్విటీస్ విభాగం హెడ్ మరియు ఫండ్ మేనేజర్ అమిత్ గణాత్రా తెలిపారు.

స్పాన్సర్‌షిప్ ఒప్పందాన్ని పొడిగించుకున్న

# మెల్బాట్ - సీచెమ్ మదురై పాంథర్స్ క్రికెట్ జట్టు




స్పోర్ట్స్ న్యూస్ పోర్టల్ మెల్బాట్ , ప్రఖ్యాత క్రికెట్ టీమ్ సీచెమ్ మదురై పాంథర్స్తో తమ స్పాన్సర్షిప్ ఒప్పందాన్ని ఒక సంవత్సరం పాటు పొడిగించుకున్నాయి. కాంట్రాక్ట్ నిబంధనల ప్రకారం, సీచెమ్ మదురై పాంథర్స్ టైటిల్ స్పాన్సర్గా మెల్బాట్ వ్యవహరిస్తుంది. దాని లోగో క్లబ్ జెర్సీ ముందు భాగంలో ఉంటుంది. జట్టు ఆటగాళ్లు ఆటోగ్రాఫ్ చేసిన కిట్లు మరియు మ్యాచ్ టిక్కెట్ల కోసం లాటరీలు నిర్వహించడం, అలాగే సీచెమ్ మదురై పాంథర్స్ ఆటగాళ్లతో అభిమానుల సమావేశాలను నిర్వహించే హక్కును కూడా మెల్బాట్ కలిగి ఉంది. సీచెమ్ మదురై పాంథర్స్తో మా స్పాన్సర్షిప్ ఒప్పందం పొడిగింపు భారతదేశంలో క్రీడలకు మద్దతు ఇవ్వాలనే మా వ్యూహానికి పూర్తి అనుగుణంగా ఉంది. గత సీజన్లో , మా భాగస్వాములు తమిళనాడు ప్రీమియర్ లీగ్ ఫైనల్కు చేరుకున్నారు. ఈ సీజన్లో కూడా మంచి ఫలితాలు వస్తాయని మేము ఆశిస్తున్నాము అని మెల్బాట్ ప్రతినిధి చెప్పారు. మా విశ్వసనీయ భాగస్వామి అయిన మెల్బాట్తో ఒప్పందాన్ని పొడిగించడం మాకు సంతోషంగా ఉంది. ఈ ఒప్పందం మేము నూతన శిఖరాలు చేరుకోవటంలో సహాయపడుతుందని , అభిమానులు తామిష్టపడే ఆటకు మరింత చేరువ కావడానికి సహాయపడుతుందని మేము ఆశిస్తున్నాము, అని మధురై పాంథర్స్ ప్రతినిధి అన్నారు.

డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్

# బస్ బిజినెస్ హెడ్‌గా అందముత్తు పొన్నుస్వామి

డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ , డైమ్లర్ ట్రక్ ఏజీ (డైమ్లర్ ట్రక్) పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ కాగా, జులై 1, 2024 నుంచి జారీలోకి వచ్చేలా బస్ బిజినెస్ హెడ్గా అందముత్తు పొన్నుసామిని నియమిస్తున్నట్లు ప్రకటించింది. అందముత్తు పొన్నుస్వామి 2011లో డీఐసీవీతో తన ప్రయాణాన్ని ప్రారంభించగా, ఆటోమోటివ్ (ప్యాసింజర్ మరియు కమర్షియల్ వెహికల్) పరిశ్రమలో కార్యకలాపాల నిర్వహణలో ప్రత్యేకతలతో 35 ఏళ్లకు పైగా అనుభవాన్ని కలిగి ఉన్నారు. డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ సత్యకం ఆర్య మాట్లాడుతూ, భారతదేశంలో బస్ పరిశ్రమ సుస్థిర వృద్ధిని సాధిస్తోంది. ఈ మధ్య కాలంలో వృద్ధి సాధిస్తున్న వాణిజ్య వాహనాల ) పరిశ్రమ పరిమాణంలో కీలక భాగం అయ్యేందుకు సిద్ధంగా ఉండగా, ఇందులో బస్సుల విభాగం ఒక కీలక పాత్రను పోషిస్తోంది. మా వ్యాపారంలో భాగమైన బస్సు వ్యాపారాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడంలో మా సంస్థలో అత్యంత సమర్థుడైన వ్యక్తి అందముత్తు. మా ఉత్పత్తి ఆవిష్కరణ, కార్యాచరణ శ్రేష్ఠతపై దృష్టి సారిస్తూ వ్యూహాత్మక కార్యక్రమాల అభివృద్ధితో బస్సు వ్యాపారాన్ని ఆయన ముందుకు తీసుకువెళతారని నాకు నమ్మకం ఉంది అని ధీమా వ్యక్తం చేశారు. తన నియామకం గురించి డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ బస్ బిజినెస్ హెడ్ అందముత్తు పొన్నుసామి మాట్లాడుతూ, డీఐసీవీలో బస్సు వ్యాపారానికి అధికారిగా ఎంపిక కావడాన్ని నేను గౌరవంగా భావిస్తున్నాను.

మా గ్లోబల్ డీఎన్ఏ మరియు మేము ఇక్కడ నిర్మించిన బలమైన పునాదితో, గత దశాబ్దంలో డీఐసీవీలో, మేము ఈ ఉత్తేజకరమైన వృద్ధి కాలాన్ని నావిగేట్ చేస్తున్నప్పుడు, బస్సు పరిశ్రమలో గణనీయమైన వృద్ధిని సాధిస్తామని మరియు పరిశ్రమలో కొత్త బెంచ్మార్క్లను నెలకొల్పుతామని నేను విశ్వసిస్తున్నాను. మా పోటీతత్వానికి మరింత పదును పెట్టడం, స్థిరమైన అభివృద్ధికి దోహదపడడం నా ప్రాధాన్యత. భారత్ బెంజ్ బస్సులు, మరియు మా వినియోగదారులు మరియు వాటాదారులకు విలువను అందజేస్తాయి అని పేర్కొన్నారు.

గత దశాబ్దంలో, డీఐసీవీ వాణిజ్య వాహన పరిశ్రమలో భద్రత మరియు సామర్థ్యం కోసం ఉన్నత ప్రమాణాలను నెలకొల్పింది. పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న యాజమాన్యం ఖర్చులను తగ్గించే అంశంలో గుర్తింపు దక్కించుకుంది. భారత్ బెంజ్ బస్సులు విశ్వసనీయత, సౌకర్యం మరియు భద్రతకు పర్యాయపదంగా మారాయి.

అదే విధంగా 2023లో, కంపెనీ ఒక్క ఏడాదిలోనే 1,000కి పైగా పూర్తి-నిర్మిత బస్సులను విడుదల చేసింది. ఇది సంస్థ శ్రేష్ఠతకు, మార్కెట్లో పెరుగుతున్న డిమాండ్లను పరిష్కరించే సామర్థ్యాన్ని చూపుతుంది. భారత్ బెంజ్ బ్రాండ్ ఫోకస్ రవాణా రంగంలో స్థిరమైన అభివృద్ధికి దోహదపడుతుండగా, అత్యుత్తమ ప్రయాణ అనుభవాన్ని నిర్ధారించే అత్యుత్తమ-నాణ్యత ఉత్పత్తులను అందించడంపైనే ఉంది. అన్నారు.



బ్రాండ్ వెల్కమ్ హోటల్స్‌ని

# వృద్ధి చేస్తున్న ఐటిసి


న్యూఢిల్లీ, : దేశంలోని ప్రముఖ హాస్పిటాలిటీ చైన్ ఐటిసి హోటల్స్, విశిష్ట బ్రాండ్ వెల్కమ్హోటల్ క్రింద తన 25వ ప్రాపర్టీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించినందున దాని వృద్ధి పథంలో గణనీయమైన మైలురాయిని సాధించింది. కర్నాటకలోని వెల్కమ్హోటల్ బెలగావి యొక్క ల్యాండ్మార్క్ ప్రారంభం, ఐటిసి హోటల్స్ యొక్క బలమైన ఆస్తి-హక్కు విస్తరణ వ్యూహానికి నిదర్శనం మరియు అసాధారణమైన సేవ మరియు ఆతిథ్యాన్ని స్థిరంగా అందజేస్తూ విభిన్న మార్కెట్ డిమాండ్లకు అనుగుణంగా బ్రాండ్ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. బ్రాండ్ వెల్కమ్హోటల్ గణనీయమైన వృద్ధిని సాధించింది, భారతదేశ ఆతిథ్య రంగంలో ప్రముఖ ఆటగాడిగా స్థిరపడింది. ఐటిసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ అనిల్ చద్దా ఇలా అన్నారు, వెల్కమ్హోటల్ బ్రాండ్ విస్తరణ ఐటిసి హోటల్లకు ఒక ముఖ్యమైన విజయం. వెల్కమ్హోటల్ అనేది కొత్త యుగపు ప్రయాణీకుల కీలకమైన లీనమయ్యే అనుభవాలను పొందుతుంది. కొండల నుండి బీచ్లు మరియు ఎడారుల వరకు ఉన్న ప్రదేశాలలో ఉంటుంది. నగరాలకు, వెల్కం హోటల్ బ్రాండ్ క్రింద మరిన్ని ప్రాపర్టీలను ప్రారంభించడం మరియు సంతకం చేయడం అనేది మా బ్రాండ్ మరియు సేవలను మా 25వ ప్రాపర్టీ అయిన వెల్కమ్హోటల్ బెలగావితో పాటు టైర్-2 మార్కెట్లకు తీసుకువెళ్లడానికి ఐటిసి హోటల్స్ అసెట్ రైట్ గ్రోత్ స్ట్రాటజీతో సమలేఖనం చేయబడింది అసమానమైన హాస్పిటాలిటీ అనుభవాలను సృష్టించేందుకు మా ప్రయత్నం, విలాసవంతమైన మరియు పర్యావరణానికి అనుగుణంగా ఉండేటటువంటి బసను మేము ఆస్వాదిస్తామన్నారు.

## జిఎంఆర్ ఏరోసిటీలో హైబ్రిడ్ వర్కింగ్ వర్క్‌స్పేస్




హైదరాబాద్: స్పేస్లు మరియు రెగస్తో సహా బ్రాండ్లతోహైబ్రిడ్ వర్కింగ్ సొల్యూషన్లను అందించే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొవైడర్ అయినఇంటర్నేషనల్ వర్క్ స్పేస్ గ్రూప్, హైదరాబాద్లో సరికొత్త, అత్యాధునికసౌకర్యవంతమైన వర్క్ స్పేస్ ను ప్రారంబించింది. జిఎంఆర్బిజినెస్ పార్క్లో ఉన్న ఈ కొత్త కేంద్రం నగరంలో ప్రీమియం ఫ్లెక్సిబుల్ వర్కింగ్స్పేస్ లకు పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి ఎంతగానో దోహదపడుతుంది. హైదరాబాద్ అంతటా హైబ్రిడ్ వర్క్ యొక్క స్వీకరణ వేగంగా వేగవంతం కావడంతో, ఐడబ్ల్యుజి యొక్కకో-వర్కింగ్ ప్రదేశాలు మరియు ఫ్లెక్స్ ప్రదేశాలలో స్థలం కోసం ఎంక్వైరీల సంఖ్యగణనీయంగా పెరిగింది మరియు ఈ పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి ఈ కొత్త ఓపెనింగ్సహాయపడుతుంది. కంపెనీ విస్తరణ ప్రణాళికలు, దేశంలోని ప్రధానవ్యాపార ప్రదేశాలకు అత్యాధునిక సౌకర్యాలను తీసుకురావాలనే లక్ష్యంతో ఈ స్పేస్ నుప్రారంభించింది. హైదరాబాద్ యొక్క ప్రధాన కార్యాలయ జిల్లాగా, జిఎంఆర్ఏరోసిటీలోని జిఎంఆర్ బిజినెస్ పార్క్ బహిరంగ ప్రదేశాలు, ఫుడ్ కోర్టు, జిమ్లు, బ్యాంకులు మరియు ఆన్-సైట్అంబులెన్స్ సేవలతో సహా సమగ్ర సౌకర్యాలతో ఆధునిక, స్థిరమైన వ్యాపారవాతావరణాలకు ప్రామాణికాన్ని ఏర్పరుస్తుంది. ఈ వ్యూహాత్మక స్థానం దక్షిణ హైదరాబాద్జిల్లాలో వ్యాపారాలు గుర్తించదగిన చిరునామాను పొందడానికి కూడా వీలు కల్పిస్తోంది.జిఎంఆర్ ఏరోసిటీ వ్యాపారాలకు స్థిరమైన పర్యావరణ వ్యవస్థను అందిస్తుంది, ఇది నిరంతరకార్యకలా పాలను ప్రారంభించడంలో సహాయపడటానికి మౌలిక సదుపాయాలు మరియు విస్తృత శ్రేణిమద్దతు సేవల ద్వారా నిర్వచించబడింది. పని యొక్క సమకాలీన ప్రమాణాలను ఉదహరించడంద్వారా, మరియు కొత్త మరియు స్థాపించబడిన సంస్థల కలయికగా, జిఎంఆర్ బిజినెస్పార్క్ లోని కొత్త రెగస్ వర్క్ స్పేస్ అవకాశాల ప్రపంచానికి గేట్ వేగా పని చేస్తుందిమరియు వ్యాపార విజయానికి అనుకూలమైన సమగ్ర వాతావరణాన్ని అందిస్తుంది. త్వరలోఉద్యోగులు, వారి కుటుంబాలు కూడా జీఎంఆర్ ఏరోసిటీ రాబోయే హై-స్ట్రీట్రిటైల్ అనుభవాలను ఆస్వాదించనున్నాయి, టాప్ ఎఫ్ అండ్ బిమరియు ఫ్యాషన్ బ్రాండ్లను కలిగి ఉంటాయి. ఐడబ్ల్యుజి కంట్రీ మేనేజర్ ఇండియా మరియు వైస్ప్రెసిడెంట్ (సేల్స్) హర్ష్ లాంబా మాట్లాడుతూ, హైదరాబాద్ లో మాకొత్త రెగస్ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా మా విస్తరణను ప్రకటించడానికి మేముసంతోషిస్తున్నాము. వ్యాపార కేంద్రంగా, జిఎంఆర్ ఏరోసిటీహైదరాబాద్ విస్తరణకు మరియు వ్యాపారాలకు ఉత్తమమైన హైబ్రిడ్ వర్క్ స్పేస్ లనుఅందించడానికి సరైన ప్రదేశం. ఆధునిక వర్క్ స్పేస్ లకు డిమాండ్ నిరంతరం పెరుగుతున్నందున, ఈ కొత్త కార్యాలయస్థలాన్ని ప్రారంభించడం గొప్ప నగరమైన హైదరాబాద్ లో మా పాదముద్రను మరింత బలోపేతంచేస్తుంది, అదే సమయంలో ప్రతి పరిమాణంలోని వ్యాపారాలకు ఆర్థిక మరియువ్యూహాత్మక విలువను జోడిస్తుంది. ఈ కొత్త రేగస్ సెంటర్ లో మా కస్టమర్లు మరింతగొప్ప విజయాన్ని సాధిస్తారని మేము విశ్వసిస్తున్నాము.

## ఫ్లిప్‌కార్ట్‌తో థామ్సన్ బ్రాండ్ ల్యాప్‌టాప్‌ల ఆవిష్కరణ




52 దేశాలలో ఉనికిని కలిగి ఉన్న వినియోగదారు ఎలక్ట్రానిక్స్లో గ్లోబల్ లీడర్గా ఉన్న థామ్సన్, ఫ్లిప్కార్ట్లో అందుబాటులో ఉండేలా విభిన్న శ్రేణి ల్యాప్టాప్లను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రయోగంలో ఇంటెల్ కోర్ ఐ3, ఐ5 మరియు ఐ7 12వ తరం ప్రాసెసర్లు (మరియు త్వరలో 13వ తరం)తో సహా ఇంటెల్ సెలెరాన్ ద్వారా ఆధారితమైన విస్తృత శ్రేణి మోడల్లు ఉన్నాయి, ఇందులో అధునాతన కంప్యూటింగ్ టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఉంది. థామ్సన్ యొక్క కొత్త శ్రేణి ల్యాప్టాప్లు అధిక పనితీరుతో స్థోమతను మిళితం చేస్తాయి, విద్యార్థులు మరియు రోజువారీ వినియోగదారుల నుండి నిపుణులు మరియు సాంకేతిక ఔత్సాహికుల వరకు విస్తృత శ్రేణి వినియోగదారులకు అందించబడతాయి.

కేవలం ఛ14,990/- నుండి మొదలవుతుంది, ఈ ల్యాప్టాప్లు బ్యాంకును విచ్ఛిన్నం చేయకుండా వివిధ అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. థామ్సన్ కంప్యూటింగ్ యొక్క గ్లోబల్ జనరల్ మేనేజర్, పేరి క్రాస్నోవ్స్కి మాట్లాడుతూ భారతదేశంలో ప్రారంభించడం మా వినియోగదారులకు అజేయమైన ధరలకు అత్యుత్తమ ఉత్పత్తులను అందించడానికి మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. థామ్సన్ యొక్క కొత్త శ్రేణి ల్యాప్టాప్లు భారతదేశంలోని మా కస్టమర్ల నుండి మంచి ఆదరణ పొందగలవని మేము విశ్వసిస్తున్నాము. మా కొత్త ల్యాప్టాప్లు విద్యార్థుల నుండి నిపుణుల వరకు భారతీయ వినియోగదారుల యొక్క విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడ్డాయన్నారు.

# 317 జీవోపై సబ్ కమిటీ సమావేశం

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 317 జీవోపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ గత సమావేశం లో తీసుకున్న నిర్ణయాల మేరకు పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదిక అందజేయాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. శుక్రవారం హైదరాబాద్ లోని డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటీ జరిగింది. ఈ క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొన్ని ప్రభుత్వ శాఖలు పూర్తి సమాచారం అందించినా..మరికొన్ని శాఖల నుండి 317 జీవో బాధిత ఉద్యోగులకు సంబంధించిన నిర్దిష్టమైన సమాచారం రావాల్సి ఉందని క్యాబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. 317 జీవో కింద వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన మీదట 30 నుండి 40 శాతం మంది ఉద్యోగులు చేసుకున్న దరఖాస్తులు పునరావృత్తం అయినట్టు క్యాబినెట్ సబ్ కమిటీ గుర్తించింది. క్యాబినెట్ సబ్ కమిటీ 317 జీవో వెసులుబాటుకు ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలానే ఉద్దేశానికి వ్యతిరేకంగా కొంత మంది ఈ వెసులుబాటును ఉపయోగించుకొని వారి వారి సొంత జిల్లాకు పోవాలనే ప్రయత్నం లో కమిటీ దృష్టికి తెచ్చారు. ఎవరికైతే 317 జీవోలో అన్యాయం జరిగిందో వారికి న్యాయం చేయాలనే సంకల్పంతో వారిని గుర్తించి వారి వివరాలను త్వరలో కమిటీకి అందజేయాలని అధికారులను క్యాబినెట్ సబ్ కమిటీ ఆదేశించిం ది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం,జీఏడి ముఖ్య కార్యదర్శి మహేష్ కుమార్ ఎక్కా దత్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా,శివశంకర్ పిఆర్ సి చైర్మన్, పోలీస్ రికట్మెంట్ బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా, ప్రిన్సిపల్ సెక్రెటరీ నదిమ్,లా సెక్రెటరీ తిరుపతి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ దేవసేన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఇంటర్మీడియట్ బోర్డ్ డైరెక్టర్ శృతి ఓజా,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని, సోషల్ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, విద్యా శాఖ సంచాలకులు వెంకట నరసింహారెడ్డి, బూసని వెంకటేశ్వరరావు తదితర వివిధ శాఖల ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



### కార్గిల్ 25వ విజయ్ దివస్

# పాకిస్తాన్ కుట్రలు తిప్పికొడతాం

**● చరిత్ర నుంచి పాక్ గుణపాఠాలు నేర్చుకోలేదు ● పాకిస్తాన్‌కు మోడీ స్ట్రాంగ్ వార్నింగ్**

**● సైనికుల త్యాగాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది : మోడీ**



లద్దాఖ్: గత చరిత్ర నుంచి పాకిస్థాన్ ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ దుయ్యబట్టారు. ఉగ్రవాదాన్ని అణచివేసి శత్రువులకు దీటైన బదులిస్తామని హెచ్చరించారు. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ. కార్గిల్ 25వ విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్పై విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి (పాక్ సైన్యాన్ని ఉద్దేశిస్తూ) నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి.. శత్రువులకు తగిన జవాబిస్తాయి అని మోడీ పాక్కు హెచ్చరించారు.

కార్గిల్ యుద్ధానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతోంది అని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణపనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్గా తొలి బ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్ను 15,800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు, సైనిక సామగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడనుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనుంది.

**పాతికేళ్ల నాటి మోడీ ఫొటోలు వైరల్**

కార్గిల్ యుద్ధం సమయంలో మోదీ అక్కడి యుద్ధ వీరులతో ముచ్చటించిన పలు ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.కార్గిల్ 25వ విజయ దివస్ను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం లద్దాఖ్లోని ద్రాస్లోని కార్గిల్ వార్ మెమోరియల్ను సందర్శించారు. కార్గిల్ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో యుద్ధ సమయంలో కార్గిల్ను సందర్శించిన మోడీకి సంబంధించిన పాత చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. వాటిలో మోడీ కార్గిల్ను సందర్శించి అక్కడి యుద్ధ వీరులతో మాట్లాడుతున్న ఫొటోలు నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి.

1999లో కార్గిల్ యుద్ధం జరుగుతున్న సమయంలో నరేంద్ర మోదీ భాజపా ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అప్పట్లో ఆయన సైనికుల కోసం నిత్యావసర వస్తువులు తీసుకొని హెలికాప్టర్లో యుద్ధ భూమికి వెళ్లారు. యుద్ధంలో గాయపడిన సైనికులను కలిసి వారి త్యాగాన్ని కొనియాడారు. నేడు(శుక్రవారం) 25వ కార్గిల్ విజయ దివస్ జరుపుకొంటున్న సమయంలో అప్పటి సైనికులతో మోడీ తీసుకున్న ఫొటోలు ప్రస్తుతం వైరలవుతున్నాయి.

కార్గిల్ విజయ దివస్ అంటే..

1999లో పాకిస్థాన్ సైనికులు భారత భూ భాగంలోకి చొరబడ్డారు. దీంతో వారిని తిప్పికొట్టడానికి భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. యుద్ధభూమిలో పాక్తో భీకరంగా పోరాడిన భారత్ జులై 4న టైగర్ హిల్పై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసింది. ఆపరేషన్ విజయ్ విజయవంతమైనట్లుగా జులై 26న భారత సైన్యం ప్రకటించింది. యుద్ధంలో పాకిస్థాన్పై భారత్ సాధించిన విజయానికి గుర్తుగా ఏటా జులై 26ను కార్గిల్ విజయ దివస్‌గా జరుపుకొంటున్నాం.

# కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ..

**● చెప్పులు కుట్టే వ్యక్తితో రాహుల్ ముచ్చట్లు ● సాధక బాధకాలు అడిగి తెలుసుకున్న రాహుల్ ● సుల్తాన్‌పూర్‌లో రాహుల్ గాంధీ పర్యటన**

**● తనవంతు సాయం అందిస్తానని భరోసా ఇచ్చిన రాహుల్**



లక్నో: లోక్సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్గాంధీ ఇవాళ ఉత్తరప్రదేశ్లోని సుల్తాన్పూర్లో పర్యటించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ 2018 లో రాహుల్పై పరువు నష్టం కేసు నమోదైంది. ఈ విచారణకు శుక్రవారం ఉదయం సుల్తాన్ పూర్ కోర్టులో స్వయంగా విచారణకు రాహుల్ గాంధీ హజరయ్యారు. ఇప్పటికే ఇదే కేసులో రాహుల్కు కోర్టు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. రాహుల్ను వేధించేందుకే బీజేపీ అక్రమ కేసులు పెట్టిందని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుల్తాన్పూర్లో పర్యటించిన రాహుల్ గాంధీ.. ఓ వీధిలో చెప్పులు కుట్టే కొట్టు దగ్గర ఆగారు. ఆ కొట్టు ముందు కూర్చుని అక్కడ చెప్పులు కుడుతున్న వ్యక్తితో కాసేపు ముచ్చటించారు. అతని సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అతనికి తన వంతుగా ఆర్థిక సాయం చేస్తానని భరోసా ఇచ్చారు.

### జూమ్ కాల్‌లో 1.64 లక్షల మంది

# 16 కోట్ల విరాళాలు

**● కమలా హారిస్ సరికొత్త రికార్డ్ ● జూమ్ వేదికగా డెమోక్రటిక్ పార్టీ విరాళాల సేకరణ ● కమలాహారిస్‌కు మద్దతుగా వైట్ విమెన్: ఆన్సర్ ది కాల్**



వాషింగ్టన్: జూమ్ కాల్లో కమలాహారిస్ రికార్డు సృష్టించారు. ఆమెకు మద్దతుగా విరాళాల సేకరణ కోసం చేపట్టిన ఈ కాల్లో ఏకంగా 1.64 లక్షల మంది పాల్గొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరఫున అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలాహారిస్ పోటీ దాదాపు ఖరారైనట్లే. ఈ క్రమంలోనే ఆమెకు ప్రజల నుంచి విస్తృతస్థాయిలో మద్దతు లభిస్తోంది. గురువారం రాత్రి (అమెరికా కాలమానం ప్రకారం) హారిస్ కోసం నిర్వహించిన ఓ జూమ్ కాల్లో మహిళలు రికార్డు స్థాయిలో పాల్గొన్నారు. 90 నిమిషాల కంటే తక్కువ సమయం జరిగిన ఈ కాల్లోనే ఆమెకు 2 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.16కోట్లుకు పైమాటే)కు పైగా విరాళాలు అందడం విశేషం.కమలాహారిస్కు మద్దతుగా వైట్ విమెన్: ఆన్సర్ ది కాల్ పేరుతో జూమ్ వేదికగా ఈ విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు గంటన్నర పాటు సాగిన ఈ కాల్లో ఏకంగా 1.64 లక్షల మంది పాల్గొన్నారు. ఇందులో సామాన్య మహిళలతో పాటు ప్రముఖ సింగర్ పింక్ (అలిసియా మూరె), నటి కాన్ని బ్రిటన్, కమెడియన్ కరోల్ లీఫ్ వంటి ప్రముఖులు కూడా ఉన్నారు. పాప్ స్టార్ పింక్ తన విమానం నుంచి ఈ కాల్కు హాజరయ్యారు. తొలుత, కమెడియన్ కరోల్ లీఫ్ 5 లక్షల డాలర్ల విరాళాన్ని ప్రకటించగా.. ఆ వెంటనే విరాళాలు పోటెత్తాయి. జూమ్ కాల్ చరిత్రలోనే అతిపెద్ద గ్రూప్ కాల్ ఇదే కావడం విశేషం. ఇటీవల కమలా హారిస్ కోసం రెండుసార్లు ఇలాంటి జూమ్ ఫండ్ రైజింగ్ కాల్స్ నిర్వహించారు. తొలి కాల్లో 44వేల మంది నల్లజాతి మహిళలు పాల్గొని 1.5 మిలియన్ డాలర్లకు పైగా విరాళాలు అందించారు. ఆ తర్వాత 50వేల మంది నల్లజాతి పురుషులతో నిర్వహించిన కాల్లో 1.3 మిలియన్ డాలర్ల విరాళాలు వచ్చాయి.

# చర్చకు సిద్ధమేనన్న కమలాహారిస్

**● అప్పటి వరకు వద్దన్న ట్రంప్ ● కమలాహారిస్‌కు ఒబామా దంపతుల మద్దతు**

**● మద్దతునిస్తున్నందుకు గర్వపడుతున్నామని ప్రకటన ● ఎన్నికల్లో మీ కోసం పనిచేస్తాం**



వాషింగ్టన్: మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహ్యారిస్ ప్రకటించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హారిస్ కు అన్నివైపుల నుంచి మద్దతు దక్కుతోంది. ఈ తరుణంలో ఆమె తన ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్ను ఎదుర్కొనేందుకు సంసిద్ధులవుతున్నారు. ఆయనతో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని తాజాగా వెల్లడించారు. కానీ ట్రంప్ మాత్రం అందుకు అంగీకరించలేదు. డెమోక్రాట్లు తమ అధ్యక్ష అభ్యర్థిని అధికారికంగా నిర్ణయించేవరకు వేచి చూస్తానని వెల్లడించారు.

మీరు డిబేట్ గురించి నన్ను పలుమార్లు ప్రశ్నలు అడుగుతున్నారు. ట్రంప్తో డిబేట్కు నేను సిద్ధమే అని హారిస్ మీడియాకు వెల్లడించారు. ఆయన గతంలో చర్చకు సిద్ధమేనని, ఇప్పుడు మాత్రం వెనకడుగు వేస్తున్నారన్నారు. డెమోక్రటిక్ పార్టీలో గందరగోళం కొనసాగుతోన్న తరుణంలో వారు అధికారికంగా తమ అధ్యక్ష అభ్యర్థిని ప్రకటించేవరకు డిబేట్ తేదీ గురించి వెల్లడించలేం అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గత నెల 27న జరిగిన టీవీ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమోక్రాట్ల అభ్యర్థి బైడెన్ మధ్య జరిగిన సంవాదాన్ని ప్రపంచమంతా ఆసక్తిగా గమనించింది. ఈ చర్చలో ఇరువురు నేతలు ఒకరిపై ఒకరు తీవ్రంగా విమర్శలు చేసుకున్నప్పటికీ ట్రంప్దే పైచేయిగా కనిపించింది. దాంతో బైడెన్కు సొంత పక్షం నుంచి విమర్శలు ఎదురయ్యాయి. ఈనేపథ్యంలో ఆయన అధ్యక్ష రేసు నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో డెమోక్రటిక్ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు కావాల్సిన మద్దతు హారిస్కు దక్కుతోంది.

అభ్యర్థి ఎంపిక ప్రక్రియను వచ్చేనెల 1వ తేదీ నుంచి వర్చువల్గా ప్రారంభించి 7వ తేదీ నాటికి పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత షికాగోలో 19 నుంచి 22 వరకూ జరిగే పార్టీ సదస్సులో అధికారికంగా అభ్యర్థికి ఆమోదం తెలుపుతారు. మరోవైపు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఇటీవల మిల్వాకీలో జరిగిన పార్టీ జాతీయ సదస్సులో ప్రతినిధులంతా ఆయన అభ్యర్థిత్వాన్ని సమ్మతించారు. అదే సమయంలో ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జె.డి.వాన్స్ పేరును ట్రంప్ ప్రకటించారు.

నేనున్నా కదా.. పిల్లలు లేని మహిళ అని ఎలా అంటారు..?

పిల్లలు లేనివారంటూ అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ను ఉద్దేశించి అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి జేడీ వాన్స్ గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. దాంతో హారిస్కు అన్నివర్గాల నుంచి మద్దతు దక్కుతోంది. దీనిపై తన సవతి కుమార్తె ఎల్లా ఎంహాఫ్ స్పందించిన తీరు ఆకట్టుకుంటోంది. 2021లో జేడీ వాన్స్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. పిల్లలు లేని స్త్రీల దైనందిన జీవితం దయనీయంగా ఉంది. వారు దేశాన్ని కూడా అలాగే దయనీయంగా మార్చాలని అనుకుంటారు. ఇది వాస్తవం. కమలా హారిస్నే చూడండి. డెమోక్రాట్ల భవిష్యత్తును పిల్లలు లేని వ్యక్తులు నియంత్రిస్తున్నారు. దేశానికి సంబంధించి ప్రత్యక్ష వాటా లేని ఇలాంటి వ్యక్తుల చేతిలో అధికారాన్ని పెట్టడంలో అర్థం లేదు అని వాన్స్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కమలాహారిస్ భర్త పేరు డగ్లస్ ఎంహాఫ్. డగ్లస్, కెర్స్టిన్కు జన్మించిన పిల్లలే కోలె, ఎల్లా. వారికి కమలతో అనుబంధం ఉంది. దానిని ఉద్దేశించి ఎల్లా స్పందించారు. కోలె, నేను ఉండగా మీరు పిల్లలు లేనివారు ఎలా అవుతారు..? నా ముగ్గురు పేరెంట్స్ను నేను ప్రేమిస్తున్నాను అని ఇన్స్టా స్టోరీస్లో రాసుకొచ్చారు. ఎల్లా తల్లి కెర్స్టిన్ కూడా వాన్స్ వ్యాఖ్యలను ఖండించిన సంగతి తెలిసిందే. గత పదేళ్లుగా నా పిల్లలు టీనేజ్ వయసులో ఉన్నప్పటినుంచి మాతో పాటు కమల కూడా వారి బాధ్యతలు చూస్తున్నారు. వారిని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటున్నారు. ఈ కుటుంబంలో ఆమె కూడా ఉన్నందుకు సంతోషంగా ఉంది అని వాన్స్కు కౌంటర్ ఇచ్చారు.

# భారత్ ఆధ్వర్యంలో క్వాడ్ సదస్సుకు హాజరుకానున్న జో బైడెన్

**బైడెన్ పాల్గొంటారని వైట్ హౌస్ ప్రకటన**

వాషింగ్టన్: భారత్ ఆధ్వర్యంలో క్వాడ్ సదస్సులో పాల్గొనేందుకు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కట్టుబడి ఉన్నారని శ్వేతసౌధం ప్రకటించింది. దేశ విదేశాంగ విధానం, జాతీయ భద్రతను అధ్యక్షుడు ముందుకుతీసుకెళ్లేందుకు యత్నిస్తున్నారని పేర్కొంది. భారత్ ఆధ్వర్యంలో ఈ ఏడాది జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు హాజరయ్యేందుకు జోబైడెన్ ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారని శ్వేత సౌధం స్పష్టం చేసింది. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సదస్సు భారత్లో జరగాల్సి ఉంది. ఇప్పటికే దీనిని అమెరికా విజ్ఞప్తి మేరకు న్యూదిల్లీ రీషెడ్యూల్ చేసిన విషయం తెలిసిందే. బైడెన్ ఈసారి ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తేలిపోయింది. దీంతో ఆయన షెడ్యూల్లో గతంలో ఎన్నడూ లేనన్ని అవకాశాలున్నాయి. ఈ అవకాశాన్ని వాడుకొని ఆయన విదేశాంగ విధానం అజెండా, జాతీయ భద్రతావకాశాలను ముందుకుతీసుకెళ్లాలన్న అంశంపై మేం అన్వేషణ చేస్తున్నాం. ఇప్పుడే చెప్పేందుకు నా వద్ద షెడ్యూల్ ఏమీ లేదు. వేచి చూడండి అని శ్వేతసౌధం నేషనల్ సెక్యూరిటీ కమ్యూనికేషన్ సలహాదారు జాన్ కిర్బీ పేర్కొన్నారు. 2020 నుంచి క్వాడ్ సదస్సులు వర్చువల్ విధానంలో జరుగుతున్నాయి. ఈ ఏడాది మాత్రం భారత్లో నిర్వహించాలని భావిస్తున్నారు. ఉక్రెయిన్, గాజాలో యుద్ధం కొనసాగుతుండటం.. పర్యావరణ అంశాలు కొలిక్కి రాకపోవడంతో జోబైడెన్ మరికొన్ని కొత్త అవకాశాలను పరిశీలించాలని భావిస్తున్నారని కిర్బీ వెల్లడించారు.

ఈ ఏడాది జనవరి చివరివారంలో జరగాల్సిన క్వాడ్ సదస్సును భారత్ పోస్టు చేసింది. తొలుత రిపబ్లిక్ డే, ఆ మర్నాడే ఈ సదస్సు నిర్వహించాలని భావించింది. రిపబ్లిక్ డేకు హాజరయ్యేందుకు అధ్యక్షుడు జోబైడెన్ నిరాకరించడంతో క్వాడ్ సదస్సును కూడా వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకొంది.



# మహిళలకు ప్రభుత్వం మొండి చేయి

**బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రదినిధి: రాష్ట్ర బడ్జెట్‌లో మహిళలకు మొండిచేయి ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టి బొమ్మను బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ లో మహిళా లోకం పై చిన్నచూపు ఇచ్చిన గ్యారంటీలు గాలికి వదిలి మహిళలకు అన్యాయం చేసారు. మహిళలకు 4 వేల పెన్షన్ ఎప్పటినుండి ఇస్తారో చెప్పలేదని, ప్రస్తావనకు రాని ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు. విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీ ల ఊసే లేదన్నారు. అడ్రస్ లేని విద్యార్థినులకు 5 లక్షల భరోసా కార్డు ఎన్నికల ముందు 6 గ్యారంటీల పేరుతో మహిళలకు హామీలు ఇచ్చిన సోనియా, ప్రియాంక గాంధీ లు సమాధానం చెప్పుతారా లేక ప్రభుత్వంలో ఉన్న మహిళా మంత్రులు సమాధానం చెప్పుతారా అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యాపట్టారు. బడ్జెట్ లో తెలంగాణ మహిళలకు తీరని అన్యాయం చేసారని. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని పక్షంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుంది అని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమాన్ని అనుసరించి మహిళ మోర్చా ఆధ్వర్యంలో తెలుగుతల్లి ఫ్లైఓవర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.

# నిరుద్యోగులకు రేవంత్ గుడ్ న్యూస్

**● మరో 30 వేల పోస్టుల భర్తీ ● ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు**

**● ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదు**

**● కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కృషి చేస్తుంది ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో నిరుద్యోగులకు మరో శుభవార్త చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ లో భర్తీ అయిన 483 మంది ఫైర్మెన్ అభ్యర్థులకు శిక్షణ పూర్తి అయిన విషయం తెలిసిందే. తెలంగాణ విపత్తు నిర్వహణ , అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసుకుంటున్న శిక్షణ నేటితో పూర్తయింది. ఈ క్రమంలోనే శుక్రవారం ఫైర్ మెన్ అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెల నిండా సంతోషిస్తున్నారన్నారు. ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశామన్నారు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నానని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. అందులో భాగంగానే విద్య , వ్యవసాయానికి బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కు మొదటి తారీఖు జీతం అందించి ఉద్యోగులకు ప్రభుత్వం పై విశ్వాసం కల్పించామని రేవంత్ తెలిపారు. 90 రోజుల్లో మరో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకు పైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఒక సూచన చేశారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించాలని రేవంత్ తెలిపారు. మీ సమస్యలను పరిష్కరిం చేందుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



# గాడిద గుడ్డు పెట్టదు కాంగ్రెస్ అమలు నెరవేర్చదు

**● బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు ● డాక్టర్ కళ్యాణ్ నాయక్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్‌లో ఇచ్చినటువంటి హామీలకు బడ్జెట్ కేటాయించకుండా గిరిజనులకు మోసం చేసినటువంటి చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని గాంధీభవన్ ముట్టడికి బయలుదేరిన గిరిజన మోర్చా నాయకులు సిఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసి గిరిజనులకు ఇచ్చి అన్ని హామీలు అమలు చేయాలని నిరసన తెలుపుతున్న గిరిజన మోర్చా నాయకులను పోలీసులు అడ్డుకోక ఘర్షణ వాతావరణం ఏర్పడింది అనంతరం నాయకులను అరెస్టు చేసి బొల్లారం పీఎస్ కు తరలించారు. చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ ఇచ్చిన హామీలకు బడ్జెట్ కేటాయించకుండా మరోసారి గిరిజనులకు మోసం చేసిన రేవంత్ సర్కార్ ఇచ్చింది గాడిద గుడ్డు. 2. విద్య జ్యోతి పథకం విద్యార్థులకు 10,000 నుండి 5 లక్షల వరకు హామీ ఏమైంది.? మైదాన ప్రాంత గిరిజనుల కోసం నూతనంగా ఐటీడీఏ కేంద్రాల నిర్మాణం హామీ ఏమైంది? అంబేద్కర్ అభయహస్తం 12 లక్షల ఆర్థిక సాయం ఏమైంది.? గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఏట 25 లక్షల హామీ ఏమైంది.? గాడిద గుడ్డు పెట్టద్దు... రేవంత్ రెడ్డి సర్కార్ గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చదన్నారు. బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా గిరిజనులకు టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం " చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ లో ఇచ్చినటువంటి హామీలకు బడ్జెట్ కేటాయించకుండా మరోసారి మోసం చేసింది. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్టిలకు కేటాయించకుండా పక్క దారి పట్టిస్తున్న ప్రభుత్వము వెంటనే ట్రైబల్ శాఖ పై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనవత్ రవి నాయక్ , రాష్ట్ర కార్యదర్శి అమ్మ శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేష్ రూపవత్, పద్య నాయక్, భాస్కర్ నాయక్ మరియు రాష్ట్ర పదాదికరులు ,జిల్లా అధ్యక్షులు, గిరిజన మోర్చా నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు కథలు చెప్పడం అలవాటే

**● బీఆర్ఎస్‌ను ప్రజలు ఎప్పడో తిరస్కరించారు ● ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా ట్రాస్.. గ్యాస్ అని.. ఈస్ట్మన్ కలర్ మాదిరిగా చెప్పారని.. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్లో మీడియాతో మాట్లాడుతూ... 2023లో రెండు లక్షల తొంభై వేల కోట్లు ఖర్చు చేసినట్టు కేసీఆర్ ప్రజలకు చూపించారని.. ఆదాయాన్ని ఎక్కువగా చూపించి ప్రజలను మోసం చేసినప్పుడు.. అది గ్యాస్, ట్రాష్ కాదా? అని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ బడ్జెట్లో 25 శాతం వ్యవసాయానికి ఖర్చుపెడితే.. 15 శాతం గత ప్రభుత్వం అప్పులు తీర్చడంలోనే సరిపోతుందని తెలిపారు. కేసీఆర్ అమల్లోకి తెచ్చిన రైతు బంధుని రైతు భరోసాగా మార్చి కొనసాగించామన్నారు. రైతు పండించిన ధాన్యానికి అదనంగా 500 రూపాయిలు బోనస్ ఇచ్చామన్నారు. ఏడు నెలలకే తాము 30,000 కోట్ల అప్పు తెచ్చామని కేసీఆర్ మాట్లాడుతున్నారని.. తాము తెచ్చిన అప్పు బీఆర్ఎస్ చేసిన అప్పులు తీర్చడానికే సరిపోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి కేసీఆర్ ఇన్నిరోజులు ఎందుకు రాలేదు? అంత గర్వమా? కేసీఆర్ కన్నా రేవంత్ రెడ్డిది చిన్న వయసు కాబట్టి ఆయన ముందు అసెంబ్లీలో కూర్చోవడానికి కేసీఆర్కు చిన్న చూపా? ప్రశ్నల వర్షం కురిపించారు. ఆరు గ్యారంటీలు కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నప్పటికీ కేసీఆర్ తమపై విమర్శలు చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కేసీఆర్పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్లో వర్షాలు వస్తే కేసీఆర్ హయాంలో ఫామ్ హౌస్లో కూర్చొని మొసలి కన్నీరు పెట్టారని జగ్గారెడ్డి విమర్శించారు. పిట్ట కథలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి దగ్గరలో నిన్నటి బడ్జెట్ ఉందన్నారు. కేసీఆర్ హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తా, మూసి నదిలో ఈతకొట్టేలా చేస్తా అని గప్పాలు కొట్టిండు అని అన్నారు. ఓల్డ్ సిటీ లో మౌలిక వసతులు లేవని తెలిపారు. మెట్రో విస్తరణకు నిధులు ఇచ్చారన్నారు. రూరల్ ప్రాంతంతో పాటు రాజధాని హైదరాబాద్ కోసం భారీగా నిధులు కేటాయించారని చెప్పారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ చదువుతుంటే కేసీఆర్ బయటికొచ్చి విమర్శలు చేశారని జగ్గారెడ్డి మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా కేసీఆర్పై మండిపడ్డారు. కేసీఆర్ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదు అంటూ కేసీఆర్ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీ ఆర్ అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని మంత్రి కోమటిరెడ్డి నిలదీశారు.



# రైతులు వడ్డీ చెల్లించేందుకు అప్పలపాలు వడ్డీని ప్రభుత్వమే భరించాలి

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పంటల రుణమాఫీపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రుణమాఫీ దేవుడెరుగు.. వడ్డీ చెల్లించేందుకు రైతులు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని హరీశ్రావు పేర్కొన్నారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామన్న మాట తప్పి, 7 నెలల తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని హరీశ్రావు పేర్కొన్నారు. ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణ మాఫీ చేస్తామని బ్యాంకర్లు వేదిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు, వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని బాధపడుతున్నారని హరీశ్రావు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి, డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామనీ, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్రావు పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలానికి చెందిన ఒక రైతు క్రాప్ లోన్ను రూ.9000 మిత్తి కట్టించుకున్నాకే క్లోజ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాకు రైతులు పంపిన విజ్ఞప్తులను మీ పరిశీలనకు పంపుతున్నాను. పరిష్కరించాలని కోరుతున్నానని ప్రభుత్వానికి హరీశ్రావు విన్నవించారు.



# ఆగస్టు 2 వరకు గడువిస్తున్నాం

● లేదంటే 50 వేల మంది రైతులతో వచ్చి పంప్హౌస్లు ఆన్ చేస్తాం
● కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీటిని నింపాలి ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: వచ్చే నెల 2వ తేదీ లోవు కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీటిని నింపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్హౌస్లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీడు భూములను నీళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్ను బద్నాం చేయాలనే పంపులను ఆన్ చేయడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లోవు కాళేశ్వరం పంప్హౌస్లు ఆన్ చేయాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌస్ను కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులం ప్రాజెక్టును పరిశీలించామని చెప్పారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారు. తెలంగాణలో కరువు అనే మాట వినపడొద్దని ఈ ప్రాజెక్టును నిర్మించారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ నీటి సమస్య లేదు. గతంలో నీటి సమస్య ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నది. ఈ ప్రభుత్వం పంటల సాగు కోసం నీరు ఇచ్చే పరిస్థితి లేదు. శ్రీరాంసాగర్లో నీళ్లు లేవు, ఎల్ఎండీలో 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. మిడ్ మానేరులోనూ 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. శ్రీరాంసాగర్ సామర్థ్యం 90 టీఎంసీలు అయితే ఇప్పుడు 25 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. హైదరాబాద్కు కూడా మంచినీళ్లు అందించొచ్చు. 15 టీఎంసీలతో కొండ పోచమ్మ సాగర్ కట్టుకున్నం. 50 టీఎంసీలతో మల్లన్న సాగర్ కట్టుకున్నం. లక్ష్మీ పంప్హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారు. పది లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా కిందకు పోతున్నాయి. కాళేశ్వరం దగ్గర గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. రిజర్వాయర్లు మాత్రం గొంతెండి ఎడారిలాగా మారాయి. ఇంత గొప్ప సిస్టమ్ రూపొందించడం మరొకరి వల్ల కాదు. 17 పంపులు రెడీగా ఉన్నాయి. రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు. రాజకీయ పరమైన నిర్ణయం వల్లే నీటిని ఎత్తిపోయడంలేదు. ప్రభుత్వం తలచుకుంటే 18 లక్షల ఎకరాలకు నీళ్లివ్వొచ్చు. నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బస్వాపూర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్ రైతులు నీటికోసం ఎదురుచూస్తున్నారు. తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట వరకు రైతులు కాళేశ్వర జలాల కోసం ఎదురుచూస్తున్నరు. ఆరు నెలలు రాజకీయం చేద్దాం.. నాలుగున్నరేండ్లు ప్రజల కోసం కష్టపడి పనిచేద్దాం. నీటిని లిఫ్ట్ చేస్తే రెండు రోజుల్లో మిడ్ మానేరుకు చేరుకుంటాయి. కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్లు నింపొచ్చు. మిడ్మానేరు గత ఐదారేండ్లు నిండుగా ఉంది. ఇప్పుడు ఎడారిగా మారింది. పంప్హౌస్లపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. కేసీఆర్ను బద్నాం చేసేందుకు కాంగ్రెస్ చిల్లర ప్రయత్నాలు చేస్తున్నది. ప్రజలకు ఈ విషయాలన్నీ అర్థమైపోయినయి. రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చకు డిమాండ్ చేస్తం. కాళేశ్వరంలో పరిధిలో రిజర్వాయర్లలో నీటిని నింపడానికి ప్రభుత్వానికి ఆగస్టు 2 వరకు గడువిస్తున్నాం. సర్కార్ స్పందించకపోతే 50 వేల రైతులతో తామే పంపులు ఆన్ చేస్తం. తెలంగాణ బీడు భూములకు నీళ్లు అందిస్తం. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అసెంబ్లీలో నిలదీస్తం. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని ప్రపంచమంతా గుర్తించింది. ఎందరో మేధావులు కాళేశ్వరం గొప్పతనాన్ని ప్రశంసించారు. చిన్న సమస్య తలెత్తితే ప్రాజెక్టుపై విష ప్రచారం చేస్తున్నారు. మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని అద్భుతమైన ప్రాజెక్టును నిర్మించాం. అన్నారం, సుందిళ్లపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసింది. గ్రౌడింగ్ అనేది నిరంతరం ప్రక్రియ, 2020లోనూ చేశామని ఇంజినీర్లు చెప్పారు. రైతుల మీద కాంగ్రెస్ రాజకీయాలు బంద్ చేయాలి. కేసీఆర్ ఇంతగొప్ప ప్రాజెక్టును నిర్మిస్తే వాడుకునే తెలివి కాంగ్రెస్కు లేదు. అని కేటీఆర్ విమర్శించారు.

**అందుకే కన్నెపల్లిలో పంప్హౌస్: జగదీశ్ రెడ్డి**

కన్నెపల్లిలో నీటి లభ్యత ఎక్కువ అని కేసీఆర్ గుర్తించారని, అందుకే అక్కడ పంప్ హౌస్ కట్టారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. సమైక్య పాలకులు ప్రాణహిత కలిసిన తర్వాత గోదావరిపై ఎక్కడా ప్రాజెక్టు కట్టలేదని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో చిన్న లోపం.. ప్రపంచంలో ఎక్కడైనా జరుగుతాయన్నారు. ఆ చిన్న లోపాన్ని అడ్డంపెట్టుకుని కాంగ్రెస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేశాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండున్నర వేల క్యూసెక్కుల నీళ్లు వస్తే ఒక మోటర్ ఆన్ చేయొచ్చని తెలిపారు. నీటిని ఎత్తిపోస్తే చివరి సూర్యాపేట, డోర్నకల్ వరకు నీళ్లు అందించవచ్చని చెప్పారు. కేసీఆర్ను బద్నాం చేసి బతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే నీటి ఎత్తిపోతను ఆపారని ఆరోపించారు. ఎల్ఎండీ, మిడ్ మానేరులో టీఎంసీలకు పైగా నీళ్లుండేవని, ఇప్పుడు అసలు నీటి జాడే లేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కాళేశ్వరం నుంచి ప్రభుత్వం వెంటనే నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు.

## ధరణి సమస్యలకు
# శాశ్వత పరిష్కారం చూపాలి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ధరణి సమస్యల పరిష్కారానికి లోతుగా అధ్యయనం చేయాలని, శాశ్వత పరిష్కారం చేపట్టాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. సచివాలయంలో ఆయన ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సవరణల వల్ల కొత్త సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మార్పులు, చేర్పులపై ప్రజాభిప్రాయం, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన వారి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి. వారి అభిప్రాయాలు, సూచనలు ఆధారంగా సమగ్ర చట్టం తేవాలి. ధరణిపై అవసరమైతే అసెంబ్లీలో చర్చ చేపడదాంఅని సీఎం రేవంత్ అన్నారు. సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, కోదండరెడ్డి, కె.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ అమలుకు
# కొత్త జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలు



**డిప్యూటీ సీఎం భట్టి**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) అమలు కోసం కొత్త జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ అమలుపై సచివాయలంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాల కసరత్తుపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 39 లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వీలైనంత వేగంగా పరిష్కరించాలన్నారు. జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్పై తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల, శాఖల ముఖ్యకార్యదర్శులు నవీన్ మిత్తల్, జ్యోతి బుద్ధ ప్రకాష్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్




తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్పై బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై హస్తం నేతలు మండిపడుతున్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో హైదరాబాద్కు ఎన్ని నిధులు ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం నాడు గాంధీభవన్లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ నిన్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా బడ్జెట్ ప్రవేశపెట్టిందని అన్నారు. బడ్జెట్లోహైదరాబాద్కు భారీ నిధులు కేటాయించారన్నారు. హైదరాబాద్ సేఫ్గా ఉండాలని కోరుతూ నిధులు ఇచ్చారని తెలిపారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ బోర్డు, మెట్రోలకు, హైడ్రాకు నిధులు ఇచ్చారని తెలిపారు. వ్యూహాత్మకంగానే జంటనగరాల అభివృద్ధికి నిధులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్లో వర్షాలు వస్తే కేసీఆర్ హయాంలో ఫామ్ హౌస్లో కూర్చొని మొసలి కన్నీరు పెట్టారని విమర్శించారు. పిట్ట కథలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి దగ్గరలో నిన్నటి బడ్జెట్ ఉందన్నారు. కేసీఆర్ హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తా, మూసి నదిలో ఈతకొట్టేలా చేస్తా అని గప్పాలు కొట్టిండు అని అన్నారు. ఓల్డ్ సిటీ లో మౌలిక వసతులు లేవని తెలిపారు. మెట్రో విస్తరణకు నిధులు ఇచ్చారన్నారు. రూరల్ ప్రాంతంతో పాటు రాజధాని హైదరాబాద్ కోసం భారీగా నిధులు కేటాయించారని చెప్పారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ చదువుతుంటే కేసీఆర్ బయటికొచ్చి విమర్శలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో హైదరాబాద్ చుట్టుపక్కల భూములు అమ్మకడంపైనే, అప్పులు చేయడంపైనే ఫోకస్ చేశారన్నారు. ఎవరైనా భూములు అమ్మాలన్నా, అప్పులు చేయాలన్నా ఆయన వద్ద నేర్చుకోండని ఎద్దేవా చేశారు. పత్తాలు ఆడడం మాకు రావు, బీఆర్ఎస్.. బీజేపీ వాళ్ళకే వస్తాయ్ అంటూ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

**కోమటిరెడ్డి కౌంటర్...** : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా కేసీఆర్పై గట్టిగానే విరుచుకుపడ్డారు. కేసీఆర్ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదు అంటూ కేసీఆర్ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్ అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని నిలదీశారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అటువైపు అడుగులు పడుతున్నాయనడానికి ఇదే నిదర్శనమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సమంజసం కాదు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై తెలంగాణ జన సమితి(తెజస) అధ్యక్షుడు ఆచార్య కోదండరాం మండిపడ్డారు. దివ్యాంగులపై ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైకల్యం పేరుతో వారి హక్కులను హరించడం సరైంది కాదన్నారు. దివ్యాంగులు కొన్ని ఉద్యోగాలకు పనికిరారని స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. వాళ్లు సకలాంగుల కంటే ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. చట్టాలను అమలు చేయాల్సిన ఏఐఏస్ అధికారిణి వైకల్యాన్ని కించపర్చడం సమంజసం కాదు. స్మితా సబర్వాల్.. తను చేసిన వ్యాఖ్యలను వెనక్కితీసుకోకపోగా.. సమర్థించుకోవడం శోచనీయం. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలిఅని కోదండరాం అన్నారు.



# కేసీఆర్, ప్రజలకు క్షమాపణ చెప్పాలి

● కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారు
● ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం ● నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80వేల కోట్లకు పెంచారు. కాగ్ లెక్కల ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.1.47లక్షల కోట్లు కావాలి. కాళేశ్వరం ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువ. ప్రాజెక్టులోని అన్ని పంపులను పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు అవుతుంది. ప్రాజెక్టు పూర్తయి అన్ని మోటార్లు రన్ చేస్తే ఈ వ్యయం ఇంకా పెరిగే అవకాశముంది. ఈ ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో రుణాలు తీసుకున్నారు. ఏడాదికి కాళేశ్వరంపై రూ.15వేలకోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. దాదావు రూ.94 వేల కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద కేవలం 93 వేల ఎకరాలు మాత్రమే కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చింది. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని భారాస ఆరోపిస్తోంది. మేడిగడ్డ మొదలుపెట్టినప్పుడు, కూలినప్పుడు కూడా భారాస ప్రభుత్వమే అధికారంలో ఉంది. మేడిగడ్డలో పిల్లర్లు 6 అడుగులు లోపలికి కుంగాయి. నాసిరకంగా నిర్మించడం వల్లే బ్యారేజీ కుగిందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. ఎన్డీఎస్ఏ నివేదికపైనా భారాస ఆరోపణలు చేస్తోంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. అక్టోబరు 21న బ్యారేజీ కుగింది.. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబరులో. మేడిగడ్డ వద్ద ఎవరో బాంబులు పెట్టినట్టు ఎఫ్ఐఆర్ కూడా ఫైల్ చేశారు. బ్యారేజీ కుంగినా కేసీఆర్ నోరు మెదపలేదు. ఎన్డీఎస్ఏ సలహా, సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లు తెరిచాం. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం. ఎల్లంపల్లి నుంచి పంపింగ్ మొదలుపెట్టి మిడ్ మానేరుకు నీటిని తరలిస్తాం. మేడిగడ్డ బ్యారేజీలో పూర్తి సామర్థ్యంతో పంపింగ్ చేయాలని భారాస చెబుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయి. భద్రాచలం కూడా పూర్తిగా కొట్టుకుపోతుంది. మేడిగడ్డ కుంగినప్పుడు భారాస ప్రభుత్వమే నీళ్లను కిందకు వదిలింది. ఇప్పుడేమో మేడిగడ్డ నుంచి నీళ్లు పంపింగ్ చేయాలని కోరుతోంది. డీపీఆర్లోని అంశాలను గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరు. ప్రజలకు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలి. ప్రాజెక్టుల పేరుతో భారాస నేతలు విహార యాత్ర చేస్తున్నారు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

## కార్గిల్ విజయ్ దివస్ హీరోలను
# గౌరవించిన 1టి ఆర్మర్డ్ స్క్వాడ్రన్ ఎన్సిసి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 1999 కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు నివాళులర్పించేందుకు సికింద్రాబాద్లోని 1(టి) ఆర్మర్డ్ స్క్వాడ్రన్ ఎన్సిసికి అనుబంధంగా ఉన్న పాఠశాలలు మరియు కళాశాలలు సికింద్రాబాద్లోని సెయింట్ మేరీస్ డిగ్రీ కళాశాలలో సమావేశమయ్యాయి.

కార్గిల్ విజయ్ దివస్ సంస్మరణ దినోత్సవ సందర్భంగా సికింద్రాబాద్లోని 1(టి) ఆర్మర్డ్ స్క్వాడ్రన్ ఎన్సిసి కమాండింగ్ అధికారి కల్నల్ వైభవ్ గుప్తా ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. 1999 కార్గిల్ యుద్ధంలో మన సైనికుల పరాక్రమం, త్యాగం మరియు అచంచలమైన స్ఫూర్తిని నొక్కిచెప్పిన ఆయన మాటలు కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల నడుమ ప్రతిధ్వనించాయి. కార్గిల్ విజయ్ దివస్ నేపథ్యంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమం దేశభక్తి మరియు శౌర్యాన్ని ప్రదర్శించింది. కార్యక్రమంలో ప్రసంగాలు, సంగీత ప్రదర్శనలతో పాటుగా కార్గిల్ వార్ మెమోరియల్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తులను వెలిగించే కార్యక్రమాలు జరిగాయి.సెయింట్ మేరీస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, రెవరెండ్ ఫాదర్ డాక్టర్ ఆంథోనీ వినయ్ మరియు యాజమాన్యం, విద్యార్థుల శ్రేయస్సు పట్ల అచంచలమైన నిబద్ధతను ప్రదర్శిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. మొత్తంమీద, క్యాడెట్లు మరియు ఎన్సిసి సిబ్బంది సంయుక్త కృషి మన సైనికుల శౌర్యాన్ని మరియు త్యాగాన్ని గౌరవిస్తూ ఒక ఉద్వేగభరితమైన గౌరవప్రదమైన వాతావరణాన్ని సృష్టించింది.

# కేంద్ర బడ్జెట్పై అసత్యాలు సరికాదు



● అన్ని రాష్ట్రాలకు సమ పాళ్లలో కేటాయింపులు
● ఎన్డీయే ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం చేసింది ● బీజేపీ ఎంపీ రఘునందన్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: బడ్జెట్పై కొందరు అర్ధ సత్యాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలకు సమపాళ్లలో కేటాయింపులు జరిగాయన్నారు. గత పదేళ్లుగా ఎన్డీఏ నేతృత్వంలో అన్ని రాష్ట్రాలను సమదృష్టితో చూశారన్నారు. తెలంగాణలో కేసీఆర్ అధికారంలో ఉన్నా, రేవంత్ రెడ్డి అధికారంలో ఉన్నా ఆలోచన విధానం ఒకటేనన్నారు. జెండాలు మాత్రమే మారాయి తప్ప విధానాలు మారలేదన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ వైఖరి ఒకటే ఏం మారలేదన్నారు. మార్పు ఏదైనా ఉందా అంటే.. దానం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి మారడమేనని రఘునందన్ రావు అన్నారు. మార్పు ఇంకేదైనా ఉందంటే.. కుర్చీలు మాత్రం మారాయన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను రూ. 20 కోట్లతో కేసీఆర్ కొన్నారని, కానీ తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రూ. 5 కోట్లకే కొన్నామని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీడియాతో చిట్ చాట్లో చెప్పారని రఘునందన్ రావు అన్నారు. ప్రతి మహిళకు రూ. 2,500 ఇస్తామన్నారని.. ఆ లెక్కన ఏడాదికి రూ.30 వేలు అవుతుందని.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. దీనికి బడ్జెట్లో కేటాయింపులు ఏవని రఘునందన్ నిలదీశారు. వరికి రూ. 500 బోనస్ ఇస్తామన్నారని.. బడ్జెట్లో కేటాయింపులు ఏవని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక రూ. 35,500 కోట్లు రుణం తెచ్చామన్నారని.. రంగారెడ్డి జిల్లాలో తలసరి ఆదాయం రూ. 9 లక్షల పైనే ఉందన్నారు. వికారాబాద్ జిల్లాల్లో తలసరి ఆదాయం రూ. 1 లక్ష పైన ఉందన్నారు. చేవెళ్ల నియోజకవర్గం పరిధిలో ఉన్న ఈ రెండు ప్రాంతాల మధ్య ఇంత వ్యత్యాసం ఉందని.. దేశవ్యాప్తంగా చూసినా సరే ఇదే తరహా అంతరాలు ఉంటాయన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా రూ. 26 వేల కోట్లుగా చూపించారన్నారు. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద రూ. 21 వేల కోట్ల పైన చూపించారని రఘునందన్ అన్నారు. ఈ రెండు కలిపితే దాదావు రూ. 50 వేల కోట్లు తెలంగాణకు వస్తున్నాయన్నారు. మరి తెలంగాణకు ఏమిచ్చారు అని ఎలా ప్రశ్నిస్తున్నారని రఘునందన్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలన్నారు. నిధులు వచ్చుడో, ఇద్దరం చచ్చుడో అన్నారు కదా.. ఢిల్లీ జంతర్ మంతర్ రండి. నిధులు వచ్చాయని తేలితే ముక్కు నేలకు రాయండి అని రఘునందన్ అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇచ్చిన నిధులను ఇందిరమ్మ ఇళ్లుగా పేరు మార్చి కడుతున్నారా.. లేదా? అని రఘునందన్ ప్రశ్నించారు. తెలంగాణకు కేంద్రం ఎన్ని ఇళ్లు మంజూరు చేసిందో లెక్కలున్నాయని రఘునందన్ రావు అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.10 లక్షలకు కేంద్రం పెంచిందన్నారు. దీన్నే ఆరోగ్యశ్రీ కింద మీ పేరు మీద ప్రచారం చేసుకుంటున్నారన్నారు. మైనారిటీల పండుగల కోసం రూ. 33 కోట్లు కేటాయించారని.. మరి తెలంగాణలో హిందువులు లేరా? హిందూ పండుగలు లేవా? అని రఘునందన్ ప్రశ్నించారు.

# కాంగ్రెస్ కోసం పని చేశాం

● మేమెందుకు పదవులు అడగొద్దు ● మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: నామినేటెడ్ పదవుల్లో మహిళ రిజర్వేషన్పై ఢిల్లీలో ధర్నా చేయాలని నిర్ణయించినట్లు మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు తెలిపారు. శుక్రవారం నాడు గాంధీభవన్లో మీడియాతో మాట్లాడుతూ.. ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంభ ఆదేశాలతో ఈ నెల 29న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ గురించి ధర్నా చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారన్నారు. నామినేటెడ్ పోస్టులలో మహిళ కాంగ్రెస్ నుంచి ఎవ్వరికీ అవకాశం ఇవ్వలేదని అన్నారు. ఈసారి సీఎం రేవంత్ రెడ్డి తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ అపాయింట్మెంట్ అడిగామన్నారు. అపాయింట్మెంట్ ఇవ్వగానే మహిళల హక్కుల కోసం వాదన వినిపిస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వం మహిళ హక్కులను కాలరా దని మండిపడ్డారు. పెరిగిపోతున్న ధరలు,చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతున్నారన్నారు.

# సబ్ కే సాత్ బీసీ వికాస్ ఎక్కడ..?



● విదేశాలకు అందించే సాయం రూ. 3,783 కోట్లు ● దేశంలో పుట్టిన బీసీలకు బడ్జెట్లో రూ.2,300 కోట్లు
● ప్రధాని బీసీ అయినా..బీసీలకు ఒరుగబెట్టింది ఏమీలేదు ● బీసీలకు రూ.2లక్షల కోట్లు కేటాయించాలి
● పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలి ● 30 బీసీ సంఘాల సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: సబ్ కే సాత్..సబ్ కా వికాస్ అంటున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బీసీల వికాస్ను ఎందుకు విస్మరించారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. విపత్కర పరిస్థితులు అని విదేశాలకు రూ.3, 783 కోట్లు అందించిన కేంద్ర ప్రభుత్వం, ఈ దేశంలో పుట్టిన బీసీలకు బడ్జెట్లో కేవలం రూ.2, 300 కోట్లు కేటాయించడం పట్ల ఎంత వివక్షత కొనసాగిస్తున్నారని అన్నారు. మొన్న కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 48 లక్షల కోట్ల బడ్జెట్ లో 80 కోట్ల మంది బీసీలకు బిచ్చమేసినట్లు 2300 కోట్లు ఇవ్వడం అన్యాయం. దారుణం. 76 సంవత్సరాల స్వాతంత్రం తర్వాత కూడా పేద బీసీ కులాల అభివృద్ధి కి చర్యలు తీసుకోకపోవడం. బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గం. అని విమర్శించారు. శుక్రవారం 30 బి.సి కుల సంఘాల సమావేశం జాతీయ యువజన సంఘం అధ్యకులు గవ్వల భరత్ కుమార్ అధ్యక్షత వహించారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేయగా..జాతీయ ప్రధాన కార్యదర్శి గుజ్జ సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాజ్యాంగంలోని 340 ఆర్టికల్ ప్రకారం నియమించిన మండల్ కమిషన్ సిఫార్సుల ప్రకారం విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ స్కీము, హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు జాతీయస్థాయిలో ఏర్పాటు చేయాలి. పేద బీసీ కులాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించాలి. అలాగే పారిశ్రామిక రంగంతో కులవృత్తులు దెబ్బతింటున్న ఈ సంధి కాలంలో ఈ కులాల ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడానికి స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాలు, ఐఐటీ, ఐఐఎం లో చదవ విద్యార్థులకు కూడా ఫీజులు స్కాలర్ షిప్ లు ఇవ్వడం లేదు. ఒకవైపు రిజర్వేషన్లకు క్రిమిలేయర్ నిబంధన విధించారు. దీనితో అతి పేదవారు ఐఐటి ఐఐఎం కోర్సులలో చేరుతున్నారు. కోర్సులలో ఫీజు 130,000 నుండి 1,50,000 వరకు ఉంటుంది. రిజర్వేషన్ల కింద సీట్లు పొందిన పేదవారు ఇంత పెద్ద మొత్తం ఫీజులు ఎలా కడతారని ప్రశ్నించారు. పాఠశాల కోర్సులు చదవ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ స్కీము, అలాగే కాలేజీ విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్ స్కీము, ఫీజు రియంబర్స్మెంట్ స్కీము దేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రవేశపెట్టాలని కేంద్రమంత్రికి సూచించారు. అలాగే జాతీయ బీసీ కార్పొరేషన్ నియమ నిబంధనలు సడలించి కులవృత్తులు చేతివృత్తులు వారికి స్వయం ఉపాధి పథకాలు, చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకోవడానికి ప్రతి కుటుంబానికి 10 లక్షలు మంజూరు చేయాలని కోరాడు. అలాగే ఉద్యోగాల పోటీ పరీక్షలలో ప్రిపేర్ అయ్యేవారికి దేశంలో ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరారు.ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరాడు. సుప్రీం కోర్టు-హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రో స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి. సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎర్ర సత్యనారాయణ, నందగోపాల్, రాజ్కుమార్, పగిళ్ల సతీష్, మట్ట జయంతి తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.09/VMC/CDB/2024-25, Dt.26-07-2024
Repairs, Man Mazdoor, Toilets, Jetting Machine, Chlorine dosing pumps, Roads, Water supply, JGD lines, outfall drains, sewer pumping main, Lighting, Park, Sanitation Workers and Guards (Total 30 works) - Est. Amount.851.75 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.
S/d- For COMMISSIONER

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
విజయవాడ
శనివారం
27 జూలై 2024





# తెలుగు రాష్ట్రాలలో శ్వేత పత్రాల లొల్లి

**గత ప్రభుత్వాలే టార్గెట్‌గా వైట్ పేపర్ రిలీజ్**

**అప్పుల కుప్పలు.. పరిమితికి మించి ఖర్చులు**

**శాఖల వారీగా శ్వేత పత్రాలు రిలీజ్ చేస్తున్న సర్కార్లు**

**ప్రతి పక్షాలను ఇరికిస్తూ.. పై చేయి సాధిస్తున్న అధికార పక్షాలు**

**పోటా పోటీగా చంద్రబాబు, రేవంత్ రెడ్డి**

**తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరగడంతో పాలక ప్రతిపక్షాల మధ్య శ్వేతపత్రాల పరంపర కొనసాగుతోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు, ప్రజల సొమ్ము దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నారు. గతంలో అధికారాన్ని అనుభవించి ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న నేతలను టార్గెట్ చేస్తూ.. ప్రజలకు జవాబుదారీగా ఉంటామనే ఉద్దేశంతో శ్వేతపత్రాలు విడుదల చేస్తూ ప్రతిపక్షాల నైజాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ శ్వేతపత్రాలు అధికార పార్టీకి అస్త్రంగా మారాయని చెప్పక తప్పదు. వివిధ శాఖలు, అంశాల వారీగా విడుదల చేస్తున్న శ్వేతపత్రాలు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆయా అంశాలపై కొన్నిసార్లు కిమ్మనలేని పరిస్థితులు ఎదురవుతుండడంతో సమర్థించుకునేందుకు కిందామీదా అవుతున్నాయి. తమకంటే ముందు పాలించిన ప్రభుత్వాల వైఫల్యమేనని ప్రతిపక్షాలు కౌంటర్లు ఇస్తున్నప్పటికీ ప్రభుత్వ పక్షాల ధాటిని ఎదుర్కోవడంలో విఫలమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది...**

## 7 శ్వేతపత్రాలు రిలీజ్ చేసిన చంద్రబాబు

ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు అంశాలపై ఆయన శ్వేతపత్రాలు విడుదల చేశారు. పోలవరం, అమరావతి, విద్యుత్ రంగం, ఇసుక దోపిడీ వంటి అంశాలపై శ్వేతపత్రాలను విడుదల చేసిన చంద్రబాబు వాటి వివరాలను ప్రజల ముందుంచారు. ఈ క్రమంలోనే 2019 నుంచి 2024 వరకు వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై బుధవారం శ్వేతపత్రం విడుదల చేసి జగన్ పాలన తీరును బట్టబయలు చేశారు. గురువారం మధ్యాహ్నం శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేసి గత ప్రభుత్వంలో భద్రతా వైఫల్యాలను ఎండగట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఆర్థిక సంక్షోభాన్ని, రాష్ట్ర వాస్తవ ఆర్థిక చిత్రాన్ని ప్రజల ముందు పెట్టారు.

## సహజ వనరుల దోపిడీపై

ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ ప్రభుత్వం  వైసీపీ పాలనలో భూ దందాలు, సహజ వనరుల దోపిడీ వంటి పలు అంశాలపై వైట్ పేపర్ రిలీజ్ చేసింది  ఇప్పటికే కూటమి ప్రభుత్వ హయాంలో ఇసుక, ఇతర ఖనిజ వనరుల్ని దోపిడీ చేశారని భూములు కబ్జా చేశారని అలాగే ఎర్రచందనం వంటి అరుదైన వనరులనూ దోచుకున్నారని వైసీపీ ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే. వైట్ పేపర్ విడుదల చేస్తుండటం సంచలనంగా మారింది.

### శాంతి భద్రతలపై



వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో దయనీయంగా మారిన శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం అయిదు అంశాలుగా శ్వేతపత్రాన్ని విభజించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు శాంతి భద్రతలను చాలా చక్కగా మెయింటెయిన్ చేశారన్నారు. గతంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కంట్రోల్ చేశామని చెప్పారు. సీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేయాలని చూశామని.. ఆ క్రమంలో చివరకు తమ పార్టీ సీనియర్ ఎమ్మెల్యేలు ఇద్దరిని అరెస్ట్ చేసిన తర్వాత మిగిలిన వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. తద్వారా రాయలసీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

## విద్యుత్ రంగంపై

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని భ్రష్టుపట్టించింది అని మిగులు విద్యుత్ రాష్ట్రాన్ని కాస్తా కరెంట్ కొనుగోలు చేసే స్థితికి దిగజార్చిందని  ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ బాండ్లలో.. ఏపీ జెన్కో, ట్రాన్స్కోలు పెట్టుబడులు పెట్టాయంటే, గత ప్రభుత్వం ఎలాంటి దుష్ట ఆలోచనలు చేసిందో అర్థం అవుతోందన్నారు సీఎం చంద్రబాబు. గత ఐదేళ్లలో ప్రజలపై రూ. 32,166 కోట్ల ఛార్జీల భారం మోపారని, విద్యుత్ రంగంలో రూ. 49,596 కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ట్రూఅప్, ఇంధన సర్ఛార్జి, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో అన్ని రకాలుగా ప్రజల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేశారని, గృహవినియోగదారులపై 45శాతం ఛార్జీలు పెంచారన్నారు. ఛార్జీల పెంపుతో కోటీ 53 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడ్డారని వివరించారు చంద్రబాబు.     ఛార్జీల పేరుతో వినియోగదారుల్ని మోసం చేయడంతోపాటు, వేలకోట్ల రుణం తీసుకుని విద్యుత్ రంగంపై కూడా గత ప్రభుత్వం పెనుభారం వేసిందన్నారు చంద్రబాబు. ఐదేళ్లలో విద్యుత్ సంస్థల అప్పు 79శాతం మేర పెరిగిందన్నారు. మొత్తంగా విద్యుత్ రంగంలో ప్రజలకు, ప్రభుత్వానికి దాదాపు రూ. 1,29,503 కోట్ల నష్టం జరిగిందని ఈ శ్వేతపత్రం ద్వారా తెలిపారు. సాధ్యమైనంత త్వరగా విద్యుత్ రంగాన్ని గాడిలో పెడతామని అన్నారు చంద్రబాబు. భవిష్యత్ అంతా విద్యుత్ రంగానిదేనన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు మరింత పెరుగుతాయని, ఈవీల డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవాలన్నారు. విద్యుత్రంగాన్ని గాడిలో పెట్టేందుకు కేంద్రం సాయం తీసుకుంటామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## పోలవరంపై

పోలవరం ప్రాజెక్టుపై . వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలిపేందుకే శ్వేతపత్రం విడుదల చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. పోలవరం రాష్ట్రాభివృద్ధికి జీవనాడి అని అన్నారు. మేధావులు, నిపుణులు సహా అందరి సలహాలు తీసుకుంటామని తెలిపారు.  పోలవరం పూర్తి చేసేందుకు కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువగా నిధులు తెచ్చుకోవాలని చంద్రబాబు అన్నారు. వెబ్సైట్ల ద్వారా పత్రాలన్నీ అందుబాటులో ఉంచుతామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## అమరావతిపై

ఏపీ రాజధాని అమరావతిపై గత ప్రభుత్వం ఎలా వ్యవహరించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆ ప్రభుత్వం విస్మరించిన అంశాలను వివరిస్తూ రాజధానికి సంబంధించిన శ్వేతపత్రాలను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర విభజన జరిగితే అమరావతిని రాజధానిగా చేసుకుంటామని అనుకోలేదన్నారు. ఏపీ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా విజయవాడ, గుంటూరు మధ్య కేపిటల్ ఉండాలని ఆ నాడు నిర్ణయించామన్నారు. అందుకు అప్పటి మంత్రి వర్గం కూడా ఆమోదించిందని చెప్పారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి సైతం అమరావతినే రాజధానిగా ఒప్పుకున్నారని గుర్తు చేశారు. ప్రతి ఊరు, గ్రామం నుంచి నీరు, మట్టి తీసుకొచ్చి అమరావతిలో ఉంచామని తెలిపారు. అలాగే దేశంలోని ప్రముఖ ఆలయాల నుంచి పవిత్రమైన నీటిని తీసుకొచ్చామన్నారు.  రైతులను జగన్ సర్కార్ ఏ విధంగా అవమానించిందనేదానిపైనా చంద్రబాబు వివరించారు. రాజధాని కోసం రైతులు వందలాది ఎకరాలు ఇస్తే అటువంటి వారిని కూడా వదిలి పెట్టలేదన్నారు. అమరావతికి చెందిన అన్నదాతలందరినీ రోడ్లపైకి లాగారని చెప్పారు. రైతు యాత్రలనూ అడ్డుకున్నారని తెలిపారు. అమరావతి కోసం అన్నదాతలు చేసిన త్యాగాలను చరిత్ర మర్చిపోదని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## మద్యం పాలసీపై

గత వైసీపీ పాలనలో తీసుకువచ్చిన లిక్కర్ పాలసీని ఏపీ సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు. లిక్కర్ను అడ్డు పెట్టుకుని వైసీపీ నాయకులు ప్రజాధనాన్ని నేరుగా దోచుకున్నారని తెలిపారు. అందుకే డిజిటల్ లావాదేవీలను కూడా పెట్టలేదన్నారు. చీపు మద్యాన్ని సైతం అధిక ధరలకు విక్రయించారని.. నాణ్యమైన మద్యాన్ని, వ్యాపారులను కూడా రాష్ట్రం నుంచి దూరం చేశారని దుయ్యబట్టారు. ఈ మేరకుఏపీ అసెంబ్లీలో తాజాగా వైసీపీ లిక్కర్ విధానంపై సీఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ ఒక నేరస్తుడు సీఎంగా ఉండి పాలన చేస్తే ఎలా ఉంటుందో గత ఐదేళ్లు ఏపీలో అదే జరిగిందని తెలిపారు. అన్ని వనరులను దోచేశారని.. ప్రజల రక్తాన్నీ పీల్చేశారని అన్నారు. మద్య నిషేధం, లిక్కర్ ఔట్లెట్స్ తగ్గింపు అని చెప్పి అధికారం చేజిక్కించుకుని రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్గా మార్చారని విమర్శించారు. లిక్కర్ ధరలను పెంచుకుంటూ పోయారని తెలిపారు. తద్వారా లిక్కర్ వినియోగం తగ్గుతుందన్న తుగ్లక్ నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు.

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో 9391618181

### తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని విడుదల చేసిన భట్టి



తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే గత ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ప్రకటించారు. అందులో భాగంగా మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే   రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. ఇందులో భాగంగా 42 పేజీలతో కూడిన శ్వేత పత్రం ప్రతులను సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వంపై శ్వేతపత్ర వివరాలను,  ప్రజలంతా అభివృద్ధి చెందాలని తెలంగాణ సాధించుకున్నాం. గత ప్రభుత్వం వనరులను సక్రమంగా ఉపయోగించలేదని,  రోజువారీ ఖర్చులకూ ఓడీ ద్వారా డబ్బులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి. ఇలాంటి పరిస్థితి రావడాన్ని తాను దురదృష్టంగా భావిస్తున్నానట్లు ప్రకటించారు. . దశాబ్దకాలంలో జరిగిన ఆర్థిక తప్పిదాలు ప్రజలకు తెలియాలని, భవిష్యత్తులో ప్రభుత్వం ఎదుర్కొనే  ఆర్థిక సవాళ్లను బాధ్యతాయుతంగా అధిగమిస్తామనే విశ్వాసాన్ని తెలియజేస్తూ..శాసనసభలో శ్వేతపత్రం వివరాలను ఆర్థిక మంత్రి వెల్లడించారు.



### తెలంగాణ శ్వేతపత్రంలోని ప్రధానాంశాలు..

మార్కెట్ రేట్ కంటే తక్కువగా, మేము యూనిట్ 3.90 రూపాయలకి మాత్రమే కొనుగోలు చేశామని వెల్లడించారు. పిటిషనర్ మాజీ ముఖ్యమంత్రని, ఇప్పుడున్న సీఎం ఈ అంశంపై అనేక సార్లు ఆర్.టి.ఐ దాఖలు చేశారు. ఇది కక్ష సాధింపు చర్య అన్నారు. విచారణకు ముందే దోషిగా తేలుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ.ఆర్.సి ఉండగా, మళ్లీ విచారణ కమిషన్ అవసరం లేదని వాదించారు. అత్యవసర పరిస్థితుల్లో టెండర్లు లేకుండా విద్యుత్ కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము నుంచే విద్యుత్ కొనుగోలు చేశామని, ప్రభుత్వ సంస్థల ద్వారానే భద్రాద్రి థర్మల్ కు సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడామని పేర్కొన్నారు.

### మేడిగడ్డ బ్యారేజ్‌పై జ్యుడీషియల్ విచారణ కోరిన ప్రభుత్వం

మేడిగడ్డ బ్యారేజ్ వ్యవహారంపై హైకోర్టు సోమవారం నాడు విచారణ చేపట్టింది. బ్యారేజ్ కుంగడంపై జ్యుడీషియల్ విచారణను ప్రభుత్వం కోరింది. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రభుత్వం కోరింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇప్పటికే విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించినట్టు ప్రభుత్వ తరవు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విజిలెన్స్ రిపోర్ట్ తర్వాత ఇంజనీర్లను విధుల నుంచి తొలగించినట్లు ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగడానికి కారణమైన అధికారులపై ఫైనల్ రిపోర్ట్ వచ్చాక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసిందని చెప్పారు.



## బౌలర్లూ కెప్టెన్సీ చేశారుగా.. జట్టు సారథి ఎంపికపై బుమ్రా కీలక వ్యాఖ్యలు

టీ20 ప్రపంచకప్ తర్వాత పొట్టి ఫార్మాట్కు రోహిత్ శర్మ వీడ్కోలు ప్రకటించడంతో తదుపరి కెప్టెన్ ఎవరనే దానిపై పెద్ద చర్చే జరిగింది. చివరకు శ్రీలంకతో టీ20 సిరీస్కు మిడిలార్డర్ బ్యాట్స్మన్ సూర్యకుమార్ యాదవ్ను సారథిగా ఎంపిక చేశారు. అయితే, పొట్టి ప్రపంచకప్లో భారత్ కు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను కెప్టెన్గా ఎంచుకోకపోవడంపై కొందరు పెదవి విరిచారు. దీనిపై తాజాగా ఈ స్టార్ పేసర్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశాడు.సారథి బాధ్యతలు అప్పగించాలంటూ జట్టు, యాజమాన్యం వద్దకువెళ్లి అడగలేను. టీమ్ఇండియాకు నాయకత్వం వహించే విషయాన్ని నేను నిర్ణయించలేను. అది నా పరిధిలో ఉండదు.


అంతేకాదు.. అది నా పే గ్రేడ్ కంటే కూడా ఎక్కువ. అయితే బౌలర్ల పని చాలా కష్టమైనది. మేం బ్యాట్లు, వికెట్ల వెనుక దాక్కోలేం. గేమ్ ఓడిపోతే అందుకు ఎక్కువ బాధ్యత బౌలర్లపైనే ఉంటుంది. అందుకే ఇది చాలా కష్టమైన పని. ఇలాంటి కఠినమైన ఒత్తిడిని ఎదుర్కొంటాం కాబట్టే.. బౌలర్లకు చాలా అరుదుగా కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తారని నేను భావిస్తా. మాపై భారాన్ని తగ్గించేందుకు బ్యాటర్లకు ఎక్కువ బాధ్యతలు అప్పగిస్తారేమో..! అని బుమ్రా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపాడు.

మా బంధం ఎంతో స్పెషల్: కొత్త కోచ్ గంభీర్పై స్కై వ్యాఖ్యలు

అయితే, బౌలర్లు కూడా జట్టును సమర్థంగా నడిపిన సందర్భాలున్నాయని ఈ పేసు గుర్రం అన్నాడు. వసీమ్ అక్రమ్, వాకర్ యూనిస్ కెప్టెన్సీ బాధ్యతలు నిర్వర్తించారు. కపిల్ దేవ్, ఇమ్రాన్ఖాన్ కెప్టెన్లుగా ప్రపంచకప్పు సాధించారు. ఇప్పుడు ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా ఉత్తమంగా జట్టును నడిపిస్తున్నాడు. అతడి సారథ్యంలో ఆసీస్ ప్రపంచకప్, టెస్టు ఛాంపియన్షిప్ టైటిళ్లను అందుకుంది. కెప్టెన్సీని నేను భారంగా అనుకోను. ఆటలో ఉన్నామంటే బాధ్యతలు కూడా అందుకోవాలి అని బుమ్రా వివరించాడు.

# ఒలింపిక్స్‌లో భారత్‌కు గ్రేట్ డే

**● నేడే 7 క్రీడల్లో పోటీ ● క్వాలిఫయింగ్ రౌండ్‌లో పివి సింధు సహా పలువురు దిగ్గజాలు**









పారిస్ : పారిస్ ఒలింపిక్స్ 2024లో ఆర్చరీ ర్యాంకింగ్ రౌండ్తో భారత బృందం జర్నీ ప్రారంభమైంది. జూలై 25న పురుషుల ఆర్చరీ జట్టు నుంచి ధీరజ్ బొమ్మదేవర, తరుణ్దీప్ రాయ్, ప్రవీణ్ జాదవ్ పాల్గొన్నారు. మహిళల జట్టుకు చెందిన దీపికా కుమారి, అంకితా భకత్, భజన్ కౌర్ తమ ప్రతిభను చూపించారు. ఈ ఈవెంట్లో రెండు జట్లూ టాప్-4లో నిలిచి క్వార్టర్ ఫైనల్స్కు అర్హత సాధించాయి. అయితే ఆర్చరీ వ్యక్తిగత ఈవెంట్లో ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. అయితే ఒలింపిక్స్ లో అసలు ఆట రేపటి నుంచి (జూలై 27) ప్రారంభం కానుంది. జూలై 27వ తేదీన భారత జట్టు ఒలింపిక్ రంగంలోకి అడుగుపెట్టనుంది. ఎక్కువ మంది క్వాలిఫికేషన్ రౌండ్ లేదా స్టేజ్ రౌండ్లో పాల్గొననున్నారు. అదే సమయంలో షూటింగ్ ఈవెంట్లో భారత్ పతకం కోసం ఆడనుంది.

**ఏ ఆటలో ఏ ఆటగాళ్ళు పాల్గొంటారంటే..**

భారత అథ్లెట్లు జూలై 27వ తేదీ శనివారం రోజున మొత్తం 7 క్రీడల్లో పాల్గొననున్నారు. మొదటి ఈవెంట్ బ్యాడ్మింటన్ ఉంటుంది. ఈ గేమ్లో పురుషుల డబుల్స్లో సాత్విక్సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ, మహిళల డబుల్స్లో అశ్విని పొన్నప్ప, తానీసా క్రాస్టో జోడీ బరిలోకి దిగనుంది. బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్లో ఎస్ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్లు పోటీపడనున్నారు. టోక్యో ఒలింపిక్స్లో పతకం సాధించిన పీవీ సింధు మహిళల సింగిల్స్లో పోటీపడనుంది. ఈ మ్యాచ్లన్నీ గ్రూప్ దశలో ఉంటాయి. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12 గంటల నుంచి జియో సినిమా, స్పోర్ట్స 18లో భారత అథ్లెట్లు పోటీలను చూడవచ్చు.

**షూటింగ్లో పతకం కోసం పోటీపడనున్న భారత్**

బ్యాడ్మింటన్ తర్వాత రోయింగ్, షూటింగ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. రోవింగ్ పురుషుల సింగిల్స్ స్కల్స్ హీట్స్ రౌండ్లో మధ్యాహ్నం 12.30 గంటల నుంచి బలరాజ్ పన్వార్ తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. ఈ సమయంలో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్ టీమ్ క్వాలిఫికేషన్ రౌండ్ జరగనుంది. ఇందులో సందీప్ సింగ్, అర్జున్ బాబౌటా, రమితా జిందాల్, ఎలవెనిల్ వలరివన్ పాల్గొంటారు. ఈ క్రీడా పోటీ మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రారంభంకానుంది. దీనిలో ఈ జట్టు అర్హత సాధిస్తే మధ్యాహ్నం 2 గంటల నుంచి జరిగే నెక్స్ట రౌండ్ కు చేరుకుంటారు. ఒకవేళ ఈ రౌండ్ లో అడుగు పెడితే ఎయిర్ రైఫిల్ మిక్స్ టీమ్ భారత్ కు తొలి పతకాన్ని అందించే అవకాశం ఉంది. 12ఏళ్ల తర్వాత ఈ నక్షత్రంలోకి గురువు.. సంపద,కీర్తి ఈ 3 రాశుల సొంతంఒలింపిక్స్లో భారత్కు తొలి పతకం దాదావు ఖరారు మధ్యాహ్నం 2 గంటల నుంచి 10 మీటర్ల ఈథర్ పిస్టల్ క్వాలిఫికేషన్ రౌండ్లో సరబ్జోత్ సింగ్, అర్జున్ చీమాలు పోటీ పడనున్నారు. ఈ ఈవెంట్ ముగిసిన అనంతరం రెండు గంటల తర్వాత రిథమ్ సాంగ్వాన్, మను భాకర్ సాయంత్రం 4 గంటల నుంచి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల క్వాలిఫికేషన్ రౌండ్లో పోటీ పడబోతున్నారు.

**టెన్నిస్, టేబుల్ టెన్నిస్ పోటీలు ఎప్పుడంటే**

జూలై 27న టెన్నిస్, టేబుల్ టెన్నిస్ మ్యాచ్లు కూడా జరగనున్నాయి. టెన్నిస్ పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో సుమిత్ నాగల్ పాల్గొనున్నాడు. ఇక పురుషుల డబుల్స్లో రోహన్ బోపన్న , ఎన్ శ్రీరామ్ బాలాజీ పోటీపడనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ మ్యాచ్లు జరగనున్నాయి.

టేబుల్ టెన్నిస్ పురుషుల సింగిల్స్లో శరత్ కమల్, హర్మీత్ దేశాయ్ పాల్గొనబోతున్నారు. మరోవైపు మహిళల సింగిల్స్లో మనిక బాత్రా, శ్రీజ ఆకుల పోటీపడనున్నారు. టేబుల్ టెన్నిస్ మ్యాచ్ లు సాయంత్రం 6.30 గంటల నుంచి జరగనున్నాయి.

**మహిళల బాక్సింగ్**

రాత్రి 7 గంటల నుంచి 54 కేజీల మహిళల బాక్సింగ్ విభాగంలో ప్రీతి పవార్ రౌండ్ 32లో పాల్గొననుంది. చివరగా రాత్రి 9 గంటలకు టోక్యోలో 41 ఏళ్ల ఎదురు చూపులకు పతకంతో తెర దించిన భారత పురుషుల హాకీ జట్టు గ్రూప్ బిలో న్యూజిలాండ్తో తలపడనుంది.

### ఒలింపిక్స్‌లో భారత్ నుంచి పోటీపడే ఆటగాళ్లు వీరే..

## అందరి దృష్టి ఆ 10 మందిపైనే.!

పారిస్ : పారిస్ ఒలింపిక్స్లో మొత్తం 69 ఈవెంట్లలో భారతీయులు పోటీపడనున్నారు. ఈ పోటీల్లో దాదావు 10 పతకాలు రావడం ఖాయం. గత ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుంటే, ఈసారి కూడా వీరి నుంచి మంచి ప్రదర్శనను ఆశించవచ్చు. ఆ పది మంది పోటీదారులు ఎవరు? చూద్దాం.? 2020 టోక్యో ఒలింపిక్స్లో నీరజ్ చోప్రా బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. కాబట్టి ఈసారి కూడా పురుషుల జావెలిన్ త్రోలో నీరజ్ వైపు నుంచి పతకం ఆశించవచ్చు. ఈసారి మహిళల బాక్సింగ్లో నిఖత్ జరీన్ నుంచి పతకం ఆశించవచ్చు. ఎందుకంటే 50 కేజీల విభాగంలో మహిళల బాక్సింగ్లో ప్రపంచ ఛాంపియన్గా నిలిచింది. కామన్వెల్త్ క్రీడల్లో ఛాంపియన్ టైటిల్ కూడా కైవసం చేసుకుందీమె. కాబట్టి నిఖత్ నుంచి పతకం కోసం ఎదురుచూడవచ్చు. టోక్యో ఒలింపిక్స్లో భారత్కు కాంస్య పతకాన్ని అందించిన లోవ్లినా నుంచి పతకం ఆశించవచ్చు. దీని ప్రకారం ఈసారి మహిళల బాక్సింగ్ విభాగం నుంచి భారత్ రెండు పతకాలు సాధిస్తుందని అంచనా.

2022లో చారిత్రాత్మక థామస్ కప్ గెలిచిన సాత్విక్ సాయిరాజ్ చిరాగ్ శెట్టి జంట ఈసారి ఒలింపిక్ పతకం గెలుస్తామని నమ్మకంగా ఉన్నారు. ఎందుకంటే ఈ జోడీ ఇప్పటికే ప్రపంచ ఛాంపియన్షిప్లో కాంస్యం, ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించింది. కాబట్టి ఈ జోడీ నుంచి బ్యాడ్మింటన్లో పతకం ఆశించవచ్చు. పివి సింధు ఒలింపిక్స్లో బ్యాడ్మింటన్లో భారత్కు రెండు పతకాలు సాధించింది. 2016లో రియోలో రజత పతకం సాధించిన సింధు టోక్యో ఒలింపిక్స్లో కాంస్య పతకాన్నికైవసం చేసుకుంది. కాబట్టి ఈసారి కూడా పీవీ సింధు నుంచి పతకం ఆశించవచ్చు.ప్రపంచ ఛాంపియన్షిప్ కాంస్య పతక విజేత, పాండల్ కూడా పారిస్ ఒలింపిక్స్లో పోటీ పడుతోంది. కాబట్టి మహిళల రెజ్లింగ్ నుంచి పతకం ఆశించవచ్చు. రోహన్ బోపన్న ఎన్.శ్రీరామ్ బాలాజీ ల పై కూడా చాలా అంచనాలు ఉన్నాయి. పురుషుల డబుల్స్ పోటీలో కనిపించనున్న ఈ జోడీ నుంచి పతకం ఆశించవచ్చు. 2020 టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత వెయిట్లిఫ్టర్ మీరాబాయి చాను మహిళల 49 కేజీల విభాగంలో పారిస్లో పోటీపడనుంది. గతేడాది రజత పతకంతో సంతృప్తి చెందిన చాను నుంచి ఈసారి బంగారు పతకాన్ని ఆశించవచ్చు.ఆసియా క్రీడల్లో మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ ఈవెంట్లో సిఫ్ట్ కౌర్ సమ్రా 469.6 పాయింట్లతో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది. ఆమె 2023 ప్రపంచ ఛాంపియన్షిప్లో స్వర్ణం గెలిచిన చైనాకు చెందిన జాంగ్ కియోంగ్యును కూడా ఓడించింది. కాబట్టి సిఫ్ట్ కౌర్ సమ్రా నుంచి కూడా పతకం ఆశించవచ్చు. భారత పురుషుల హాకీ జట్టు టోక్యో ఒలింపిక్స్లో కాంస్య పతకాన్ని గెలుచుకోవడం ద్వారా 41 ఏళ్ల పతకాల కరువును అధిగమించింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఉన్న టీమ్ ఇండియా స్వర్ణ పతకం కోసం ఎదురుచూడవచ్చు.




## గంభీర్ ఎదుట ముఖ్య కర్తవ్యం అదొక్కటే: మాజీ కోచ్ రవిశాస్త్రి


గౌతమ్ గంభీర్ టీమ్ ఇండియా కోచ్గా రావడం సానుకూల పరిణామమే అని మాజీ కోచ్ రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. కాకపోతే, ఆటగాళ్లను అర్థం చేసుకోవడమే గౌతీ ముందున్న అతిపెద్ద సవాల్గా అభివర్ణించాడు.

టీమ్ ఇండియా కోచ్గా గౌతం గంభీర్ పగ్గాలు చేపట్టడం జట్టుకు సానుకూల పరిణామమని మాజీ కోచ్, వ్యాఖ్యత రవిశాస్త్రి పేర్కొన్నాడు. ఐసీసీ రివ్యూ షోలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. గంభీర్ జట్టులోని చాలామంది ఆటగాళ్లకు సమకాలికుడు. ఇప్పుడు ఐపీఎల్లో విజయవంతమైన సెషన్ పూర్తి చేసుకొన్నాడు. అతడు యువకుడే. సరికొత్త ఆలోచనలతో వస్తాడు. గంభీర్కు జట్టులోని వైట్బాల్ ఫార్మాట్ ఆడే చాలామంది ఆటగాళ్లతో పరిచయాలున్నాయి. వారంతా ఐపీఎల్లో భాగమే కదా అని పేర్కొన్నాడు.

గంభీర్ కోచింగ్ చాలా సూటిగా ఉంటుందని రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. మనకు తెలుసు.. గౌతమ్ చాలా సూటిగా ఉంటాడు. అతడికి సొంత ఆలోచనలు ఉంటాయి. అతడికి పూర్తిగా పరిపక్వత సాధించిన మెరుగైన జట్టు లభించడం కలిసొచ్చే అంశం. మీరు ఎప్పుడైతే పరిపక్వత సాధించామని భావిస్తారో అప్పుడే మెరుగైన ఆలోచనల ఫలితం లభిస్తుంది. ఇక్కడ మరో ఆసక్తికరమైన అంశం ఉంది. కోచ్గా ప్లేయర్స్ మేనేజ్మెంట్ అనేది చాలా కీలకం. ఈ విషయంలో అతడు ఎలా వ్యవహరిస్తాడనేది ఆసక్తికరం. దీనికి అవసరమైన వ్యూహాలు అతడి వద్ద ఉన్నాయి. ఆటగాళ్ల బలాబలాలు, వ్యక్తిత్వాలు అర్థం చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. అదే గంభీర్ ఎదుట ఉన్న ముఖ్యమైన పనిగా నేను భావిస్తున్నాను. అతడు సమకాలికుడు కావడంతో అదేమంత కష్టమని నేను అనుకోవడం లేదు. అతడు వారిలో చాలా మందిని (ఆటగాళ్లను) బయట నుంచి గమనించాడు. కొందరితో కలిసి కేకేఆర్, లఖ్నవూలోను పనిచేశాడు అని విశ్లేషించాడు.

2021 పొట్టి ప్రపంచకప్ వరకు రవిశాస్త్రి జట్టుకు కోచ్గా వ్యవహరించాడు. అతడి తర్వాత రాహుల్ ద్రవిడ్ బాధ్యతలు చేపట్టారు. తాజాగా పొట్టి ప్రపంచకప్ అనంతరం గంభీర్ను కొత్త కోచ్గా బీసీసీఐ ప్రకటించింది.

శ్రీలంకతో టీ20 సిరీస్కు సన్నద్ధమవుతోంది టీమ్ఇండియా కొత్త కోచ్ గంభీర్ నేతృత్వంలో, కొత్త సారథి సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత జట్టు బరిలోకి దిగనుంది. శనివారం నుంచే భారత్, శ్రీలంకల మధ్య టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. జులై 27, 28, 30 తేదీల్లో మూడు టీ20 మ్యాచ్లు జరగనున్నాయి. ఆ తర్వాత ఆగస్టు 2, 4, 7 తేదీల్లో వన్డే మ్యాచ్లు జరుగుతాయి.



### అదరగొట్టిన అమ్మాయిలు..
## ఆసియా కప్ ఫైనల్లో టీమిండియా

సెమీస్‌లో బంగ్లా చిత్తు



భారత అమ్మాయిలు అదరగొట్టారు. శుక్రవారం (జులై 26) బంగ్లాదేశ్ తో జరిగిన తొలి ఆసియా కప్ సెమీఫైనల్ మ్యాచ్లో హర్మన్ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత మహిళల జట్టు 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా అజేయ జట్టుగా ఫైనల్లోకి ప్రవేశించింది. శ్రీలంకలోని దంబుల్లాలోని రంగిరీ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో భారత బౌలర్లు చెలరేగారు. ఫలితంగా మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 80 పరుగులు మాత్రమే చేసింది. ఆ తర్వాత భారత జట్టు కేవలం 11 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకుంది. ఓపెనర్లుగా బరిలోకి దిగిన స్మృతి మంధాన, షఫాలీ వర్మ 83 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. ధనాధన్ బ్యాటింగ్ చేసిన స్మృతి 39 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్సో అజేయంగా 55 పరుగులు చేయగా, షఫాలీ వర్మ 28 బంతుల్లో 2 ఫోర్లతో అజేయంగా 26 పరుగులు చేసింది. లీగ్ రౌండ్లో ఆడిన మూడు మ్యాచ్లోనూ గెలిచి సెమీఫైనల్కు చేరిన టీమిండియా.. ఇప్పుడు సెమీఫైనల్ మ్యాచ్లోనూ బంగ్లాదేశ్ జట్టును సులువుగా ఓడించి వరుసగా ఐదోసారి ఫైనల్స్కు చేరుకుంది. ఈరోజు రాత్రి పాకిస్థాన్-శ్రీలంక జట్ల మధ్య జరిగే రెండో సెమీఫైనల్లో విజేతగా నిలిచిన భారత్తో జూలై 28న ఫైనల్లో తలపడనుంది.తొలి సెమీఫైనల్ మ్యాచ్లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన బంగ్లాదేశ్ జట్టుకు స్పీడ్ స్టర్ రేణుక షాక్ ఇచ్చింది. బంగ్లాదేశ్ ఓపెనర్ దిలారా అక్తర్ వికెట్ తీసి భారత్కు శుభారంభం ఇచ్చింది. తన రెండో ఓవర్లో వికెట్ల వేట ప్రారంభించిన రేణుక.. మరో ఓపెనర్ ముర్షిదా ఖాతూన్ ను ఔట్ చేసింది. 3వ నంబర్లో బ్యాటింగ్కు వచ్చిన తంజీమ్ కూడా 8 పరుగులు చేసి రేణుకా సింగ్ చేతికి చిక్కింది. దీంతో ఆ జట్టు కేవలం 23 పరుగులకే 3 ముఖ్యమైన వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత కూడా బంగ్లా జట్టు వికెట్ల పతనం కొనసాగింది. తొలుత రేణుకా సింగ్ ధాటికి బంగ్లా దేశ్ బెదిరిపోగా, ఆ తర్వాత రాధా యాదవ్ స్పిన్ వలలో చిక్కుకుంది. అయితే ఒకవైపు వరుసగా వికెట్లు పడిపోతున్నా బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేసిన కెప్టెన్ నిగర్ సుల్తానా అత్యధికంగా 32 పరుగులు చేసి జట్టును 80 పరుగుల మార్కుకు చేర్చింది.

## మా బంధం ఎంతో స్పెషల్

**కొత్త కోచ్ గంభీర్‌పై స్కై వ్యాఖ్యలు**



పల్లెకెలె: శ్రీలంకతో టీ20 సిరీస్కు సన్నద్ధమవుతోంది టీమ్ఇండియా. కొత్త కోచ్ గంభీర్ నేతృత్వంలో, కొత్త సారథి సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత జట్టు బరిలోకి దిగనుంది. ఈసందర్భంగా స్కై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కొత్త బాధ్యతలను తాను ఎంతగానో ఆస్వాదిస్తున్నానని చెప్పిన అతడు.. కోచ్ గంభీర్ తో తన బంధం ఎంతో స్పెషల్ అన్నాడు. ఈ వీడియోను బీసీసీఐ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది.మా బంధం చాలా ప్రత్యేకమైనది. 2014లో నేను ఆయన (గంభీర్) నాయకత్వంలో కేకేఆర్ జట్టులో ఆడా. అక్కడినుంచే నాకు మెరుగైన అవకాశాలు లభించాయి. మా మధ్య ఆ బంధం ఇప్పటికీ బలంగా ఉంది. నేను ఎలా ఆడతానో.. ప్రాక్టీస్ సెషన్లో నా మైండ్ సెట్ ఎలా ఉంటుందో ఆయనకు తెలుసు. కోచ్గా ఆయన ఎలా పనిచేస్తారో కూడా నాకు తెలుసు. మా కాంబినేషన్లో ఎలాంటి ఫలితాలు వస్తాయనే దానికోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాం అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. శనివారం నుంచే భారత్, శ్రీలంకల మధ్య టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. జులై 27, 28, 30 తేదీల్లో మూడు టీ20 మ్యాచ్లు జరగనున్నాయి. ఆ తర్వాత ఆగస్టు 2, 4, 7 తేదీల్లో వన్డే మ్యాచ్లు జరుగుతాయి.

### పెద్దగా మార్పు ఉండదు

## అది మాత్రమే తేడా



శ్రీలంకతో టీమ్ ఇండియా మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. ఈ రెండు ఫార్మాట్లకు శుభ్మన్ గిల్ వైస్ కెప్టెన్గా ఎంపికైన విషయం తెలిసిందే. టీమ్ఇండియా ఈ నెల 27 నుంచి శ్రీలంకతో టీ20, వన్డే సిరీస్లు ఆడనుంది. కొత్త కోచ్గా గౌతమ్ గంభీర్ ప్రస్థానం కూడా ఈ పర్యటనతోనే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రెండు ఫార్మాట్లకు వైస్ కెప్టెన్గా ఎంపికైన శుభ్మన్ గిల్.. గంభీర్ పనితీరును మీడియాతో మాట్లాడుతూ ప్రశంసించాడు.మేం ప్రపంచ ఛాంపియన్లం. మా ఆటతీరు కూడా అలాగే ఉండాలి. కొత్త కోచింగ్ సిబ్బంది నేతృత్వంలో మరిన్ని విజయాలు సాధించాలని నేను కోరుకుంటున్నాను. గంభీర్తో కలిసి పనిచేయడం ఇదే మొదటిసారి. అయితే.. రెండు ప్రాక్టీస్ సెషన్లలో అతడి ఉద్దేశాలు, ఆటగాళ్లతో కమ్యూనికేషన్ చాలా స్పష్టంగా ఉన్నాయి. ఏ సమయంలో ఏ ఆటగాడితో ఆడించాలో.. వేటిపై దృష్టి పెట్టాలో అతడికి స్పష్టత ఉంది అని గిల్ కొనియాడాడు. జట్టుకు మరిన్ని విజయాలు తీసుకురావడమే అతడి లక్ష్యమని పేర్కొన్నాడు. మరోవైపు అన్ని ఫార్మాట్లలో ఉత్తమ బ్యాటర్గా ఎదగడంపైనే తన దృష్టంతా అని గిల్ తెలిపాడు. ఇక ఇటీవల టీమ్ఇండియా విజేతగా నిలిచిన టీ20 ప్రపంచకప్లో గిల్ ట్రావెల్ రిజర్వ్గా ఉన్న విషయం తెలిసిందే. ఈ మెగా టోర్నీకి ముందు తాను సరిగ్గా రాణించలేకపోయానని అతడు అంగీకరించాడు. రానున్న సైకిల్లో తాము 30-40 టీ20లు ఆడతామని.. తన ప్రదర్శనను మెరుగుపరుచుకుంటానని గిల్ చెప్పాడు. అయితే.. తన దృష్టంతా ఆస్ట్రేలియాతో జరిగే ఐదు మ్యాచ్ల టెస్టు సిరీస్పైనే ఉందని పేర్కొన్నాడు. పరిమిత ఓవర్ల ఫార్మాట్లకు వైస్ కెప్టెన్గా ఎంపికవ్వడం.. అదనపు ఒత్తిడికి కారణమవుతుందా? అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. అలాంటిదేమి ఉండదని స్పష్టం చేశాడు. ఆ బాధ్యతలు నాలో పెద్దగా మార్పులు తీసుకు రావు. బ్యాటింగ్కు దిగినప్పుడు.. బాగా ఆడాలి. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాలి. అయితే.. మైదానంలో ఉన్నప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. అది మాత్రమే తేడా అని గిల్ వివరించాడు. ఇక జట్టు విషయంలో గంభీర్, సూర్య కుమార్ యాదవ్ ఆలోచనా విధానం దాదాపు ఒకే విధంగా ఉంటుందని వివరించాడు.శ్రీలంకతో టీమ్ఇండియా ఈ నె 27 నుంచి మూడు టీ20లను సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో.. వచ్చే నెల 2 నుంచి మూడు వన్డేల సిరీస్ను రోహిత్ శర్మ కెప్టెన్సీలో ఆడనుంది.

# సూర్య సినిమా

## జూలై 28న మెకానిక్ రాకీ గ్లింప్స్ లాంచ్

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి రైటింగ్, డైరెక్షన్ వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు.



ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్స్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ గ్లింప్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. జూలై 28న మెకానిక్ రాకీ గ్లింప్స్ ని లాంచ్ చేయనున్నారు. అనౌన్స్ మెంట్ పోస్టర్ లో విశ్వక్ సేన్ లుక్ అదిరిపోయింది. ట్రై యాంగిల్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. హైబడ్జెట్‌తో భారీ కాన్వాస్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందించారు. మనోజ్ కటసాని డీవోపీ, అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్.

## ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా 'కమిటీ కుర్రోళ్ళు' ట్రైలర్

స్నేహం కంటే విలువైనది ఈ ప్రపంచంలో లేదు.. అలాంటి స్నేహం, స్నేహితులు మధ్య కులం, మతం అడ్డుగోలుగా నిలిస్తే ఏమవుతుంది.. చిన్ననాటి స్నేహితులు ఫ్రెండ్ షిప్ కంటే కులాలకే ఎక్కువ విలువిస్తారా! ఒకవేళ నిజమైన స్నేహం మధ్య కులాలు, మతాలు అడ్డొస్తే పరిస్థితులు ఎలా



మారుతాయి.. కులాలతో విడిపోయిన స్నేహితుల మనసుల్లో సంఘర్షణ ఎలా ఉంటుంది.. చివరకు వారు కలిశారా! అనే విషయాలు తెలియాలంటే 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా చూడాల్సిందేనంటున్నారు దర్శకుడు యదు వంశీ.. నిర్మాతలు పద్మజ కొణిదల, జయలక్ష్మి అడపాక. నిహారిక కొణిదెల సమర్ప ణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు యదు వంశీ దర్శకుడు. పద్మజ కొణిదెల,జయలక్ష్మి అడపాక నిర్మాతలు. గ్రామీణ నేపథ్యంలో ఫ్రెండ్ షిప్, లవ్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా సినిమాను రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, లిరికల్ సాంగ్స్‌కు చాలా మంచి స్పందన వచ్చింది. మంచి బజ్ క్రియేట్ అయ్యింది. ఆగస్ట్‌లో వచ్చే ఫ్రెండ్ షిప్ డే వీక్ సందర్భంగా 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రం ఆగస్ట్ 9న విడుదలవుతుంది. ఈ సందర్భంగా 'కమిటీ కుర్రోళ్ళు' ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. చిన్నప్పటి నుంచి కులాలు, మతాలతో సంబంధం లేకుండా ఓ ఊరిలో ఉండే కుర్రాళ్లంతా పెరిగి పెద్దవుతారు.

## స్ట్రీమింగ్‌కి రెడీగా ఉన్న రాజుయాదవ్

ఎప్పుడు నవ్వుతూనే ఉండే లోపం అనే ఇంట్రెస్టింగ్ కాన్సెప్టుతో యదార్ధ సంఘటనల ఆధారంగా తెరికెక్కిన చిత్రం 'రాజు యాదవ్'. తమిళం, మలయాళం సినిమాలలో కనిపించేటువంటి సహజత్వంతో కూడుకున్న సన్ని వేశాలతో మొదటి నుంచి చివరి నిమిషం వరకు కూడా ఎక్కడ సినిమాటిక్ పోకడలకి వెళ్ళకుండా చాలా రియలిస్టిక్‌గా రూపొందించ బడింది. ఎదుటి వ్యక్తి ఇష్టాయి ష్టాల్ని పట్టించుకోకుండా, ప్రేమ పేరుతో వెంటపడే కొద్దిమంది ప్రేమికుల గురించి తరచూ వింటూనే ఉంటాం, కొన్నిసార్లు తమని ప్రేమించలేదని ఎదుటి వ్యక్తులపై



అఘాయిత్యాలకి పాల్పడటం, మరికొన్నిసార్లు దేవదాసులుగా మారిపోవడం లాంటి సంఘటనలు నిత్యం జరుగుతూనే ఉంటాయి. అలాంటి అపరిపక్వమైన ఆలోచనలున్న ఓ యువకుడి ప్రేమకథగా రూపొందించిన చిత్రం. ప్రథమార్థం సినిమా అంతా కూడా కథానాయకుడు, అతని స్నేహితులు, మధ్య తరగతి జీవితం చుట్టూ సాగుతుంది. క్రికెట్ బాల్ తగిలాక కథనాయుకుడి ముఖ కవలికల్లో మార్పు రావడం, ఆ నేపథ్యంలో పండే హాస్యం కాస్త కాలక్షేపాన్ని పంచు తుంది. ద్వితీయార్థంలోనే అసలు కథ ఉంటుంది. తాను ప్రేమించిన అమ్మాయి కోసం కథానాయకుడు హైదరాబాద్‌కి వెళ్ళి ఆమెకి దగ్గరయ్యేందుకు ప్రయత్నించడం వంటి సన్నివేశాలతో సినిమా సాగుతుంది.

## 'యేవమ్' నేటి నుంచి స్ట్రీమింగ్

చాందిని చౌదరి, వశిష్ట సింహా, భరత్ రాజ్,ఆషు రెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం యేవమ్. ప్రకాష్ దంతు లూరి. దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రా నికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. జూన్ 14న థియేటర్లలో విడుదలై ఉత్కంఠభరితమైన కథాంశంతో రూపొందిన నవ్యమైన చిత్రంగా అభినందనలు అందుకున్న ఈ చిత్రం ఈ నెల 25 నుంచి అనగా నేటి నుంచిఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఈ చిత్రంలో చాందిని చౌదరి పవర్‌ఫుల్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపిస్తారు. కొత్తదనంతో కూడిన ఈ చిత్రంలో మహిళల గొప్పదనం, మహిళా సాధికారిత అంశాన్ని ఈ



చిత్రంలో దర్శకుడు డీల్ చేశాడు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కారు. వారు ఎలాంటి సమస్యనైనా పరిష్కరించగలరు అనేది ఈ చిత్రంలో చూపించారు. మిస్టరీగా వున్న ఓ కేసును ఓ మహిళా పోలీసు అధికారి ఎలా పరిష్కరించారు అనేది ఈ చిత్ర కథాంశం. ప్రతి సన్నివేశం ఆడియన్స్‌ను అలరిస్తుంది. తప్పకుండా ఈ చిత్రాన్ని అందరూ ఆహా ఓటీటీలో వీక్షించాల్సిందిగా కోరుతున్నారు మేకర్స్.

## జూలై 29న 'డబుల్ ఇస్మార్ట్' థర్డ్ సింగిల్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్‌ల డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ మ్యూజిక్ ప్రమోషన్‌లు బ్లాక్‌బస్టర్ నోట్‌లో స్టార్ట్ అయ్యాయి. ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్ కి థంపింగ్ రెస్పాన్స్ వచ్చింది. సెకెండ్ సింగిల్ మార్ ముంత చోడ్ చింత బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. డబుల్ ఇస్మార్ట్ థర్డ్ సింగిల్ క్యా లఫ్డా జూలై 29న రిలీజ్ కానుంది. రామ్, కావ్యా థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీని వండర్ ఫుల్‌గా ప్రజెంట్ చేసిన అనౌన్స్మెంట్స్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరిజగన్నాధ్, ఛార్మీ కౌర్ నిర్మిం చిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం సమకూర్చారు. సామ్ కె నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ అందించారు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మొత్తం ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.



## విజువల్ ట్రీట్ లా 'వీరాంజనేయులు విహారయాత్ర'



నవరసరాయ డా. నరేశ్ వికె, రాగ్ మయూర్, ప్రియా వడ్లమాని లీడ్ రోల్స్ నటిస్తున్న హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'వీరాంజనేయులు విహారయాత్ర'.అనురాగ్ పలుట్ల దర్శకత్వం వహించారు. బాపినీడు.బి, సుధీర్ ఈదర సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 14న ఈ సినిమా ఈటీవీ విన్ లో స్ట్రీం కాబోతోంది. ఈ నేపధ్యంలో మేకర్స్ టీజర్ రిలీజ్ చేశారు. యాక్ట్రెస్ పవిత్ర లోకేష్ టీజర్ ని లాంచ్ చేశారు. డైరెక్టర్ సందీప్ రాజ్, వినోద్, ప్రవీణ్ కంద్రేగుల, హీరో తిరువీర్ పాల్గొన్న టీజర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. వీరాంజనేయులు అస్థికల చెంబుకు బ్రహ్మానందం చెప్పిన వాయిస్ ఓవర్ తో మొదలైన ట్రైలర్ హిలేరియస్ గా వుంది. కుటుంబమంతా కలిసి చూసే పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా డైరెక్టర్ అనురాగ్ ఈ చిత్రాన్ని మలిచారని టీజర్ చుస్తే అర్ధమౌతోంది. నరేశ్ కామెడీ టైమింగ్, పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రియా వడ్లమాని, రాగ్ మయూర్ పాత్రలు కూడా ఆసక్తికరంగా వున్నాయి. మ్యూజిక్, విజువల్స్ వున్నత స్థాయిలో వున్నాయి. మొత్తనికి టీజర్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో డా. నరేష్ వికె మాట్లాడుతూ.. కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు అనే మాటకు నిదర్శనం రామోజీరావుగారు. ఆయన కృషితో ఒక లెజెండ్ గా ఎదిగి తెలుగు ని ని వ ా ని ప్రపంచ సినిమా చరిత్రపుటలో పెట్టి నవ్వుతూ వెళ్ళిపోయారు. నా బండికి నాలుగు చక్రాలు. విజయ నిర్మల గారు, కృష్ణగారు, జంధ్యాలగారు, రామోజీరావుగారు. రామోజీరావుగారిని చాలా మిస్ అవుతున్నా. ఉషాకిరణ్ మూవీస్ శ్రీవారికి ప్రేమ లేఖ తో హీరోగా స్టార్ట్ అవ్వడం నా అదృష్టం. అప్పటి నుంచి ఆ కుటుంబంలో ఒకరిగానే భావిస్తాను. శ్రీవారికి ప్రేమలేఖ సినిమాతో బాపినీడు గారితో పరిచయం. వీరాంజనేయులు విహారయాత్రకి ఆయన బ్యాక్ బోన్. ఎక్కడా లోటు లేకుండా అద్భుతంగా సినిమాని నిర్మించారు. అనురాగ్ చాలా ప్రతిభవున్న దర్శ కుడు. స్క్రిప్ట్ విన్నాక.. జంద్యాల, త్రివిక్రమ్, వివేక్ ఆత్రేయ అలాంటి వినూత్నమైన ఒరవడి తనలో కనిపించింది. తనకి అన్ని క్రాఫ్ట్ పై మంచి కమాండ్ వుంది. ఇది విజువల్ ట్రీట్. శతమానం భవతి సినిమా ఎన్ఆర్ఐ ఆడియన్స్‌ని విశేషంగా ఆకట్టు కుంది అన్నారు.



## ఆది సాయికుమార్ డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ

నవ్యమైన కథకు, ఆసక్తికరమైన స్క్రీన్‌ప్లేను జోడించి, ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే డివోషనల్ చిత్రా లకు అన్ని భాషల్లో మంచి ఆదరణ వుం టుంది. ఆ నమ్మ కంతోనే రూపొందు తున్న పాన్ ఇండియా డివోషనల్ థ్రిల్లర్ చిత్రం షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికు మార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అంద రికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా



ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్ప ణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుం టోంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడు దల చేశారు మేకర్స్. ఆదిసాయికుమార్, అవికాగోర్ ఉత్కంఠగా నడిచి వస్తున్న ఈ పోస్టర్‌లో అందరిలోనూ ఆసక్తిని పెంచుతుంది. ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సంద ర్భంగా దర్శకుడు మట్లాడుతూ 'ఇదొక డివోషనల్ థ్రిల్లర్. ప్రతి సన్నివేశం లోనూ ఓ పాజిటివ్ వైబ్, మ్యాజిక్ వుంటుంది. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో మెస్మరైజ్ చేసే విధంగా వుంటుంది డివోష నల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర ఎంతో సహజంగా వుంటుంది. అన్ని భాషల్లో ఒకేసారి అక్టోబర్‌లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం.

## అమెజాన్ ప్రైమ్‌లో రాధా మాధవం

పరువు హత్యల నేపథ్యంలో గతంలో చాలా సినిమాలు వచ్చి మెప్పించాయి, అలాంటి ఒక కంటెంట్ తో వచ్చిన సినిమానే 'రాధా మాధవం'. గోనాల వెంకటేశ్ నిర్మించిన ఈ సినిమాకి, దాసరి ఇసాక్ దర్శకత్వం వహించాడు.



గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ సినిమా ప్రస్తుతం 'అమెజాన్ ప్రైమ్'లో స్ట్రీమింగ్ అవుతోంది. దాదాపు నూతన నటీనటులతో రూపొందించిన ఈ సినిమాను కుటుంభం మొత్తం కలిసి చూడొచ్చు. నిజానికి 'రాధామాధవం' అనేది చాలా ఫీల్ గుడ్ టైటిల్. కనుక కంటెంట్ కూడా అలాగే ఉంది, ఎక్కడా అశ్లీలత లేకుండా క్లీన్‌గా ఉంది. కథాకథనాలలో కొత్తదనంతో దర్శకుడు సిని మాను నడిపిన విధానం బాగుంది. పరువు హత్యలు, పట్టింపులు, ప్రేమలు, ఆప్యాయతలు, పల్లెటూరు వాతావరణం వాటి అంశాలను పిరియాడిక్ స్టైల్ లో ప్రేక్షకులకు రీచ్ అయ్యే విధంగా సినిమా ఉంటుంది. విలేజ్ లవ్ స్టోరీలు ఈ మధ్య ఎక్కువగా ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఇలాంటి విలేజ్ లవ్ స్టోరీనే రాధా మాధవం అనే సినిమా కూడా . ఈ చిత్రంలో వినాయక్ దేశాయ్, అపర్ణ దేవి హీరో హీరోయిన్లుగా నటించగా గోనాల్ వెంకటేష్ నిర్మించారు.

## మనీషాని మరిపించేలా

'బొంబాయి' సినిమాలో మనీషా కోయిరాలాని మణిరత్నం ఎంత అందంగా.. అద్భుతంగా హైలైట్ చేసారో తెలిసిందే. ముస్లిమ్ యువతి పాత్రలో మనీషా ఆహార్యం ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. ముస్లిమ్ యువతి గెటప్ లో నేపాల్ బ్యూటీ ఎంతో అందంగా నాటి యవతని అలరించింది. ఆ తర్వాత చాలా మంది దర్శకులు ఆతరహా ప్రయత్నాలు చేసారుగానీ సక్సెస్ అవ్వలేదు. అలాంటి గెటప్ తనికి మాత్రమే సూటవుతుందని మనీషా కోయిరాలా రుజువు చేసింది. తాజాగా నాటి మనీషా లుక్ నే తలపించింది ఈ బ్యూటీ. తెలుపు వర్ణం దుస్తుల్లో వామికా గబ్బి ముస్తాబైన విధానం..కెమారాకి ఇచ్చిన ఫోజులు చూసి ఒక్క క్షణం నాటి మనీషా కోయిరాలాని గుర్తు చేసిందంటే అతిశయోక్తి కాదు. డార్క్ నైట్లో వైట్ కలర్ బ్యూటీలో ఎంతో అందంగా హైలైట్ అవుతుంది వామికా. నేచురల్ లుక్ లో ఎంతో అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. ఒక్క క్షణం పాటు అమ్మడు బొంబాయి రోజుల్లోకి తీసుకెళ్లిపో యింది. వామికా బ్యూటీకి నెటి జనులు ఫిదా అవుతున్నారు. స్పెషల్ ట్రీట్ ఇక వామికా గబ్బీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీలో చాలా కాలంగా ఉంది. కానీ అమ్మడికి ఇంకా ఆశించిన గుర్తింపు దక్కలేదు. ఇప్పుడిప్పుడే ఫేమస్ అవుతుంది. చెప్పుకోవడానికి చాలా సినిమాలు చేసింది. కానీ గుర్తింపును తెచ్చిపెట్టినవి కొన్నిచిత్రాలే. దీంతో బాలీవుడ్‌లో పర్మినెంట్ ఐడెంటిటీ కోసం ప్రయత్నాలు చేస్తోంది. మునుపటి కంటే మెరుగ్గానే సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.